ఈనాడు
మహబూబ్‌నగర్
గురువారం 4 జనవరి 2018 | 16 పేజీలు



పాలమూరులో
పత్తివిత్తన మాఫియా!

- రాజకీయ అండతో రెచ్చిపోతున్న కంపెనీలు
- ఆర్నెల్లలో రూ.10 కోట్ల విత్తనాలు స్వాధీనం
- అమాయకంగా నమ్మి మునుగుతున్న రైతులు

గద్వాల, ఇటిక్యాల ప్రాంతాల్లో గత రెండు రోజులుగా వరుసగా జరిపిన దాడుల్లో రూ.7 కోట్ల విలువ చేసే అనుమతి లేని పత్తి విత్తనాలను వ్యవసాయశాఖ అధికారులు పట్టుకున్నారు. ఆర్నెల్ల కిందట భూత్పూరు వద్ద మూడు కంపెనీలపై కేసులు (ఒకదానిపై పీడీ యాక్టు) నమోదు చేసి, రూ.3 కోట్ల పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇలా అడపాదడపా కేసులు నమోదవుతున్నా.. తెరవెనుక అందుతున్న సాయంతో అనుమతి లేని పత్తి విత్తనాల ధందా నిరాటంకంగా సాగుతూనే ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి వివిధ రాష్ట్రాలకు ఈ వ్యాపారం విస్తరిస్తోంది.


భూత్పూరులో అనుమతి లేని పత్తి విత్తనాలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు (పాత చిత్రం)

ఈనాడు డిజిటల్, మహబూబ్‌నగర్

ఏటా అయిదు లక్షల ఎకరాలకు పైగా పత్తి సాగు చేసే ఉమ్మడి పాలమూరు జిల్లాలో పత్తివిత్తన మాఫియా రెచ్చిపోతోంది. విత్తనపత్తి సాగుకు పేరొందిన గద్వాల కేంద్రంగా కొన్ని కంపెనీలు యథేచ్ఛగా సర్టిఫైడ్ విత్తనాల పేరుతో అనుమతులు లేకుండా వ్యాపారాలు సాగిస్తున్నాయి. తద్వారా కేంద్ర ప్రభుత్వం నిషేధించిన పత్తి విత్తనాలను మార్కెటులోకి ప్రవేశపెడుతున్నట్లు సమాచారం. ఏటా కోట్ల రూపాయల వ్యాపారం గద్వాల కేంద్రంగా మాఫియా నడిపిస్తోంది. వీరికి కొన్ని రాజకీయ పార్టీల నేతల అండదండలు, కొందరు అధికారుల వత్తాసు ఉండటంతో ఆయా విత్తన కంపెనీలు మరింత విజృంభిస్తున్నాయి. ఒకరిద్దరు అధికారులు ధైర్యం చేసి దాడులు నిర్వహిస్తే.. వారికి రాజకీయ ఒత్తిళ్లు వెంటనే మొదలవుతున్నాయి. చేసేది లేక చూసీచూడనట్లు పోతున్నారు. గతేడాది జూన్‌లో మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరులో సైతం అనుమతి లేని పత్తి విత్తనాలపై అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. నాగర్‌కర్నూలు జిల్లా తాడూరు మండలంలో నకిలీ విత్తనాలతో పత్తి అసలు మొలకెత్తనే లేదు. పాలమూరు ఒక్కటే కాదు.. ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో జరిగే పత్తి విత్తన వ్యాపారం వెనుక కూడా జోగులాంబ గద్వాల జిల్లా కీలకపాత్ర పోషిస్తోంది.

- గద్వాలలో మంగళవారం ఒక్క రోజే దాదాపు రూ. 6.75 కోట్ల విలువ చేసే అనుమతి లేకుండా దాచిన శ్రీరామ అగ్రి జెనటిక్స్ లిమిటెడ్‌కు చెందిన పత్తి విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు ..మిగతా 3లో

అంగన్‌వాడీల్లో ఆంగ్ల బోధనకు శ్రీకారం


ఆంగ్లంలో మాట్లాడిన చిన్నారికి కరచాలనం చేస్తున్న కలెక్టర్, చిత్రంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

- మొదట 5 కేంద్రాల్లో నిర్వహణ
- లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

పాలమూరు, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు ఇక ఆంగ్ల విద్య అందుబాటులోకి వచ్చింది. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 125 కేంద్రాల్లో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టడానికి జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే మొదట 125 కేంద్రాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆంగ్లంలో 20 రోజుల పాటు జిల్లా కేంద్రంలో శిక్షణ ఇప్పించారు. శిక్షణ పొందిన కార్యకర్తల కేంద్రాలలో మొదటగా ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నారు. వాటిలో భాగంగానే బుధవారం జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి సమీపంలోని సత్యమన్న కాలనీలో మొదటి అంగన్‌వాడీ కేంద్రాన్ని ..మిగతా 3లో





ఈసీసీ కప్ ఛాంపియన్లు ఆదర్శ, చైతన్య జట్లు

1. సీనియర్ విభాగంలో విజేతగా నిలిచి మహబూబ్‌నగర్ ఎస్పీ అనురాధ నుంచి కప్‌ను అందుకుంటున్న ఆదర్శ డిగ్రీ కళాశాల జట్టు..
2. జూనియర్ విభాగంలో విజేత చైతన్య జూనియర్ కళాశాల జట్టు

15లో..

అమెరికాలో తెలుగు వెలుగుతోంది 6లో..

మేము కోరుకుంటోంది సమానత్వం : గద్దర్ 16లో..

నీటి ప్రవాహానికి నిధుల అడ్డంకి


పరుగులు పెట్టాల్సిన సాగునీటి ప్రాజెక్టుల పనులకు నిధుల కొరత అడ్డంకిగా మారుతోంది. నిర్మాణాలను వేగంగా పూర్తిచేసి, వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తిస్థాయి ఆయకట్టుకు సాగునీటిని అందించాలన్న లక్ష్యాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. గతేడాది 2017-18 వార్షిక రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన మేరకు ఆర్థిక శాఖ నుంచి నిధులు విడుదల కాకపోవటం, ఇప్పటికే చేసిన పనుల బిల్లులు భారీఎత్తున బకాయిగా పేరుకుపోవటం సమస్యగా తయారైంది. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ప్రాజెక్టుల పరిస్థితిపై 'న్యూస్‌టుడే' కథనం.


సంగంబండ జలాశయం

- ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టుల పనుల నత్తనడక
- బడ్జెట్‌లో కేటాయింపుల మేరకు కాని విడుదల
- చేసిన పనుల బకాయిలు రూ. 480.93 కోట్లు

న్యూస్‌టుడే, గద్వాల కలెక్టరేట్

బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఖర్చు చేసేందుకు మరో మూడు నెలల సమయం మిగిలింది. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల పరిధిలో చేసిన పనులకు ఇప్పటికే రూ. 480.93 కోట్ల వరకు బిల్లులు బకాయిగా పేరుకుపోయాయి. మూడు నెలల స్వల్ప కాలంలో బకాయిలను చెల్లించడంతో పాటు, మరో రూ. 1,000 కోట్ల విలువైన పనులను చేయడం అసాధ్యంగా కనిపిస్తోంది. వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీటి లక్ష్యాన్ని సాధించడం ఎండమావిగానే కనిపిస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులతోపాటు ఇప్పటికే సాగునీటిని అందిస్తున్న వాటి నిర్వాహణకు గత బడ్జెట్‌లో పనులకు రూ. 1,079 కోట్లు, భూసేకరణకు రూ. 189.26 కోట్లు, పునరావాసానికి రూ. 33.00 కోట్లు, విద్యుత్తు బిల్లుల చెల్లింపులకు రూ. 416.10 కోట్లు, మొత్తం రూ. 1,720.00 కోట్లు కేటాయించారు. ఇందులో ఇప్పటివరకు చేసిన పనులకు రూ. 349.95 కోట్లు ..మిగతా 3లో



తుమ్మిళ్ల పనులను పరిశీలించిన అధికారులు

● త్వరగా పూర్తిచేయిస్తాం : సీఈ ఖగేందర్
● పేలుళ్ల ఇబ్బందులను తెలిపిన గ్రామస్థులు

తుమ్మిళ్ల (శాంతినగర్), న్యూస్‌టుడే : తుంగభద్ర నది నుంచి తుమ్మిళ్ల వద్ద ఏర్పాటు చేస్తున్న ఎత్తిపోతల పథకాన్ని బుధవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ సీఈ ఖగేందర్, జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ, ఎస్పీ విజయ్‌కుమార్ పరిశీలించారు. ఎంత వరకు పనులు జరిగాయని ఆర్డీఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పథకం ప్రారంభ కార్యమానికి చేయాల్సిన ఏర్పాట్లను చర్చించారు. సభావేదిక ప్రదేశాలను పరిశీలించారు. ఇదే సమయంలో గ్రామానికి చెందిన రైతులు వెంకటేశ్వర్లు, శంకర్, వేణుగోపాల్ పనులు జరుగుతున్న తీరుపైన కొన్ని అభ్యంతరాలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కొందరు రైతులకు ఎకరా ఉంటే అర ఎకరా పొలం పథకంలో పోయిందని మిగిలిన దానిని కూడా ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం అధికంగా ఇచ్చామని మిగిలిన భూమికి ఆస్థాయిలో ఇచ్చే పరిస్థితి ఉండదన్నారు. బహిరంగ పేలుళ్ల వల్ల ఇళ్లు దెబ్బతింటున్నాయని ఎస్పీ దృష్టికి రైతులు తీసుకొచ్చారు. 500 మీటర్ల దూరంలోకి రాళ్లు వచ్చిపడుతున్నాయని కంట్రోల్ బ్లాస్టింగ్ చేయించాలని గ్రామస్థులు అధికారుల పదేపదే కోరారు. స్పందించిన ఎస్పీ రాజోలి ఎస్ఐని పరిశీలించమని ఆదేశించారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో నాలుగు గ్రామాలకు రహదారి ఉండేదని కాలువ తవ్వకం పనుల వల్ల అది తొలగిపోయిందని వంతెన నిర్మాణం చేయాలని రైతులు కోరారు. పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని సీఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ సీఐ వెంకటేశ్వర్ రావు, తహశీల్దార్ వరలక్ష్మి, ఈఈ శ్రీనివాసులు, డీఈఈ శ్రీనివాస్, ఎంపీడీవో నర్సింహులు, వీఆర్వో రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.


తుమ్మిళ్ల వద్ద పేలుళ్ల ఇబ్బంది తెలియజేస్తున్న గ్రామస్థులు

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ముత్యాలముగ్గుల పోటీలో జనవరి 2 విజేతలు

1. డి. అనిత, హైదరాబాద్; 2. జ్యోతి, ఖమ్మం; 3. కె. మాధవీలత, హన్మకొండ; 4. వి.విజయలక్ష్మి, హైదరాబాద్; 5. వి. ఉష, చెన్నై; 6. టి. సరళ, మంచిర్యాల్; 7. ఏ. రాధిక, గోదావరిఖని; 8. జె. నవ్యశ్రీ, ఖమ్మం; 9. ఏ. శ్రీలక్ష్మి, అడశర్లపాడు, ఖమ్మం; 10. వై. జయ, బెల్లంపల్లి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.



ముస్లింలకు తెరాస ప్రభుత్వం పెద్దపీట


సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలి

కొడంగల్, న్యూస్‌టుడే : అధికారం కోసం మైనార్టీలను కాంగ్రెస్ పార్టీ పావుగా వాడుకుంటే తెరాస పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారని ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలి అన్నారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్లో ఇమామ్, మౌజర్లకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఇతర పార్టీలన్నీ ఏళ్లుగా ముస్లింలను ఓటు బ్యాంకుగా పరిగణించి వాడుకొన్నాయని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లింలను అన్ని రకాలుగా ఆదుకుంటోందన్నారు. 4 లక్షల మందికి రంజాన్‌కు దుస్తులు, ఏటా 200 మసీదుల్లో ఇఫ్తార్ విందును అందిస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనను దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు అనుసరిస్తున్నారన్నారు. రైతుల కోసం 24 గంటల విద్యుత్తు సరఫరా చేసే కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదని పేర్కొన్నారు.

103 మందికి చెక్కుల అందజేత.. : కొడంగల్ నియోజకవర్గంలోని 103 మంది ఇమామ్, మౌజర్లకు ఉప ముఖ్యమంతి మహమూద్ అలి చెక్కులను అందించారు. ఒక్కొక్కరికి రూ.12 వేల విలువైన ఈ చెక్కులను అందించారు. కొడంగల్ మక్కామసీదు వద్ద ఉన్న కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.25 లక్షల నిధులు కేటాయించి శిలాఫలకం వేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వక్ఫ్ బోర్డు ఛైర్మన్ సలీం, మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, సర్పంచి వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ గౌసన్, మధుసూదన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'రామన్‌పాడు' లీకేజీలకు మరమ్మతులు

అడ్డాకుల, న్యూస్‌టుడే : రామన్‌పాడు జలాశయం నుంచి మహబూబ్‌నగర్ పట్టణ ప్రజల తాగునీటి అవసరాలకు తరలిస్తున్న పైపులైను మండల పరిధిలోని జాతీయ రహదారి వెంబడి వెళ్తోంది. పైపులైనుకు కొన్ని చోట్ల లీకేజీలు ఏర్పడగా మరికొన్ని చోట్ల కొందరు వాల్వులను ధ్వంసం చేసి కృత్రిమ లీకేజీలతో అక్రమంగా నీటిని వ్యవసాయ పొలాలకు పారించుకుంటున్నారు. నేపథ్యంలో ఈ నెల 1వ తేదీ (సోమవారం)న 'అయ్యోరామ'న్‌పాడు శీర్షికన జిల్లా మినీలో కథనం ప్రచురితమైంది. స్పందించిన మహబూబ్‌నగర్ పురపాలక సిబ్బంది బుధవారం ఉదయం నుంచే పైపులైను లీకేజీలకు మరమ్మతు పనులు ప్రారంభించారు. దీంతో స్థానికుల హర్షం వ్యక్తం చేశారు.




వాల్వు వద్ద లీకేజీని సరిచేస్తున్న పురపాలక సిబ్బంది

పత్తి రైతుల కన్నీరు

- వ్యాపారులు ధరలు తగ్గించటంతో ఆందోళన
- దిగొచ్చిన పాలకవర్గం.. తిరిగి టెండరుకు నిర్ణయం



రైతులతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి



రైతు తెచ్చిన పత్తికి రూ. 2,889 ధరతో ఇచ్చిన రశీదు

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధరలను వ్యాపారులు తగ్గించడం, మరికొందరు టెండరు వేయకపోవడం రైతులకు ఆగ్రహం తెప్పించింది. బుధవారం సాయంత్రం పత్తి మార్కెట్ కార్యాలయం ముందు రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు రైతులతో మాట్లాడేందుకు రాకపోవటంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేసి వారిని శాంతింపజేశారు. అనంతరం పాలకవర్గసభ్యులు ఖరీదుదారులతో సమావేశమై తిరిగి గురువారం టెండరు నిర్వహించేందుకు నిర్ణయించారు. మార్కెట్ కార్యకలాపాలు వాయిదాపడ్డాయి. వివరాలు ఇలా ఉన్నాయి. బాదేపల్లి పత్తి మార్కెట్‌లో బుధవారం 8780 బస్తాల వరకు పత్తి అమ్మకానికి వచ్చింది. 742 కుప్పలను రైతులు పత్తి టెండర్ల కోసం నిల్వ చేశారు. క్వింటాలుకు అత్యధికంగా రూ. 4,809, అత్యల్పంగా రూ. 2,069 ధర వచ్చింది. గతవారంలో క్వింటాలుకు గరిష్ఠంగా రూ. 5,100 రాగా ఒక్కసారిగా ధరలు తగ్గించారు. 742 కుప్పల్లో 100 కుప్పలకు మాత్రమే రూ. 4వేలకు పైగా ధర వచ్చింది. మిగిలిన 600 కుప్పలకు రూ. 2వేల నుంచి రూ. 3,500 వరకు ధరలు వేశారు. ఈ టెండర్లలోనూ కొద్దిమందే ఖరీదుదారులు పాల్గొన్నారు. మిగిలిన వారు తేమ ఉందని ధరలు వేయలేదు. ఖరీదుదారులంతా కుమ్మకై ధరలు తగ్గించారని రైతులు మార్కెట్ కార్యాలయం వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. పత్తిలో నాణ్యత లేదని చెబుతున్న ఖరీదుదారులు గత వారం కూడా ఇలాంటి పత్తికే మంచి ధరలు వేశారని మండిపడ్డారు. మార్కెట్ ఛైర్‌పర్సన్ రావాలని పట్టుబట్టగా డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, డైరెక్టర్లు మొగులయ్య, పీఏసీఎస్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కార్యదర్శి బాస్కరయ్య తదితరులు వచ్చి రైతులను నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. పాలకవర్గ సభ్యులు తమకు న్యాయం చేయాల్సిందిపోయి దురుసుగా మాట్లాడుతున్నారని రైతులు మండిపడ్డారు. సీఐ బాలరాజు, ఎస్‌ఐ వెంకటనారాయణ, ఏఎస్‌ఐ శ్రీనివాస్‌రావు అక్కడికి చేరుకొని రైతులను శాంతింపజేశారు.

నేడు రీటెండరుకు నిర్ణయం : రైతుల ఆందోళనతో పాలకవర్గ సభ్యులు, అధికారులు, వ్యాపారులు సమావేశమై చర్చించారు. సాయంత్రం కావడంతో పరిస్థితి చక్కదిద్దడం సాధ్యం కాదని, ధరలు తగ్గాయని భావిస్తున్న రైతుల సరకు మార్కెట్‌లోనే ఉంచాలని చెప్పారు. గురువారం టెండరు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు ప్రకటించారు. మంచి ధరలు వచ్చిన రైతులు విక్రయించి వెళ్లిపోగా తక్కువ ధరలు వచ్చిన రైతులు మార్కెట్‌లోనే ఉన్నారు.

తాగునీరు లేక ఇబ్బందులు : వేల మంది వచ్చే పెద్ద వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం తాగడానికి మంచినీళ్లు లేవని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. పాలకవర్గం పట్టించుకోవటం లేదని, కార్యదర్శి అందుబాటులో లేకపోవడం, సిబ్బంది కొరతతో పరిస్థితి దారుణంగా తయారైందని వారు మండిపడ్డారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన రైతులు అన్నం తినేందుకు, దాహం తీర్చుకునేందుకు నానా పాట్లు పడ్డారు.

పాలమూరులో పత్తివిత్తన మాఫియా!

ఉమ్మడి పాలమూరు జిల్లాలో పత్తి సాగు (2017 ఖరీఫ్‌లో) ఇలా..

జిల్లా	సాధారణ విస్తీర్ణం	సాగైనది (హెక్టార్లలో)
మహబూబ్‌నగర్	53,706	91,460
నాగర్‌కర్నూలు	1,04,562	1,18,644
జోగులాంబ గద్వాల	39,839	41,939
వనపర్తి	3,274	4,583
మొత్తం	**2,01,381**	**2,56,626**

(మొదటిపేజీ తరవాయి) పట్టుకున్నారు. ఈ దాడులను బుధవారం కూడా కొనసాగించి ఇటిక్యాల మండలంలోని వేముల గ్రామ శివారులో అదే కంపెనీకి చెందిన 1,650 సుజాత రకం విత్తన ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నందిని రకానికి చెందిన 454 ప్యాకెట్లను, 1,713 కిలోల దూదిగింజలకు సంబంధించిన విత్తనాలను సైతం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.17 లక్షలు ఉంటుంది. ఇలాంటి అనుమతి లేని విత్తన నిల్వలు గద్వాల జిల్లాలో అనేకం ఉన్నాయి. దాడులు చేసినప్పుడు మాత్రమే ఇవి బయటపడుతున్నాయి. అధికారులు ఒకటీ రెండుసార్లు దాడులు చేయగానే రాజకీయ నేతలు, కొన్ని కంపెనీల యజమానులు రంగంలోకి దిగుతున్నారు. దీంతో సక్రమంగా పనిచేసే ఒకరిద్దరు అధికారులు కూడా ఏమీ చేయలేకపోతున్నారు. గతంలో భూత్పూరు, జడ్చర్లలలో వ్యవసాయశాఖ దాడుల్లో అనేకసార్లు అనుమతి లేని పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిని ల్యాబ్‌లో పరిశీలించి, అనుమతి లేని పత్తి విత్తనాలుగా తేలాక పోలీసు కేసు కూడా నమోదు అయ్యింది. గత ఖరీఫ్‌లో భూత్పూరు వద్ద డాక్టర్ సీడ్స్, గోపీకృష్ణ, వెంకటేశ్వర ప్రాసెసింగ్ ప్లాంటు సంస్థలపై కేసులు నమోదు అయ్యాయి. ఇందులో ఒక సంస్థపై పీడీ చట్టం పెట్టారు. సుమారు రూ.3 కోట్ల విలువచేసే అనుమతి లేని పత్తి విత్తనాలను అప్పట్లో స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో ఒక ఎస్‌ఐ, ఇద్దరు వ్యవసాయశాఖ అధికారులు సస్పెండు అయ్యారు.

నిషేధించిన పత్తి విత్తనాలా? : అనుమతులు లేని పత్తి విత్తనాలు సాగు చేసి రైతులు నిండా మునుగుతున్నారు. గతేడాది నాగర్‌కర్నూలు జిల్లా తాడూరులో పత్తి విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు లబోదిబోమన్నారు. బిజినేపల్లి, మిడ్జిల్, భూత్పూరు. కల్వకుర్తి, నాగర్‌కర్నూలు, గద్వాలలో పత్తి విత్తనాల పేరుతో కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోంది. ఇందులో సగం వరకు అనుమతి లేని విత్తనాలే ఉంటున్నాయనే ఆరోపణలున్నాయి. ఉమ్మడి పాలమూరు జిల్లాతో పాటు మహారాష్ట్ర, కర్ణాటకలకు కూడా ఇక్కడి నుంచి పత్తి విత్తనాలు సరఫరా అవుతున్నాయి. ఇవి బీజీ-3 రకం పత్తి విత్తనాలనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వీటిని కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. బీజీ-2 పేరుతో ప్యాకెట్లలో అనుమతి లేని విత్తనాలు అమ్ముతున్నారని తెలుస్తోంది. ఇవీ విషతుల్యమైన విత్తనాలే. కలుపు మొక్కల నివారణ ఉండదు. విత్తనమొక్క నశించిపోతుంది. దీంతోపాటు భూసారం, ఉత్పత్తిపైనా దుష్ప్రభావం పడుతుంది. మహారాష్ట్రలో ఇటీవల రైతులపై దీని ప్రభావం అధికంగా ఉందని వార్తలు వచ్చాయి. కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ విత్తన అమ్మకాలు కూడా గద్వాల కేంద్రంగానే జరుగుతున్నట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ గోదాముల్లో అక్రమ నిల్వలా? : గద్వాలలో సోమవారం దొరికిన అనుమతి లేని విత్తనాల ప్యాకెట్ల వద్ద శ్రీరామ అగ్రి జెనటిక్స్ లిమిటెడ్‌కు చెందిన లేబుళ్లు, స్టిక్కర్లు దొరికాయి. ప్రభుత్వ గోదాముల్లో అయితే ఎవరికీ అనుమానాలు ఉండవని ఈ పని చేశారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ కంపెనీ ప్రతినిధులు మాత్రం అయిదారు రోజుల నుంచి సెలవులు రావడంతో అనుమతి తీసుకోలేకపోయామని వివరణ ఇస్తున్నారు. అన్ని ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు. రెండోరోజు సైతం దాడుల్లో అనుమతి లేని సర్టిఫైడ్ విత్తనాలే దొరకడం పలు అనుమానాలకు తావిస్తోంది. గద్వాల జిల్లాలో చాలాచోట్ల ఈ వ్యవహారం నడుస్తున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయశాఖ అధికారులు ఇలాగే ఉక్కుపాదం మోపుతారా.. ఎప్పటిలా రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి దాడులు మధ్యలోనే ఆపేస్తారా అన్నది వేచిచూడాల్సిందే.

రాజకీయ ఒత్తిళ్లకు లొంగం : రెండు రోజులుగా గద్వాల జిల్లాలో దాడులు నిర్వహించాం. మంగళవారం శ్రీరామ అగ్రి జెనటిక్స్ కంపెనీకి చెందిన 4,064 ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నాం. బుధవారం కూడా ఇటిక్యాల మండలం వేముల వద్ద దాడులు నిర్వహించి వివిధ రకాలకు చెందిన 2,104 ప్యాకెట్లను సీజ్ చేశాం. 6ఏ కింద కేసు నమోదు చేశాం. ఇవి ఏ రకం విత్తనాలో ల్యాబ్‌లో పరిశీలిస్తే తెలుస్తుంది. పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించాం. ప్రభుత్వం నిషేధించిన విత్తనాలు అని తెలితే చర్యలు కఠినంగా ఉంటాయి. ఎవరి రాజకీయ ఒత్తిళ్లకూ లొంగడం లేదు.

– గోవింద్‌నాయక్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, జోగులాంబ గద్వాల

పెద్దల పంచాయతీతో సర్పంచికి రెండో పెళ్లి

మిడ్జిల్ : పెద్దల పంచాయతీతో సర్పంచి రెండో పెళ్లి చేసుకున్న సంఘటన బుధవారం మిడ్జిల్ మండలంలో చర్చనీయాంశమైంది. సింగందొడ్డి పంచాయతీ సర్పంచి శ్రీనివాస్‌గౌడ్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన గ్రామానికి చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఓ యువతితో కొంతకాలంగా ప్రేమిస్తున్నానంటూ వెంట తిప్పుకున్నారు. ఇటీవల ఆమె గర్భం దాల్చడంతో గుట్టుగా అబార్షన్ చేయించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో యువతి కుటుంబ సభ్యులు తమ కూతురుకు జరిగిన అన్యాయంపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. సమాచారం తెలుసుకున్న సర్పంచి కొందరు నాయకులు, పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకునేందుకు అంగీకరించారు. మండల కేంద్రంలోని వేంకటేశ్వర దేవాలయం వద్ద కాంగ్రెస్, తెరాస, దళిత సంఘాల ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు.

అంగన్‌వాడీల్లో ఆంగ్ల బోధనకు శ్రీకారం

(మొదటిపేజీ తరవాయి) కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు. మొదట ఐదు కేంద్రాలలో ఆంగ్లం ప్రారంభించి తరువాత మిగతా 120 కేంద్రాలలో ఆంగ్ల మాధ్యమం అందుబాటులోకి తేనున్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న 1,889 కేంద్రాలన్నింటిలో ఆంగ్లమాధ్యమాన్ని అమలు చేయనున్నారు.

చిన్నారుల పరిజ్ఞానంతో ఆనందం : జిల్లా కేంద్రంలోని సత్యమన్న కాలనీ, కోయానగర్ ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆంగ్ల మాధ్యమ కేంద్రాలను కలెక్టర్, ఎమ్మెల్యే తదితరులు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కేంద్రాల్లో ఉన్న చిన్నారులతో కలెక్టర్, ఎమ్మెల్యే ఆంగ్లంలో మాట్లాడారు. వాట్‌ఈజ్ యూవర్ నేమ్, వాట్‌ఈజ్ యువర్ ఫాదర్ నేమ్ అని వారు ప్రశ్నించగా చిన్నారులు చక్కగా సమాధానమిచ్చారు. దీంతో ఆనందపడిన కలెక్టర్, ఎమ్మెల్యే వారికి కరచాలనం చేశారు.

ఆంగ్లంపై దృష్టి పెట్టాలి : రాష్ట్రంలో ప్రజలకు కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను అందుబాటులోకి తేవడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఆంగ్లం కూడా తప్పనిసరి అని అన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారని, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తామని, అందుకోసం చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమశాఖ జిల్లా అధికారి శంకరాచారి, సీడీపీవో రేణుకాదేవి, ఏవో సుజాత, కౌన్సిలర్ జంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నీటి ప్రవాహానికి నిధుల అడ్డంకి

(మొదటిపేజీ తరవాయి) చెల్లించారు. ఇంకా చెల్లించాల్సినవి రూ. 480. 93 కోట్లు ఉన్నాయి.

సర్కారు స్పందించాలి : ఇప్పటికైనా నిధులను చెల్లించడంతోపాటు మిగిలిన పనులు చేపట్టేందుకు ప్రాధాన్యం ఇస్తేనే వచ్చే ఖరీఫ్ లక్ష్యం వైపునకు అడుగులు పడుతాయి. నిధుల కొరతతో పనుల్లో వచ్చిన మందగమనంపై ఇప్పటికే ప్రభుత్వానికి నీటి పారుదల శాఖ ఇంజినీర్లు నివేదికలను ఇచ్చారు. వచ్చే ఖరీఫ్‌లో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా 2 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలని లక్ష్యం. భీమా ప్రాజెక్టు కింద పూర్తిస్థాయి నీటి విడుదల, కల్వకుర్తి ఎత్తిపోతల నుంచి వీలైనంత మేరకు సాగునీటిని అందించేలా పనులు కొనసాగించాలని నిర్ణయించారు. కోయిల్‌సాగర్ ద్వారా 55 వేల ఎకరాలకు నీటిని అందించడం, పనులు పూర్తికి మరో ఆరు నెలలే సమయం ఉన్నందున నిధుల కొరత లేకుండా చూడాల్సి ఉంది.



లక్ష్యాలను అందుకునేలా చర్యలు : ఉమ్మడి జిల్లాలోని కొనసాగుతున్న ప్రాజెక్టులు నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్ సాగర్ ఎత్తిపోతల పథకాల్లో కొనసాగుతున్న పనులకు నిధుల సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. బకాయిలపై ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం. వీలైనంత త్వరగా చెల్లించటంతోపాటు మిగతా నిధులతో గడువులోగా పూర్తయ్యేలా పనులను మరింత వేగవంతం చేస్తాం. ఆర్డీఎస్ చివరి ఆయకట్టుకు నీరందించేందుకు చేపడుతున్న తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకానికి ఇప్పటికేఈ అన్ని అనుమతులు వచ్చాయి. ఈ నెల 8న భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేస్తారు. కొద్ది రోజుల్లోనే గట్టు ఎత్తిపోతల సమగ్ర సర్వే కూడా పూర్తవుతుంది.

– ఖగేందర్, ఉమ్మడి జిల్లా ప్రాజెక్టుల సీఈ

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	90–00	90–00
రిటైల్	112–00	110–00
డ్రెస్డ్	162–00	160–00
స్కిన్‌లెస్	185–00	187–00

24 గంటల కరెంటుపై దిగజారుడు విమర్శలు

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు రావు : మంత్రి లక్ష్మారెడ్డి



బాదేపల్లి మార్కెట్‌లో ఈ-నామ్ హాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే : కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంటు ఇస్తే కాంగ్రెస్ నేతలు తమ ఘనతని చెబుతూ దిగజారారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో ఈ-నామ్ హాల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులకు సాగునీరును అందించేందుకు ప్రాజెక్టులు, మిషన్ కాకతీయతో చెరువుల అభివృద్ధి, పెట్టుబడి కోస రూ. 4వేల నగదు, భూదస్త్రాల ప్రక్షాళన చేపట్టడంతోపాటు 24 గంటలు విద్యుత్తు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. 24 గంటల విద్యుత్తు ఘనత తనదంటూ చెబుతున్న కాంగ్రెస్ నేతలు వారు అధికారంలో ఉన్నప్పుడే కరెంటు ఉంటే అప్పుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. దిగజారి మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలకు వచ్చే ఎన్నికల్లో చాలాచోట్ల డిపాజిట్లు రావన్నారు. 70 సీట్లు కాదు.. ఏడు కూడా రావని జోస్యం చెప్పారు. మార్కెటింగ్ శాఖకు మంత్రి హరీశ్‌రావు వన్నె తెచ్చారని, అన్ని వసతులతోపాటు గిడ్డంగులు ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమాల్లో మార్కెట్ ఛైర్‌పర్సన్ శోభ, వైస్ ఛైర్మన్ శ్రీశైలంయాదవ్, మాజీ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు జయప్రద, డైరెక్టర్లు గోవర్ధన్‌రెడ్డి, ఎం. నాగేశ్వర్, రామకృష్ణారెడ్డి, మొగులయ్య, వెంకట్‌నాయక్, పీఏసీఎస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి బాస్కరయ్య, ఆలంపల్లి మనోహర్, బాలస్వామి పాల్గొన్నారు.

కొడంగల్

కాంగ్రెస్‌లో చేరిక

మద్దూరు, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకులు కిష్టప్ప, డబ్బునర్సప్ప, బండగొండ ఏసప్ప, హరిజన్ నర్సప్ప, ముద్ది సుధాకర్, రాజ్‌కుమార్, ముద్ది భీములు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నాయకులు శివరాజ్, నర్సింలు, వెంకట్, రమేష్‌రెడ్డి, చంద్రశేఖర్, బాబు, సత్తిలు తెలిపారు.

ఏడాదిగా ఎదురుచూపులే..!

పింఛన్లు అందక అవస్థలు పడుతున్న వృద్ధులు ▫ పట్టించుకోని అధికారులు



ఎంపీడీవో కార్యాలయం ఎదుట కూర్చున్న వృద్ధులు

దౌల్తాబాద్, న్యూస్‌టుడే: నిరుపేద వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రభుత్వం ఆసరా పథకం ద్వారా అందిస్తున్న పింఛన్ అధికారుల నిర్లక్ష్యంతో లబ్ధిదారులకు అందడం లేదు. ఎంతో ఆసరాగా ఉంటుందనుకున్న పింఛన్ ఏడాదిగా అందకపోవడంతో పలువురు వృద్ధులు ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో అవినీతిని నిరోధించేందుకు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే పింఛన్ జమచేస్తామనడంతో మండలానికి చెందిన ఆసరా లబ్ధిదారులు అందుబాటులో ఉన్న బ్యాంకుల్లో ఖాతాలు తెరిచారు. కొన్నాళ్లు సవ్యంగానే నడిచినా ఉన్నట్టుండి మండల కేంద్రంలోని కొటాక్ మహీంద్రా బ్యాంకులో పింఛను డబ్బులు జమకావని స్టేట్‌బ్యాంకులో ఖాతాలు తెరవాలని సంబంధిత అధికారులు లబ్ధిదారులకు సూచించారు. దీంతో వారు ఎస్‌బీఐలో ఖాతాలు తెరిచి గతేడాది జనవరిలో ఖాతా నంబర్లు, ఆధార్‌కార్డుల నంబర్లను ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు. ఏడాది గడిచినా తమకు పింఛన్ డబ్బులు రాలేదని పలువురు వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ డబ్బులతోనే కాలం గడుపుతున్నామని ఏడాది నుంచి పింఛన్ డబ్బులు రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఇకనైనా సంబంధిత అధికారులు



సర్వసభ్య సమావేశంలో విన్నవిస్తున్న వృద్ధురాలు

స్పందించి తమకు పింఛన్ డబ్బులు అందించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో సుధాకర్‌రెడ్డితో ప్రస్తావించగా... లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు జమ చేసేలా ఇక్కడి నుంచి ప్రతిపాదనలు పంపించాం. జిల్లా కార్యాలయంలోనే సమస్య ఏర్పడి పింఛన్ డబ్బులు రావడం లేదు. మరోసారి జిల్లా అధికారులతో మాట్లాడి పింఛన్ డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

కుటుంబ నిర్వహణ భారంగా ఉంది..

– హన్మమ్మ, పింఛన్ లబ్ధిదారు, దౌల్తాబాద్

గ్రామాల్లో పంచాయతీ కార్యాలయంలో ఇచ్చేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు లేవు. బ్యాంకులో పింఛన్ ఇస్తారని ఖాతాలు తెరిచి పలుసార్లు ఆధార్‌కార్డులు జిరాక్స్ తీసి ఎంపీడీవో కార్యాలయంలో అందజేశాం. ఏడాది నుంచి పింఛన్ డబ్బులు రాలేదు. కుటుంబ నిర్వహణ భారంగా మారింది.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

మద్దూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత బాలుర పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలోని 49మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. పాలనాధికారిగా వినోద్, డీఈఓగా కార్తిక్, ఎంఈఓగా మారుతి, ప్రాధానోపాధ్యాయుడిగా పి. కృష్ణలు బాధ్యతలు చేపట్టి విధులను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు, విద్యాకమిటీ ఛైర్మన్ కృష్ణగౌడ్, వెంకటప్ప, రఘు, లాజర్, కృష్ణ, భానుప్రకాశ్, శివరాములు, సోమ్లు, వెంకటప్ప, తిరుపతి శ్రీనివాస్‌లు, ప్రహ్లాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభ పరీక్ష



పరీక్ష రాస్తున్న విద్యార్థినులు

మద్దూరు, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సంసిద్ధం చేయుటకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. వేధ సరస్వతి జూనియర్ కళాశాల నారాయణపేట వారి ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మండలంలోని 460 మంది పదోతరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకుడు విజయకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక విడుదల



గోడపత్రిక విడుదల చేస్తున్న నాయకులు

మద్దూరు, న్యూస్‌టుడే: మత్స్యకార సమస్యల పరిష్కారానికి నిర్వహించే మహాగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం మండల నాయకులు కోరారు. ఈ నెల 5న హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమానికి అధిక సంఖ్యలో మత్స్యకారులు హాజరై విజయవంతం చేయాలని మండలంలోని పెదిరిపాడులో వారు గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, బాలకిష్టప్ప, వెంకటప్ప, అంజి, రాములు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

చిల్మల్‌మైలారం బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: తెలంగాణ సాధనలో పనిచేసిన పేదల ఆశయాలు, ఆశలకు అనుగుణంగా పాలన సాగటంలేదని తెలంగాణ ఐకాస సమన్వయకర్త అంగడిరైచూర్ కిష్టప్ప అన్నారు. మండలంలోని చిల్మల్‌మైలారంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, కేజీ టూ పీజీ అమలు కావటం లేదన్నారు. కార్యక్రమంలో గౌరారం గోపాల్, ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.

తహసీల్దార్‌కు వినతి

కోట్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద తాగునీటి కోసం ఇటీవల నిర్మించిన ట్యాంకును ఆన్‌ఆఫ్ సౌకర్యం లేకపోవడంతో నీరంతా వృథాగా పోతోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ దుకాణాల ముందు బురదమయంగా మారుతోందని, ట్యాంకునకు ఆన్ ఆఫ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ బుచ్చన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో తహసీల్దార్ గ్రామ సర్పంచి నిర్మలతో చరవాణి ద్వారా మాట్లాడారు. ట్యాంకునకు ఆన్‌ఆఫ్ సౌకర్యం కల్పించి సమస్యను పరిష్కరించాలని కోరగా.. సమస్య పరిష్కారిస్తామని సర్పంచి తెలిపారు.

విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరి కృషి అవసరం

మద్దూరు, న్యూస్‌టుడే: అక్షరాస్యత శాతం తక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంఈవో గోపాల్‌నాయక్ కోరారు. మద్దూరు ఎంమార్సీ భవనంలో ఆయన పీఆర్‌టీయూ కాలసూచికను ఆవిష్కరించారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఉపాధ్యాయురాలు శ్రీలతను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సమద్, వెంకటాజీ, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి వెంకట్‌రెడ్డి, నాయకులు రవికుమార్, వంశీకృష్ణ, జాకీర్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



కాలసూచికను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

కోదండరాంను కలిసిన విద్యార్థి నాయకులు

దౌల్తాబాద్ న్యూస్‌టుడే: నిరుద్యోగ సమస్యను పరిష్కరించేలా విద్యార్థుల తరపున ప్రభుత్వంపై పోరాడాలని ఓయూ విద్యార్థి సంఘం నాయకులు ఆచార్య కోదండరాంను కలిసి విన్నవించారు. బుధవారం రాజధాని కేంద్రంలో ఆయన గృహంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో యువకులు, నిరుద్యోగ సమస్యతో సతమతమవుతున్నారని విద్యార్థి సంఘం నాయకులు రెడ్డిశ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు తదితరులున్నారు.



కోదండరాంకు పుష్పగుచ్ఛం ఇస్తున్న విద్యార్థి నాయకులు

దాడి చేసిన వారిపై చర్యకు డిమాండ్



రాస్తారోకో చేస్తున్న నాయకులు

మద్దూరు, న్యూస్‌టుడే: మహారాష్ట్రలో శాంతియుతంగా దళితులు ర్యాలీ నిర్వహిస్తుంటే భాజపా, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు దాడికి పాల్పడటంపై వివిధ ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. దాడికి నిరసనగా మద్దూరులో వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాతబస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, చిన్నయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాయిదాపడ్డ భాజపా కార్యకర్తల సమావేశం

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: భాజపా మండల కార్యకర్తల సమావేశం వాయిదా పడ్డట్లు మండలపార్టీ అధ్యక్షులు బాబయ్యనాయుడు తెలిపారు. మండలంలోని మదన్‌పల్లిలో పార్టీ కార్యకర్త తండ్రి మృతి చెందడంతో బుధవారం నిర్వహించే సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు.

కాలసూచిక ఆవిష్కరణ



యూటీఎఫ్ కాలసూచిక ఆవిష్కరిస్తున్న నాయకులు

కోస్గి, న్యూస్‌టుడే: యూటీఎఫ్ కాలసూచికను నాయకులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కాలసూచిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, జీవితంలో చక్కని ప్రణాళిక ఏర్పాటు చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అంజలీదేవి, ఉపాధ్యాయ నాయకులు శివరాజ, నార్యానాయక్, అర్చన, లావణ్య, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డికి సన్మానం

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: బొంరాస్‌పేట మండలకేంద్రానికి చెందిన యువకులు ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డిని బుధవారం సన్మానించారు. యువకులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నరేందర్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మాజీఎంపీపీ ముద్దప్ప, మాజీజడ్పీటీసీ సభ్యులు భాస్కర్, నారాయణరెడ్డి, మధుయాదవ్, రామకృష్ణ తదితరులున్నారు.

కొడంగల్	పోలీస్ స్టేషన్ - 284233 సీఐ కార్యాలయం - 284225	తహసీల్‌దార్ కార్యాలయం - 284236	వ్యవసాయ కార్యాలయం - 284722	ఏస్‌టీవో కార్యాలయం - 284359	విద్యుత్ కార్యాలయం - 284226
	అవినీతి నిరోధక శాఖ: 9440446143	ఏంపీడీవో కార్యాలయం - 284227	ఆటవీశాఖ కార్యాలయం - 284603	సివిల్ ఆసుపత్రి - 284326	ఐసీడీఏస్ కార్యాలయం - 284285
కోస్గి	ఏంపీడీవో కార్యాలయం - 281153	తహసీల్‌దార్ కార్యాలయం - 281149	విద్యుత్ కార్యాలయం - 281135	పోలీస్ స్టేషన్ - 281133	సివిల్ ఆసుపత్రి - 281134

కొడంగల్

నేడు క్రికెట్ పోటీలు ప్రారంభం

హకీంపేట్ కోస్గి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని హకీంపేట్ గ్రామంలో శ్రీరామకొండ స్వామి క్రికెట్ పోటీలు గురువారం ప్రారంభమవుతాయని గ్రామసర్పంచి రాకం అరుణయాదయ్య తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఎల్‌సీ నరేందర్‌రెడ్డిలు పోటీలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

పూలే ఆశయాలే ఆదర్శం...



కోస్గి: నివాళి అర్పిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు



మద్దూరులో టీ-మాస్ ఆధ్వర్యంలో...



కొడంగల్‌లో...

మద్దూరు, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మద్దూరులో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్వామి వివేకానంద జూనియర్ కళాశాలలో టీ-మాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆమె ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా వక్తలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య, అశోక్, రైతు సంఘం జిల్లా నాయకుడు ఎండీ అలీ, డీవైఎఫ్ఐ నాయకులు డీ. శ్రీనివాస్, కేశవులు, బాబా, వెంకట్, బాలకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి, న్యూస్‌టుడే: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మనమంతా ముందుకు సాగాలని యూటీఎఫ్ మండల శాఖ ఉపాధ్యక్షురాలు స్వప్న అన్నారు. ఎంతో మంది పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ.. వారిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో అంజలీదేవి, మహిళా ఉపాధ్యాయులు లావణ్య, వనజ, శోభ, లక్ష్మీబాయి, లక్ష్మీదేవి, సుజాత్ సుల్తానా, ఉదయశ్రీ, సోనాలిచౌహాన్, సునీత, అనితలను ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు మనోజ్ఞ, గోవిందమ్మ, లావణ్య, నవనీతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి భానుప్రకాష్, జిల్లా కార్యదర్శి శివరాములు తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్‌పేట, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జీవితం మహిళలకు ఎంతో ఆదర్శమని ఎంఈవో రాంరెడ్డి అన్నారు. బొంరాస్‌పేట మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రం, ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో మాట్లాడారు. ముందుగా ఉపాధ్యాయులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సమాజం బాగు కోసం ఎంతో కృషి చేశారని ఆమె చేసిన సేవలను కొనియాడారు. మండలంలోని రేగడిమైలారం పాఠశాలలో ఉపాధ్యాయులు పూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు రవీందర్‌గౌడ్, చంద్రశేఖర్, ఆనంద్‌రావు, లక్ష్మీ, శ్రీప్రియ, విజయలక్ష్మి తదితరులున్నారు.

కొడంగల్, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి ఎందరికో ఆదర్శం అని కొనియాడారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. యువజన కాంగ్రెస్ నాయకులు, అంబేడ్కర్ యువజనసంఘం నాయకులు తదితరులు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవిప్రకాష్, బసప్ప, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



బొంరాస్‌పేట: నివాళి అర్పిస్తున్న మహిళా ఉపాధ్యాయులు



మాట్లాడుతున్న ఎంఈఓ రాంరెడ్డి

పోషక ఆహారం తీసుకోవాలి



కోడిగుడ్లను అందిస్తున్న నీరజ

ఏర్పుమళ్ల బొంరాస్‌పేట: గర్భిణులు, బాలింతలు పోషక పదార్థాలుండే ఆహారాన్ని తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకురాలు నీరజ అన్నారు. బుధవారం మండలంలోని ఏర్పుమళ్లలో జరిగిన సమావేశంలో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సూత్రాలు, పోషక విలువలుండే ఆహార పదార్థాలు, క్రమం తప్పకుండా తీసుకోనే టీకాలపై అవగాహన కల్పించారు. పాలు, తాజాగా ఉండే కూరగాయలు, పప్పులను ఆహారంలో తీసుకోవాలని నీరజ సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత తదితరులున్నారు.

బాలికలు చదువుల్లో రాణించాలి



బెడ్లు అందిస్తున్న ఎంపీపీ మంగమ్మ

తుంకిమెట్ల బొంరాస్‌పేట: ప్రభుత్వం కల్పించిన సదుపాయాలతో బాలికలు చదువుల్లో రాణించాలని ఎంపీపీ మంగమ్మ అన్నారు. మండలంలోని తుంకిమెట్ల పరిధిలోని బొట్లోనితండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు బెడ్లు అందించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువుల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన చదువులు అందిస్తున్నారు. బాలికలు కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని మంగమ్మ అన్నారు. కార్యక్రమంలో దేశ్యానాయక్, లక్ష్మీ, మోతీబాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవిత, ఉపాధ్యాయులు సురేష్, శరణప్ప తదితరులున్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు



రామప్ప దేవాలయం వద్ద విద్యార్థులు

కొడంగల్: కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రకు బయలుదేరి వెళ్లారు. బుధవారం పాఠశాల విద్యార్థులు కాకతీయ కళాతోరణం, సమ్మక్క, సారలమ్మ గద్దెలను, రామప్ప దేవాలయాలను సందర్శించారు. కాకతీయుల పాలన, దేవాలయాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు తిరుపతమ్మ, తిరుమలేష్ పాల్గొన్నారు.

శౌచాలయాల నిర్మాణాలు చేపట్టాలి



గ్రామసభలో మాట్లాడుతున్న ఈవో అనురాధ

కోస్గి గ్రామీణం: పట్టణంలో శౌచాలయాల నిర్మాణాలు చేపట్టాలని గ్రామసర్పంచి, అధికారులను వార్డు సభ్యులు కోరారు. బుధవారం గ్రామ పంచాయతీలో గ్రామసభను నిర్వహించారు. సభకు మండల అధికారులు పాల్గొనడంలేదని, సమస్యలు తీరడంలేదని సభ్యులు ప్రశ్నించారు. శౌచాలయాల కోసం ఫొటోలు తీసినా మండల అధికారులు పట్టించుకోవడం లేదని ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచి శ్రీలతనరేందర్, ఈఓ అనురాధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిల్ములమైలారం బొంరాస్‌పేట: మండలంలోని చిల్ములమైలారంలో తెలంగాణ ఐకాస గ్రామకమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నియోజకవర్గం సమన్వయకర్త కిష్టప్ప తెలిపారు. అధ్యక్షులు రాములు, గౌరవాధ్యక్షులుగా రాంచందర్, సమన్వయకర్తగా సాయిలు, అధికార ప్రతినిధిగా బాలప్పతోపాటుగా వెంకటయ్య, రాజు, హన్మంతు, యాదగిరి, ప్రవీణ్, సురేష్ తదితరులను ఆయా పదవుల్లో నియమించినట్లు కిష్టప్ప చెప్పారు.

శబరియాత్రకు తరలిన స్వాములు

కోస్గి, న్యూస్‌టుడే: అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులు 41 రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించగా బుధవారం ఇరుముడి కట్టుకొని శబరియాత్రకు బయలుదేరి వెళ్లారు. కోస్గి పట్టణంలో గురుస్వాములు చెన్‌బసప్ప, జయప్రకాష్‌రెడ్డిల ఆధ్వర్యంలో 40 మంది అయ్యప్ప స్వాముల బృందం బయలు దేరింది. అంతకు ముందు పట్టణంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర శివసాయి అయ్యప్ప దేవస్థాన ఆవరణలోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు రాంచందర్, వెంకట్రాంరెడ్డి, యాదగిరి, మణిరత్నం తదితరులు తరలివెళ్లారు.



శబరిమలకు తరలుతున్న అయ్యప్ప స్వాములు

కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

దౌల్తాబాద్: మండలకేంద్రంలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఎంపీపీ నర్సింగ్‌బాన్‌సింగ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం కందులకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ శాఖ అధికారులు మండలకేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇదే అదునుగా గ్రామాల్లో దళారులు కందులకు క్వింటాకు రూ. 4400 వెచ్చించి కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో రైతులు క్వింటాల్‌కు రూ. 1100 నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు మండలకేంద్రంలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.

రిజర్వేషన్‌లను అమలు చేయాలి

కొడంగల్: ప్రభుత్వం ప్రకటించిన ముస్లిం రిజర్వేషన్‌లను 12శాతం వెంటనే అమలు చేయాలని ఎంఐఎం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుల్షన్ డిమాండ్ చేశారు. బుధవారం కొడంగల్ వచ్చిన డిప్యూటీ సీఎంకు ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఐఎం కార్యకర్తలు వచ్చి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ సీఎంకు వినతి పత్రం అందిస్తున్న ఎంఐఎం నాయకులు

ప్రతిభచూపిన విద్యార్థికి ప్రోత్సాహం

రేగడిమైలారం బొంరాస్‌పేట: మండలంలోని రేగడిమైలారం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థినికి అదే పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అనితాబాయి నగదు బహుమతితో ప్రోత్సహించారు. గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండలస్థాయిలో ప్రథమ, డివిజన్‌స్థాయిలో నాలుగోస్థానం సాధించటంతో విద్యార్థినికి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో రూ. 500 నగదు బహుమతిగా అందిస్తూ ప్రోత్సహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్, ఉపాధ్యాయులు మల్లికార్జున్, జయశ్రీ, వెంకటయ్య తదితరులున్నారు.

అమెరికాలో తెలుగు వెలుగుతోంది





- 'సుజన రంజని' ఈ-మాస పత్రికతో భాషాభివృద్ధికి కృషి
- 'ఈనాడు-ఈటీవీ'తో ప్రవాస భారతీయుడు మృత్యుంజయుడు

ఈనాడు డిజిటల్, మహబూబ్‌నగర్

తెలుగు భాషాభిమానం ఎల్లలు దాటి విదేశాల్లోనూ వెలుగులు విరజిమ్ముతోంది. సిలికానాంధ్ర ఆధ్వర్యంలో నిర్వహించే 'సుజన రంజని' ఈ - మాసపత్రిక అక్కడి తెలుగు వారి ఆకాంక్షలకు అద్దం పడుతోంది. ఇటీవల హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పాల్గొన్న సుజన రంజని ఈ - మాసపత్రిక ప్రధాన సంపాదకుడు తాటిపాముల మృత్యుంజయుడు బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన ప్రత్యేక తెలుగు సాహిత్య సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఈనాడు - ఈటీవీ తెలంగాణ' తో ముఖాముఖిలో భాషకు సంబంధించిన పలు అంశాలపై ఆయన మాట్లాడారు.

ప్రశ్న : అమెరికాలో తెలుగు భాషాభివృద్ధి ఎలా ఉంది?

జవాబు : అమెరికాలో తెలుగు భాష, సంస్కృతి సజీవంగా ఉన్నాయి. తెలుగు సాహిత్యంపై అనేక సంస్థలు కృషి చేస్తున్నాయి. ప్రధానంగా సిలికానాంధ్ర ఆధ్వర్యంలో 'మన బడి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. దీని ద్వారా సుమారు 8 వేలమందికి తెలుగును బోధిస్తున్నాం. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో 'మన బడి' తరగతులను నిర్వహిస్తున్నాం. దీనికి సంబంధించిన సిలబస్‌ను కూడా తెలుగు విశ్వవిద్యాలయమే రూపొందిస్తోంది. పరీక్ష పత్రాలను కూడా ఇక్కడి ప్రొఫెసర్లే తయారు చేస్తారు.

సుజన రంజని ఈ-మాసపత్రిక లోగో

ప్ర : ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరయ్యారు కదా.. ఎలా జరిగాయి?

జ : హైదరాబాదులో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు భాషాభిమానులను ఒక ఎత్తుకు పెంచాయి. కార్యక్రమాలు బాగా చేశారు. హైదరాబాదులో అడుగు పెట్టినప్పటి నుంచీ రవాణా, భోజనం తదితర సౌకర్యాలు కల్పించారు. అయిదు వేదికల్లో అయిదు రోజులపాటు సాహితీప్రియులను ఈ సభలు అలరించాయి. సాధారణంగా ప్రభుత్వాలు ఇలాంటి సదస్సులు నిర్వహిస్తే నాణ్యతగా ఉండవని అంటారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ తెలుగు మహాసభలను నాణ్యత, నిబద్ధతతో చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వం తెలుగును తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకొంది. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వతహాగా సాహితీప్రియుడు.

ప్ర : ఇక్కడి పిల్లలు ఆంగ్లమాధ్యమం మోజులో పడి తెలుగును మరిచిపోతున్నారు.. చూశారా?

జ : అమెరికా విశ్వవిద్యాలయాల్లో కూడా తెలుగు పీఠాలు ఉన్నాయి. తెలుగును బోధించడానికి ప్రొఫెసర్లు ఉన్నారు. అలాగే సిలికానాంధ్ర యూనివర్సిటీ ప్రత్యేకంగా తెలుగులో ఎంఏ, డిప్లొమా కోర్సులను నిర్వహిస్తోంది. తెలుగు, కూచిపూడి, భరతనాట్యం తదితర తరగతులు ఉంటాయి. గతేడాది నుంచి ఈ కోర్సులు ప్రారంభమయ్యాయి.

ప్ర : సుజన రంజని ఈ - మాసపత్రిక ద్వారా తెలుగు భాష కోసం మీరు చేస్తున్న కృషి?

జ : ఈ పత్రిక అన్ని వర్గాలకు సంబంధించింది. పదహారేళ్లుగా నడుపుతున్నాం. సిలికానాంధ్ర ఆధ్వర్యంలోనే ఈ అంతర్జాల మాసపత్రిక నడుస్తోంది. తెలుగుతోపాటు మన సంగీతం, నాట్యం, చిత్రలేఖనం తదితర కార్యక్రమాలను చేపడుతున్నాం. తెలుగుపై పరిశోధనలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా తెలుగు భాషాభిమానులు ఎవరైనా తమ రచనలను sujanaranjani@siliconandhra.orgకు పంపవచ్చు.. ప్రచురిస్తాం. ప్రపంచవ్యాప్తంగా సుమారు 40 వేల కుటుంబాలు ఈ మాసపత్రికను చదువుతున్నాయి. సాహిత్యం, నవల, కథలతోపాటు నవరసాలకు సంబంధించిన అంశాలు ఉంటాయి.

వ్యవసాయ యాంత్రీకరణకు నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే : వ్యవసాయ యంత్రీకరణలో భాగంగా జిల్లాకు మొత్తం 219 ట్రాక్టర్ యూనిట్లు మంజూరయ్యాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుచరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్ఎస్‌పీ-149, ఆర్‌కేవీవై-70 యూనిట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందుకు అర్హత కలిగిన రైతులు మండలాల వారీగా ఈ నెల 4 నుంచి 10 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. సన్న, చిన్నకారు, మహిళా రైతులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మంజూరు చేయడం జరుగుతుందని, సమగ్ర వివరాలతో నింపిన దరఖాస్తులను వ్యవసాయ విస్తీర్ణ అధికారి, రైతు సంతకంతో సమీప వ్యవసాయ అధికారికి ఇవ్వాలన్నారు.

గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, న్యూస్‌టుడే : ఇతర రాష్ట్రాల్లో చదువుతున్న జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు 2017-18 ఏడాదికి సంబంధించిన ఉపకార వేతనాలు, బోధన రుసుముల కోసం అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని ఎస్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి దిలీప్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు కొత్తగా, పాత ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతించిందన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ, ఐఐఎంఎస్ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తులను తమ కార్యాలయంలో సమర్పించాలని ఆయన కోరారు.

చదువు.. సేవ రెండూ అవసరమే : కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే : విశ్వవిద్యాలయ విద్యార్థులు చదువుతోపాటు సేవా రంగంలో రాణించాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన సమావేశ మందిరంలో పాలమూరు విశ్వవిద్యాలయం ఎంఎ సోషల్‌వర్క్ 2వ సంవత్సరం విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఒక్కో అంశాన్ని తీసుకుని క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఇన్‌ఛార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ శివకుమార్‌నాయుడు, జిల్లా సంక్షేమాధికారి శంకరాచారి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. రజనీ, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు నటరాజ్, తహసీల్దార్లు, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అడిషనల్ పీడీ మల్లేశ్వర్‌రావు, పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులు, పాల్గొన్నారు.

ఉత్సాహంగా బీసీ వసతిగృహ జిల్లాస్థాయి క్రీడలు

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రభుత్వ బీసీ వసతి గృహ విద్యార్థులకు బుధవారం జిల్లాస్థాయి ఆటల పోటీలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో 14 వసతి గృహాలకు చెందిన 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, స్కిప్పింగ్, 100, 200, 400 పరుగు పందెం, షాట్‌పుట్ తదితర పోటీలను నిర్వహించగా డీఆర్‌వో వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారిరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సాయంత్రం గెలిచిన క్రీడాకారులకు డీఆర్వో బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి విద్యాసాగర్, సహాయ అధికారులు నిర్మలాదేవి, కృష్ణమాచార్యులు, శ్రీధర్, నర్సింహులు, పీఈటీలు పాపిరెడ్డి, రమేష్, నిరంజన్‌రావు, మేరీ పుష్ప, ఉమ, నాగరాజు, అరుణ్‌జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

● **విజేతలు వీరే....:** బాలికల విభాగం కబడ్డీలో మద్దూర్ (ప్రథమ), ధర్మాపూర్ (ద్వితీయ), ఖోఖోలో మహబూబ్‌నగర్ (ప్రథమ), ధర్మాపూర్ (ద్వితీయ), వంద మీటర్ల పరుగు పందెంలో లక్ష్మి (ప్రథమ), చంద్రమ్మ (ద్వితీయ), రాధిక (తృతీయ), 200 మీటర్ల పరుగులో మౌనిక (ప్రథమ), రాధిక (ద్వితీయ), సావిత్రి (తృతీయ), 400 మీటర్ల పరుగు పందెంలో వెంకటేశ్వరమ్మ (ప్రథమ), శిరీష (ద్వితీయ), చంద్రమ్మ (తృతీయ), షాట్‌పుట్‌లో మౌనిక (ప్రథమ), శివలీల (ద్వితీయ), కవిత (తృతీయ), స్కిప్పింగ్‌లో శారద (ప్రథమ), స్వాతి (ద్వితీయ), రాధిక (తృతీయ) స్థానాలను పొందారు.

● **బాలుర విభాగంలో.. :** కబడ్డీలో పేరూర్‌కు ప్రథమ, చిన్నచింతకుంటకు ద్వితీయ బహుమతి లభించింది. ఖోఖోలో గండీడ్ ప్రథమ, కోస్గి రెండో స్థానంలో నిలిచింది. 100 మీటర్ల పరుగు పందెంలో శివశంకర్ (ప్రథమ), సతీశ్ (ద్వితీయ), రాజు (తృతీయ), 200 మీటర్లలో శివశంకర్ (ప్రథమ), గణేష్ (ద్వితీయ), రవితేజ (తృతీయ), 400 మీటర్లలో... వెంకటేశ్ (ప్రథమ), సతీష్ (ద్వితీయ), గణేష్ (తృతీయ) స్థానాలలో నిలిచారు.


కబడ్డీలో తలపడుతున్న మద్దూర్-మహబూబ్‌నగర్ జట్ల బాలికలు


మాట్లాడుతున్న డీఆర్వో వెంకటేశ్వర్లు

లబ్ధిదారుల సమగ్ర వివరాల సేకరణ

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : ఆహారభద్రత కార్డుదారుల కులం, మతం వివరాలు తప్పనిసరిగా సేకరించాలని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారిణి శారదా ప్రియదర్శిని సూచించారు. బుధవారం మహబూబ్‌నగర్‌లోని కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆమె సహాయ జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పంపిణీతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో మరింత పారదర్శకతకు పెద్దపీట వేస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. వచ్చే నెల నుంచి కార్డుదారులకు సంక్షిప్త సందేశం వెళ్తుందన్నారు. వివరాల సేకరణలో వెనుకబడిన అధికారులపై తగు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, సీనియర్ సహాయకులు స్వప్న, జయలక్ష్మి, సతీశ్, విజయలక్ష్మి, సాబేర్, విజయ, మమత తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో సమీక్షిస్తున్న డీసీఎస్‌వో శారదా ప్రియదర్శిని

ఇన్‌ఛార్జి కమిషనర్‌గా...
రాంచందర్ బాధ్యతల స్వీకరణ

పాలమూరు పురపాలకం, న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ పురపాలక సంఘం ఇన్‌ఛార్జి కమిషనర్‌గా ఫారెస్టు సెటిల్‌మెంట్ అధికారి పి. రాంచందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 11.30 గంటల సమయంలో పురపాలిక చేరుకున్న రాంచందర్ కమిషనర్ ఛాంబర్‌కు చేరుకున్నారు. ఆయనకు దేవ్‌సింగ్‌నాయక్ శుభాకాంక్షలు తెలిపి బాధ్యతలు అప్పగించారు. గురువారం డీఎంఏలో దేవ్‌సింగ్‌నాయక్ నివేదించనున్నారు. ఇన్‌ఛార్జి కమిషనర్‌గా రాంచందర్ విధుల్లో చేరడంతో ఉత్కంఠకు తెరపడినా, పూర్తిస్థాయి కమిషనర్‌గా ఎవరు రాబోతున్నారన్న దానిపై మహబూబ్‌నగర్ పురపాలికలో మళ్లీ చర్చ మొదలైంది. మహబూబ్‌నగర్ పురపాలికకు కమిషనర్‌గా రావడానికి ఎవరూ ఆసక్తి చూపడం లేదని సిబ్బంది చర్చించుకుంటున్నారు. కమిషనర్‌గా మహిళను ఇక్కడకు రప్పించే ప్రయత్నం జరుగుతోందని, కోరుట్ల కమిషనర్‌గా పనిచేస్తున్న వాణి కోసం తెరవెనుక పావులు కదుపుతున్నట్లు పేర్కొంటున్నారు. ఆమెతోపాటు వేరే శాఖకు చెందిన ఓ అధికారిని సైతం కమిషనర్‌గా మహబూబ్‌నగర్‌కు పంపించేందుకు డీఎంఏ వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.


బాధ్యతలు స్వీకరిస్తున్న రాంచందర్, చిత్రంలో దేవ్‌సింగ్‌నాయక్

కేటాయించిన ఇళ్లు	పరిపాలన అనుమతులు ఇచ్చినవి	టెండర్లు పిలిచినవి	ప్రారంభించిన ఇళ్ల నిర్మాణాలు	పూర్తయినవి
9,787	9,187	9,011	2,066	330

లక్ష్యం చేరేనా.. గూడు దొరికేనా!



మహబూబ్‌నగర్ మండలం దివిటిపల్లిలో నిర్మాణంలో ఉన్న రెండు పడకగదుల ఇళ్లు

- రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంపై యంత్రాంగం దృష్టి
- మూడేళ్లలో పూర్తిచేసిన ఇళ్లు 330 మాత్రమే

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ అర్బన్

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రెండు పడక గదుల ఇళ్లు కేటాయించినా.. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణాలోపం.. గుత్తేదారుల విముఖతతో నిరుపేదలకు ఫలాలు సకాలంలో అందడం లేదు. జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ 2018 కొత్త సంవత్సరంలో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగాలని 2017 డిసెంబరు 30న సంబంధిత అధికారులకు సూచించారు.

జిల్లాకు వివిధ పథకాల కింద రెండు పడక గదుల ఇళ్లు మొత్తం 9,787 మంజూరు కాగా వాటిలో 330 ఇళ్లు మాత్రమే నిర్మాణాలు పూర్తయ్యాయి. జిల్లావ్యాప్తంగా రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణాలకు వేలల్లో దరఖాస్తులు రాగా వాటిలో ఒక్క మహబూబ్‌నగర్ అర్బన్ మండలం పరిధిలోనే 10 వేల దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు జిల్లా అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు హామీ మేరకు 330 మంది లబ్ధిదారులకు కేటాయించారు. వాటికి కూడా పూర్తిస్థాయిలో సౌకర్యాలు వసతులు కల్పించలేదు.

- పాలమూరు పురపాలికలోని క్రిస్టియన్‌పల్లి పరిధి ఆదర్శనగర్, ఎదిర సమీపంలోని దివిటిపల్లిలో మొత్తం 1,334 ఇళ్ల నిర్మాణాలకు టెండర్లు ఖరారు కాగా వాటిలో 1,334 నిర్మాణాలు ప్రారంభించారు. ఆదర్శ నగర్‌లో 310 ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మూసాపేట మండలం నిజాలాపూర్ గ్రామంలో 20 ఇళ్లు పూర్తి కాగా మొత్తం నిర్మాణాలు పూర్తయిన 330 ఇళ్లను లబ్ధిదారులకు జిల్లా అధికారులు కేటాయించారు.

నియోజకవర్గాల వారీగా పురోగతి ఇలా..

నియోజకవర్గం	కేటాయింపు	పరిపాలన అనుమతులు	టెండర్లు పిలిచినవి	టెండర్లు ఖరారు	పనులు ప్రారంభం	పూర్తయిన ఇళ్ల నిర్మాణాలు	పనుల ఖర్చు (రూ.కోట్లల్లో)
దేవరకద్ర	1067	1067	1067	140	20	20	1.00
జడ్చర్ల	1400	1400	1304	1304	224	0	0.99
కొడంగల్	560	160	80	0	0	0	0
మహబూబ్‌నగర్	3700	3700	3700	2305	1822	310	37.30
మక్తల్	1320	1320	1320	0	0	0	0
నారాయణపేట	1400	1400	1400	0	0	0	0
పరిగి	340	140	140	0	0	0	0

ఈ ఏడాది మరింత వేగంగా నిర్మాణాలు



రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాం. ఇందులో భాగంగానే గుత్తేదారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాం. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ఈ ఏడాది ఇళ్ల నిర్మాణాలు చేపడతాం.

- ఎంవీ.రమణారావు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ జిల్లా పథక సంచాలకుడు

ఓటర్ల ఆలోచన విధానంలో మార్పు రావాలి

పీయూ ఉప కులపతి ఆచార్య రాజారత్నం



జ్యోతి వెలిగిస్తున్న ఆచార్య రాజారత్నం

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : దేశంలో ప్రస్తుతం ప్రజలు కులం, మతం, ప్రాంతం, భాష, డబ్బు తదితర అంశాలకు ప్రభావితమై ఓటు హక్కును వినియోగిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య మనుగడకు మంచిది కాదని పాలమూరు విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య రాజారత్నం తెలిపారు. మహబూబ్‌నగర్ ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో 'ఓటరు ప్రవర్తన వ్యూహాలు- సమస్యలు- సవాళ్లు' అనే అంశంపై బుధవారం నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సును ఆయన ప్రారంభించి మాట్లాడారు. అభివృద్ధి, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్ల ఆలోచనల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. హైదరాబాద్ కేంద్రియ విశ్వవిద్యాలయం ఆచార్యులు డా.వెంకటేశ్ డా.సుదర్శన్ మాట్లాడుతూ.. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో ప్రభుత్వ విధానాలు, పార్టీల సిద్ధాంతాలు, తమ గ్రూపు ప్రజల ప్రయోజనాలు, అభ్యర్థుల గుణగణాలు, కుటుంబం ప్రభావితం చేస్తాయన్నారు. ఆచార్య డా.రామబ్రహ్మం మాట్లాడుతూ ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని కోరారు. కలామ్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ఆచార్యులు డా.అజార్‌ఖాన్, డా.అఫ్రోజ్‌అలామ్‌ఖాన్‌లు మాట్లాడుతూ. 1970 తర్వాత వచ్చిన రాజకీయ మార్పులు వివరించారు. ఎంవీఎస్ కళాశాల సహాయ ఆచార్యులు సుభాషిణి ఎన్నికల సమయంలో మహిళలు ఎలాంటి అంశాలకు ప్రభావితం అవుతున్నారో వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.యాదగిరి, వైస్ ప్రిన్సిపల్ డా.పద్మావతి, సదస్సు కన్వీనర్ గౌస్, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతినాయుడు, అధ్యాపకులు రవికుమార్, రాఘవేంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్, సురేష్, గీతానాయక్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలి

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : వీఆర్‌ఏల సీనియారిటీ తుది జాబితాను వెలువరించి.. వీఆర్వో పదోన్నతులు కల్పించాలని డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్‌ఏ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ బహద్దూర్ ఆధ్వర్యంలో వీఆర్‌ఏలు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌ను కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో వారు కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా రమేశ్ బహద్దూర్ మాట్లాడుతూ వీఆర్‌ఏల సమగ్ర వివరాలు సేకరించినా నేటికీ తుదిజాబితా ప్రకటించలేదన్నారు. అనంతరం వీఆర్‌ఏల సమస్యలపై కలెక్టర్‌కు నివేదించారు. ఈ కార్యక్రమంలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్‌ఏ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కార్యదర్శి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర పర్యటనకు రైతుల పయనం



పర్యటనకు బయలుదేరుతున్న రైతులతో నీటిపారుదల శాఖ అధికారులు

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ.. కొత్త వంగడాలతో వ్యవసాయ రంగంలో మార్పులను చేపట్టిన మహారాష్ట్ర రైతుల జీవన విధానం అధ్యయనం చేసేందుకు ఉమ్మడి జిల్లాకు చెందిన 40 మంది రైతులు బుధవారం మహారాష్ట్ర పర్యటనకు బయలుదేరి వెళ్లారు. నీరు, భూమి యాజమాన్య శిక్షణ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో భారీ ప్రాజెక్టుల కింద సాగు భూములు కలిగిన రైతులు ఇద్దరిని, మధ్యతరహా ప్రాజెక్టుల కింద భూములు ఉన్న రైతులు ఇద్దరిని, చెరువుల కింద సాగు భూములు కలిగిన మరో ఇద్దరు రైతులను, ఒక నీటిపారుదలశాఖ ఇంజినీరును, ఒక వ్యవసాయశాఖ అధికారి ఇలా ఒక్కో జిల్లా నుంచి ఎనిమిదితో కూడిన రైతు బృందాలను మహారాష్ట్ర పర్యటనకు తీసుకెళ్లారు. ఉదయం మహబూబ్‌నగర్‌లో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నీరు, భూమి యాజమాన్య శిక్షణ పరిశోధన సంస్థ (వాలంతరి) ఏడీ సుధీర్‌రెడ్డి, సమన్వయకర్త చంద్రశేఖర్ పర్యటన వివరాలను మొదలుగానే రైతులకు వివరించారు. రోజురోజుకు భూగర్భజలాలు అడుగంటుతున్న ఈ పరిస్థితుల్లో తక్కువ నీటి వినియోగంతో వ్యవసాయాన్ని చేస్తూ కొత్త వంగడాలతో ఎక్కువ దిగుబడి సాధిస్తున్న మహారాష్ట్రలోని నాందేడ్, నాసిక్, త్రయంబకేశ్వర్, జల్‌గావ్, బారామతి, సోలాపూర్ వంటి ప్రదేశాలను పర్యటించబోతున్నామని తెలిపారు. చిన్ననీటి పారుదలశాఖ ఎస్ఈ ఆనంద్‌సాగర్, నారాయణపేట ఈఈ మోహన్‌గౌడ్, జైన్ ఇరిగేషన్ సీనియర్ ఎకానమిస్టు రవిచంద్రరెడ్డి, డీఈలు అశోక్‌కుమార్, మనోహర్ తదితరులు మహారాష్ట్ర పర్యటనకు బయలుదేరుతున్న రైతులకు సూచనలు చేసి వీడ్కోలు పలికారు.

జీవిత విలువలను నేర్పించేది భగవద్గీత

తితిదే ఉమ్మడి జిల్లా సమన్వయకర్త ఉత్తరపల్లి రామాచారి



భగవద్గీత సార సంగ్రహం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : జీవిత విలువలను నేర్పించేది భగవద్గీత అని తితిదే ఉమ్మడి జిల్లా సమన్వయకర్త ఉత్తరపల్లి రామాచారి అన్నారు. ఫిబ్రవరి 3న మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్న విద్యార్థుల సామూహిక గీతాశ్లోక పారాయణానికి సంబంధించి రూపొందించిన భగవద్గీత సార సంగ్రహం పుస్తకాన్ని ఆవిష్కరించారు. బుధవారం తితిదే కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామాచారి మాట్లాడుతూ భగవద్గీతలోని సారాంశాన్ని గుర్తెరిగిన ప్రతి ఒక్కరూ సన్మార్గమైన, ఉన్నతమైన జీవితాన్ని సాగిస్తున్నారని అన్నారు. విద్యార్థి దశలో భగవద్గీత మహిమాన్విత్యాన్ని తెలుసుకుంటే జీవిత ప్రయోజకులు అవుతారని తెలిపారు. అందులో భాగంగానే తితిదే, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3న మహబూబ్‌నగర్‌లో 5వేల మంది విద్యార్థులచే సామూహిక గీతా శ్లోక పారాయణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. మొత్తం 700 శ్లోకాల్లో విద్యార్థులకోసం ప్రత్యేకంగా రూపొందించిన 33 శ్లోకాలను ఈ సందర్భంగా విద్యార్థులు పఠిస్తారని తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాహితీవేత్త లక్ష్మణ్‌గౌడ్ మాట్లాడుతూ 5వేల మంది విద్యార్థుల సామూహిక గీతాశ్లోక పారాయణం చరిత్రాత్మకమైనదని అభినందించారు. అనంతరం భగవద్గీత సార సంగ్రహం పుస్తకాలను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కేశవులు, లక్ష్మీనారాయణ, శ్రీవారి సేవా మండలి జి.పాండురంగం, నారాయణ, సురేశ్‌చంద్ దూత్, దుప్పల్లి శ్రీరాములు, కాశీలింగం, సత్యయ్య, నర్సింహ్మారావు, బ్రాహ్మణ సేవాసమితి జిల్లాఅధ్యక్షుడు భీమాచారి, చంద్రకళారెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీపీఎఫ్ ఖాతాలు ఆన్‌లైన్‌లో చూసుకోండి

మహబూబ్‌నగర్ పట్టణం : జిల్లా పరిషత్తు పరిధిలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన భవిష్య నిధి (జీపీఎఫ్) 2016-17కు సంబంధించిన అన్ని ఖాతాల్లో వివరాలను జమ చేసి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచామని జడ్పీ సీఈవో డి.కొమరయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదేని ఖాతాల్లో జమ వివరాలు నమోదు కానిపక్షంలో సంబంధింత డ్రాయింగ్ అధికారులు ఆన్‌లైన్‌లో చూసుకోవాలని కోరారు. భవిష్యనిధి జమకాకుంటే ఈ నెల 25లోగా జడ్పీలో వివరాలు సమర్పించి తదుపరి వారి ఖాతాల్లో వడ్డీ లెక్కించి భవిష్యనిధిని జమ చేసి ఆన్‌లైన్‌లో ఉంచేలా చూస్తామని వివరించారు.



పతకాల మేస్త్రీ!

● భవన నిర్మాణపనులు చేస్తూ యుద్ధవిద్యలో రాణిస్తున్న వైనం

● అంతర్జాతీయ, జాతీయస్థాయిలో బహుమతులు

పొట్టకూటి కోసం మేస్త్రీ పనులు చేసుకొనే ఓ తండా యువకుడు యుద్ధవిద్యలో రాణిస్తున్నాడు. బాక్సింగ్ అంటే ఇష్టం ఉండడంతో ప్రత్యేకంగా సమయం కేటాయిస్తూ ఎక్కడ పోటీలు జరిగినా వెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ప్రతి చోటా పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నాడు వనపర్తి మండలంలోని శ్రీనివాసపూర్ శివారు బిజినగడ్డతండాకు చెందిన వెంకటేశ్‌నాయక్.

– న్యూస్‌టుడే, వనపర్తి గ్రామీణం

వెంకటేశ్‌నాయక్ పదో తరగతి వరకు చదువుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమైన ఆయన భవన నిర్మాణ రంగంలో కూలీ పనులు చేస్తూ సంసారాన్ని నెట్టుకొస్తున్నాడు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే యుద్ధవిద్య, కిక్‌బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటూ పలు బహుమతులు సాధించాడు. పతకాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఆ గిరిజన యువకుడు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. ఇప్పటి వరకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో 20 బంగారు, పలు వెండి, కాంస్య పతకాలు సాధించాడు.

యుద్ధవిద్యలో సాధించిన పతకాలు..



గోవాలో బంగారు పతకాన్ని అందుకుంటున్న వెంకటేష్‌నాయక్

- 2005లో ఖమ్మం జిల్లాలో జాతీయస్థాయి యుద్ధవిద్యలో రెండు బంగారు పతకాలు
- 2006లో వరంగల్‌లో రాష్ట్ర స్థాయి యుద్ధవిద్య పోటీలో బంగారు పతకం
- 2006లో వనపర్తిలో జరిగిన రాష్ట్రస్థాయి కథాస్ విభాగంలో ప్రథమ బహుమతి, వెపన్స్ విభాగంలో స్ప్రైరింగ్ విభాగంలో బంగారు పతకం. గద్వాలలో జరిగిన జిల్లా స్థాయి త్రైక్వాండో పోటీలో బంగారు పతకం. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి యుద్ధవిద్యలో బంగారు పతకం.
- 2007లో నల్గొండ జిల్లాలో మూడుసార్లు నిర్వహించిన స్ప్రైరింగ్ విభాగంలో బంగారు, వెండి పతకం, వెపన్స్ విభాగంలో బంగారు పతకం, కథాస్ విభాగంలో కాంస్య పతకం.
- 2007లో ఖమ్మంలో స్ప్రైరింగ్ విభాగంలో బంగారు పతకం
- 2007లో హైదరాబాదులో జాతీయ పోటీలో బంగారు పతకం
- 2007లో షాద్‌నగర్‌లో రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకం, వివిధ ప్రాంతాల్లో రెండుసార్లు జరిగిన పోటీల్లో బంగారు, వెండి పతకాలు సాధించాడు.
- 2008లో విశాఖలో జాతీయ స్థాయి స్ప్రైరింగ్ విభాగంలో బంగారు పతకం
- 2008లో ముంబయిలో జరిగిన జాతీయస్థాయి యుద్ధవిద్య పోటీల్లో బంగారు పతకం
- 2009లో హైదరాబాదులో జరిగిన జాతీయస్థాయి స్ప్రైరింగ్ విభాగంలో బంగారు పతకం
- 2010లో ఖమ్మం జిల్లాలో జాతీయస్థాయి యుద్ధవిద్య పోటీలో బంగారు పతకం

త్రైబాక్సింగ్‌లో...

- 2008లో రంగారెడ్డిలో త్రైబాక్సింగ్ విభాగంలో బంగారు పతకం
- 2008లో బెంగళూరులో రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్య పతకం
- 2009లో హైదరాబాదులో జాతీయస్థాయిలో వెండి పతకం
- 2010లో ముంబయిలో త్రైబాక్సింగ్ పోటీలో వెండి పతకం
- 2013లో వైజాగ్‌లో యుద్ధవిద్య పోటీలో బంగారు. హైదరాబాదులో రెండుసార్లు జరిగిన యుద్ధవిద్య పోటీల్లో రెండు కాంస్య పతకాలు.
- 2014, 2016లలో హైదరాబాదులో రెండుసార్లు బంగారు పతకం
- 2017లో గోవాలో జరిగిన అంతర్జాతీయ స్థాయిలో యుద్ధవిద్య పోటీల్లో బంగారు పతకం.


బాలల రక్షణకు.. యాప్

● బాలల హక్కుల సంరక్షణ సంఘం పర్యవేక్షణ
● సద్వినియోగం చేసుకొంటే ప్రయోజనం
● కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు
● సమాచారం అందగానే ఆకతాయిలపై చర్యలు

న్యూస్‌టుడే, కందనూలు


ప్రస్తుత ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక రంగాలు వేగంగా విస్తరిస్తున్నాయి. నేటి సమాజంలో ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ చరవాణులు దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా చరవాణుల్లో అంతర్జాల సౌకర్యం ఉండటంతో ఎక్కడ ఎలాంటి సంఘటన జరిగినా ఇట్టే తెలిసిపోతోంది. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు, బాలికలకు, యువకులు, మహిళలకు ప్రయోజనం చేకూర్చేరీతిలో, వివిధ అంశాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక యాప్‌లను రూపొందిస్తున్నాయి. వారి రక్షణకూ ప్రత్యేక యాప్‌లను అందుబాటులోకి తీసుకొస్తూ అండగా నిలుస్తున్నాయి. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం బాలికల రక్షణకు ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. దీన్ని సద్వినినయోగం చేసుకొంటే బాలికలు తమపై జరుగుతున్న దాడులు, అన్యాయలను వెంటనే అరికట్టవచ్చున్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నేటి రోజుల్లో ఏదో ఒకచోట బాలబాలికల, యువతులపై దాడులు, అఘాయిత్యాలు చోటుచేసుకుంటున్న సంఘటనలను మనం చూస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల వారు తమ పిల్లలను చదువుకోవడానికి పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలకు, కళాశాలకు పంపుతున్నారు. పట్టణ ప్రాంతాల్లోని వారూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో బాలబాలికలు, యువతులు ఆకతాయిల వేధింపులకు గురవుతున్నారు. పాఠశాల, కళాశాలల నుంచి ఇంటికి, ఇంటి నుంచి పాఠశాల, కళాశాలలకు వెళ్లే దారిలో ఆకతాయిలు వేధిస్తుంటారు. కొన్ని సందర్భాల్లో బాలబాలికలు, యువతులు ఆత్మహత్య చేసుకుంటున్న సంఘటనలూ ఉన్నాయి. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొన్న కేంద్ర ప్రభుత్వం జాతీయ బాలల హక్కుల పరిరరక్షణ సంఘం ఆధ్వర్యంలో బాలబాలికలకు రక్షణ కల్పించడానికి ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. కేవలం బాలబాలికల కోసమే www.ncpcr.gov.in అనే వెబ్‌సైట్‌ను ఏర్పాటుచేసింది. దీంతోపాటు పీవోసీఎస్ వోఈ- బాక్స్ అనే యాప్‌ను రూపొందించింది. ఈ యాప్‌ను చరవాణిలో దిగుమతి(డౌన్‌లోడ్) చేసుకొని బాలబాలికలు వినియోగించుకుంటూ తమపై జరిగే దాడులు, అఘాయిత్యాలపై వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించొచ్చు.



యాప్ ముఖచిత్రం, యాప్ పరిచయం





యాప్‌లోని పూర్తి వివరాలు

యాప్‌లో ఉండే అంశాలు

చరవాణిలో www.ncpcr.gov.in అనే వెబ్‌సైట్‌ను తెరవగానే(ఓపెన్)ఎడమ వైపు ఫిర్యాదుల నమోదు అనే చిహ్నం కనిపిస్తుంది. ఇందులో మొదట ఫిర్యాదుదారులు వారి ఈ-మెయిల్ ఐడీ, చరవాణి సంఖ్యతో నూతన ఐడీని నమోదు చేసుకోవాలని సూచిస్తుంది. ఆ తరువాత ఫిర్యాదుదారులపై దాడుల చేసిన వ్యక్తుల చిత్రాలు, సంబంధిత వివరాలను నమోదు చేయాలి. అలాగే pocos e-box అనే యాప్‌ను చరవాణిలోని గూగూల్ ప్లేస్టోర్ నుంచి ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఇన్‌స్టాల్ చేసుకోగానే యాప్‌లో pocos e-box అనే బటన్ కనిపిస్తుంది. ఈ బటన్‌ను క్లిక్ చేయగానే.. బాలబాలికలను ప్రధాన రహదారిపై, క్రీడాస్థలం, వ్యాపార దుకాణాల వద్ద, పాఠశాల/కళాశాల, ట్యూషన్ వద్ద వేధించారా అన్న చిత్రం కనిపిస్తుంది. అదేవిధంగా అకతాయిలు భయపెట్టారా అన్న చిత్రం తెరపై ప్రత్యక్షమవుతుంది. వీటితోపాటూ మరికొన్ని వివరాలూ తెరపై కనిపిస్తాయి. వేధిస్తున్న వ్యక్తికి సంబంధించిన ఫొటోను బాధితులు తీసి యాప్‌లో, వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయగానే ఆ సమాచారం కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షించే బోర్డుకు సమాచారం అందుతుంది. దాన్ని బోర్డు పర్యవేక్షకులు ఫిర్యాదు అందిన ప్రాంతానికి సమీపంలోగల ఐసీడీఎస్ కార్యాలయానికి సమాచారాన్ని చేరవేస్తారు. ఐసీడీఎస్ అధికారులు ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేస్తారు. వెంటనే పోలీసులు ఆకతాయిలను పట్టుకోవడానికి రంగంలోకి దిగుతారు. ఇలా పోలీసులు.. బాలబాలికలను వేధించిన, దాడికి పాల్పడ్డవారిని పట్టుకొని తగిన చర్యలు తీసుకొంటారు. ఈ ప్రక్రియ అంతటినీ జాతీయ బాలల హక్కుల పరిరరక్షణ సంఘం పర్యవేక్షిస్తుంది. బాలబాలికలు ఈ యాప్‌లను దిగుమతి చేసుకొని సద్వినియోగం చేసుకొంటే నేరాలను తగ్గించొచ్చని కేంద్ర భావిస్తుంది.



బాలికలు ఫిర్యాదు నమోదు చేయాల్సిన వివరాలు

సద్వినియోగం చేసుకోవాలి



ప్రస్తుతం సమాజంలో ఏదో ఓ చోట బాలబాలికలు, యువతులపై ఆకతాయిల దాడులు, వేధింపులు చోటుచేసుకొంటూనే ఉన్నాయి. ఇలాంటి అఘాయిత్యాలబారిన పడకుండా బాలబాలికలు ఈ యాప్ రక్షణగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ యాప్‌లో నిందితుల చిత్రాలను నమోదు చేయగానే దానికి సంబంధించిన సమాచారం క్రమంగా పోలీసులకు సమాచారం అందుతుంది. దీని ఆధారంగా పోలీసులు చర్యలు తీసుకుంటారు. బాలబాలికలు తమ రక్షణకు ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

– ప్రదీప్‌కుమార్, ఎస్సై, బిజినేపల్లి

దుస్తుల తయారీ.. ఉపాధిలో నారి

● ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొంటున్న మహిళలు

● ఆర్థిక స్వావలంబన దిశగా కృషి

గ్రామీణ మహిళలు సైతం స్వయం ఉపాధిలో రాణిస్తున్నారు. వివిధ పనులు చేసుకొంటూ ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగుతున్నారు. కుట్టులో ఇస్తున్న ఉచిత శిక్షణలను సద్వినియోగం చేసుకొంటూ.. దుస్తుల తయారీలో ప్రతిభ చాటుతున్నారు. చిన్న పిల్లలు మొదలుకొని యువతుల దుస్తుల వరకు ఆకట్టుకొనే ఆకృతుల్లో కుడుతూ ఔరా అనిపిస్తున్నారు.

– న్యూస్‌టుడే, కొల్లాపూరు



కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు

కొల్లాపూర్ పట్టణంలో గ్రామీణ బ్యాంకర్లు, ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ (బీఐఆర్ఈడీ) సహకారంతో చైల్డ్‌కేర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా యువతులు, గ్రామీణ మహిళలకు దుస్తుల తయారీ, కుట్లు, అల్లికలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఎంపిక చేసిన వారికి 45 రోజులపాటు శిక్షణ ఇస్తూ.. ఆ సమయంలో మధ్యాహ్నం వేళ భోజన వసతి కూడా ఉచితంగా కల్పిస్తున్నారు. ఈ శిక్షణకు కొల్లాపూర్ పట్టణంతోపాటు పెంట్లవెల్లి, చింతలపల్లి, సింగోటం, కుడికిల్ల, ఎల్లూరు తదితర గ్రామాల నుంచి మహిళలు వస్తున్నారు. విడతల వారీగా ఇది వరకే శిక్షణ పొందిన మహిళలు పిల్లలు, యువతుల గౌన్లు, జాకెట్లు, చీరలపై డిజైన్లతో అల్లికలు వేస్తూ ఉపాధి పొందుతున్నారు. నార సంచుల తయారీలోనూ ప్రతిభ చాటుతున్నారు.



తాము కుట్టిన గౌన్లతో మహిళలు

నాలుగేళ్ల నుంచి ఉచిత శిక్షణ..

చైల్డ్‌కేర్ సంస్థ ఆధ్వర్యంలో నాలుగేళ్ల నుంచి కొల్లాపూర్‌లో మహిళలకు వివిధ రంగల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. గతంలో నాబార్డు ఆర్థిక సహకారంతో కంప్యూటర్, కుట్టు, ఎంబ్రాయిడింగ్‌లో శిక్షణ ఇచ్చారు. సబ్బులు, అగరవత్తులు, సబ్బు పొడి తయారీని నేర్పించారు. ప్రస్తుతం బీఐఆర్ఈడీ ఆర్థిక సహకారంతో ఫిబ్రవరి 15 వరకు 45 రోజులపాటు 50 మంది మహిళలకు కుట్టు, ఎంబ్రాయిడింగ్, అల్లికలు, జనపనార సంచుల తయారీలో శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్‌కుమార్, కేంద్ర సమన్వయకర్త చంద్రకళ, శిక్షకురాలు బాలమణి చెప్పారు. మహిళలు కుట్టిన దుస్తులను మార్కెటింగ్ చేయడానికి ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పోషణలో మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా శిక్షణ ఉపయోగపడుతోందన్నారు.

కుటుంబ పోషణకు ఎంతో ఉపయుక్తం..




మొదట్లో కుట్టు, జనప నార సంచుల తయారీలో శిక్షణ పొందా. ఇప్పుడు దుస్తులు కుడుతూ.. సంచులు తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నా. కుటుంబ పోషణకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంది. ముద్ర పథకం ద్వారా బ్యాంకులో రూ.50 వేల వరకు రుణం కూడా ఇచ్చారు. ప్రస్తుతం శిక్షణ కేంద్రంలో సీనియర్ శిక్షకురాలిగా తోటి మహిళలకు కుట్టు, అల్లికల్లో శిక్షణ కూడా ఇస్తున్నా. కాలానుగుణంగా వచ్చే వివిధ డిజైన్లను నేర్పిస్తున్నాం.

– ఖాజాబేగం, కొల్లాపూర్

ఉరకలేసే ఉత్సాహం @ 54 ఏళ్లు

● జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

● నాడు పిన్న వయస్సులో రాష్ట్రపతి ప్రశంసలు



తాను సాధించిన పతకాలతో నేనావత్ పాండు

అతడి వయస్సు 54.. కానీ ఇప్పటికీ 20 ఏళ్ల యువకుడిలా చలాకీగా ఉంటూ కాలంతోపాటు అథ్లెటిక్స్‌లో పోటీపడుతున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి పతకాలు సాధించారు. ఫిబ్రవరి 21, 22 తేదీల్లో బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. ఓవైపు కుటుంబ బాధ్యతలు, మరోవైపు ఉద్యోగ ధర్మం నెరవేరుస్తూనే క్రీడల్లో దూసుకెళ్తున్నారు. స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న జడ్చర్లకు చెందిన దూరదర్శన్ రిలే కేంద్రం ఉద్యోగి నేనావత్ పాండుపై 'న్యూస్‌టుడే' కథనం.


– న్యూస్‌టుడే, జడ్చర్ల గ్రామీణం

కావేరమ్మపేట పంచాయతీ(జడ్చర్ల) జాతీయ రహదారి పక్కన ఉన్న పైవంతెన సమీపంలో నివాసముంటే నేనావత్ పాండు స్వగ్రామం జడ్చర్ల మండలం బూర్గుపల్లి పంచాయతీ రంగయ్యకుంటతండా. భార్య గమ్‌లమ్మ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. వీరికి ముగ్గురు సంతానం. అరుణ్‌కుమార్ దంత వైద్యుడు.. నవీన్‌కుమార్ మల్టీమీడియా, వినోద్‌కుమార్ వ్యవసాయశాస్త్రంలో పీజీ చేస్తున్నారు. పాండు మహబూబ్‌నగర్‌లోని దూరదర్శన్ రిలే కేంద్రంలో టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బాదేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన పాండు 1979-80 విద్యా సంవత్సరంలో ఎన్‌సీసీ, స్కాట్ శిబిరాల్లో పాల్గొన్నారు. అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ స్కాట్, క్యాడెట్‌గా ప్రశంసాపత్రం అందుకొన్నారు. వాలీబాల్‌తోపాటు పరుగులో పాండుకు పట్టు ఎక్కువ. 1978, 1979, 1982లో జరిగిన రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వివిధ పోటీల్లో సత్తాచాటారు. పరుగులో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. 2016లో కరీంనగర్‌లో జరిగిన తెలంగాణ మాస్టర్స్ అథ్లెట్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్నారు. 2017 డిసెంబర్ 29, 30 తేదీల్లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా తరపున పాల్గొన్నారు. 50 ఏళ్లకు పైబడిన వారి విభాగంలో 500 మీటర్ల పరుగు పోటీల్లో పాండు ద్వితీయ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 21, 22న బెంగళూరులో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన పాండు తినడానికి తిండిలేక ప్రభుత్వం వసతిగృహంలో ఉంటూ అతి కష్టం మీద చదివారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. క్రీడాకారుడిగా ఉన్న నేపథ్యం ప్రభావంతో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. నిత్యం నడవటంతోపాటు పరుగెడతారు. అందుకే 54 ఏళ్ల వయస్సులోనూ యువకులతో పోటీ పడుతున్నారు. తనకు ఎలాంటి దురలవాట్లు లేవని, ఆహార ప్రియుడినే అయినా ఆరోగ్యాన్ని కాపాడుకుంటానని చెబుతారు. జాతీయ స్థాయికి ఎంపికైన నేపథ్యంలో పాండును మాస్టర్ అథ్లెట్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, దూరదర్శన్ ఉద్యోగులు అభినందించారు.



అథ్లెటిక్స్ క్రీడాకారులు, మాజీ ఎంపీ పొన్నంతో పాండు

నాడు కూలీలు.. నేడు యజమానులు



పస్నులలో నిలిపి ఉంచిన యంత్రాలు

● కాంక్రీటు మిక్స్ యంత్రాలతో ఉపాధి

● నాడు ఒకటి.. నేడు 62 మిషన్లు

చూడటానికి చిన్నపల్లె.. ఆ ఊరిలోని యువకులు నాడు పలు రకాల మిషన్లకు పనిచేస్తూ కూలీలుగా ఉండేవారు.. కాలానుగుణంగా ఒకరి వద్ద జీతానికి చేయకూడదని తమ కాళ్లపై తాము నిలబడాలన్న సంకల్పంతో పనిచేసిన సమయాల్లో జీతం డబ్బును కూడబెట్టుకుని వాటితో కాంక్రీటు మిక్స్ యంత్రాలు (అజాక్స్ మిషన్లు) తెచ్చుకున్నారు. వారు ఉపాధి పొందడంతో పాటు మిగతా యువకులకు ఉపాధి కల్పిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. దీంతోపాటు సంపాదించిన దానిలో గ్రామాభివృద్ధిలో భాగస్వాములవుతూ చేయూత అందిస్తున్నారు.

– న్యూస్‌టుడే, మరికల్

గ్రామంలోని యువకులందరూ ఏదో ఒకపని చేసుకుంటూ జీవనోపాధి పొందుతూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. పంటలు అంతంత మాత్రమే పండటంతో 2012 వరకు ఆగ్రామంలోని మధ్య తరగతి కుటుంబాలకు చెందిన యువకులు వివిధ మిషన్ల వద్ద (అజాక్స్) ఆపరేటర్లుగా పనిచేశారు. ఎంత కాలం జీతానికి పనిచేయాలన్నా ఉద్దేశంతో తమ కాళ్లపై తాము నిలబడాలని యువకులు కలిసి సంకల్పించారు. ఆపరేటర్‌గా జీతం చేయగా వచ్చిన డబ్బును కూడబెట్టుకుని దానికి కొంత డబ్బును కలిపి అజాక్స్ మిషన్లను ఒక్కొక్కరు తీసుకొనిరావడం ప్రారంభించారు. నాడు గ్రామం అంతా ఒకటి ఉండగా నేడు 62 మిషన్లు ఉన్నాయి.



ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న అజాక్స్ మిషన్

వివిధ ప్రాంతాల్లో ఉంచి.. : గ్రామంలోని యువకులు తెచ్చుకున్న మిషన్లను కర్ణాటక, మహారాష్ట్రలోని కంపెనీలలో ఉంచి వాటికి ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. వీరు ఉపాధి పొందడంతో పాటు గ్రామంలోని యువకులకు ఉపాధి కల్పిస్తున్నారు. ఊరిలోని ఏ ఒక్క యువకుడిని కదలించిన నేను పలాన వ్యక్తి వద్ద పని చేస్తున్నానని చెప్పేవారు కాని ఖాళీగా ఉన్నానని చెప్పేవారుండరు.



గ్రామాభివృద్ధికి చేయూత

గ్రామం నుంచి బయటకు పోయి అభివృద్ధి చెందుతుండటంతో వారు సంపాదించిన దానిలో గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తున్నారు. ఆలయాల అభివృద్ధి గ్రామంలో అక్కడక్కడా కూర్చోడానికి సిమెంట్ బల్లల ఏర్పాటు, చదువుకున్న సర్కారు బడికి ఆర్థిక సాయం అందిస్తున్నారు.



ఆపరేటర్‌గా చేస్తూ మిషన్ తెచ్చుకున్నా..: ఆర్థిక ఇబ్బందుల కారణంగా పది వరకే చదువుకున్నా .2013 వరకు ఆపరేటర్‌గా పని చేశా. పక్కనున్న స్నేహితులు తెచ్చుకోవడంతో నేను కొంత డబ్బును వెచ్చించి అజాక్స్ మిషన్ తెచ్చుకుని ఉపాధి పొందుతున్నా. నాతో పాటు మాగ్రామానికి చెందిన వారు ఉపాధి పొందుతున్నారు. నెలకు రూ.25 వేల ఆదాయం సాధిస్తున్నా. ఒకరి వద్ద జీతానికి చేయకుండా నాసొంత కాళ్లపై నిలబడి సంపాదించిన డబ్బుతో కొత్త ఇళ్లు కట్టుకున్నా.

– బాల్‌రాజ్‌గౌడ్, పస్పుల



ఒకరి వద్ద చేయకూడదని.. : ఆర్థిక పరిస్థితులు అంతంతా మాత్రమే ఉండటంతో హైదరాబాద్‌లోని ట్రాన్స్‌పోర్టులో లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడిని. ఒకరి వద్ద పనిచేయడంలో సంతృప్తి ఇచ్చేది కాదు. గ్రామంలోని వారు అజాక్స్ మిషన్లు తెచ్చుకుని ఉపాధి పొందడం చూశాను. పోగు చేసుకున్న డబ్బుతో మిషన్ తెచ్చుకున్నా. సొంతంగా నా కాళ్లపై నేను నిలబడి ఇతరులకు ఉపాధి కల్పించడం నాకు గర్వంగా ఉంది. సంపాదించిన డబ్బుతో తమ్ముడి, చెల్లి పెళ్లిళ్లు చేశాను.

– నాగేందర్‌గౌడ్, పస్పుల



అభివృద్ధికి సహకరిస్తున్నారు : గ్రామంలోని యువకులు చాలా మంది ఏదో ఒక పని చేస్తున్నారు. చాలా మంది అజాక్స్ మిషన్లు తెచ్చుకుని కొంత మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వారు సంపాదించిన దానిలో గ్రామంలోని ఆలయాలు, పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తున్నారు. ఎక్కడలేని అజాక్స్ మిషన్లు మాఊరిలోనే ఎక్కువగా ఉన్నాయి. ఎవరిపై ఆధారపడకుండా వారి కాళ్లపై వారు నిలబడుతున్నారు.

– రాజు, సర్పంచి పస్పుల

హాయ్! బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



1

◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



2

◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



3

◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



4

◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.

పుట్టింది ఎప్పుడంట?


- 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
- జస్టిన్ స్కూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
- ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

- ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.



దారి కనుక్కోండి!




సబ్జెక్ట్ ల్యాబ్ — సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We [ ] with our (ముక్కు బొమ్మ)
2. We [ ] with our (కళ్ల బొమ్మ)
3. We [ ] with our (చెవి బొమ్మ)
4. We [ ] with our (నాలుక బొమ్మ)
5. We [ ] with our (చేతుల బొమ్మ)

జవాబులు: స్కూల్ సవాల్: 1. 1857 2. పోర్చుగల్ 3. రాయ్‌పూర్
కవలలు: 2,4 సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See
3.Listen 4.Taste 5.Touch

బింబా & బబ్లూ — అండమాన్‌లో సాహసాలు 1



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి, బి. నేతాజీ, ఏడో తరగతి, జడ్‌పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు

- మదర్ థెరిసా

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Thumb - థమ్
Subtle - సటల్

కవలలేవి?

ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



కొనుగోళ్ల జోరు.. చెల్లింపుల్లేక బేజారు

పక్షం రోజులు దాటినా అందని డబ్బులు ● ఆందోళనలో కంది రైతులు



ధన్వాడ : డబ్బులు చెల్లించాలని అధికారులతో మాట్లాడుతున్న రైతులు (పాత)

న్యూస్‌టుడే, ధన్వాడ

కందుల సేకరణలో జిల్లా ముందంజలో ఉంది. . ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొత్తానికి 32 కేంద్రాల్లో కందుల సేకరణ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత నెల చివరి వరకు మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాలోనే సేకరణ మొదలైంది. ఈ రెండు జిల్లాలో 22 సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయగా వీటిలో 16 కేంద్రాల్లో సేకరణ చేపట్టారు. నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలకు మంజూరైన పది కేంద్రాల్లో గత నెల చివరి వరకు సేకరణ మొదలు పెట్టలేదు. వీటిన్నింటి ద్వారా కొనుగోలు చేసినా రైతులకు మాత్రం డబ్బుల పంపిణీ సకాలంలో చేయలేకపోతున్నారు.

గత నెల చివరి వరకు ధన్వాడ సింగిల్ విండోలోనే అత్యధికంగా కందులు కొనుగోలు చేశారు. ఇక్కడ మిగతా మండలాల కన్న ముందుగానే సేకరణ చేపట్టారు. గత నెలాఖరు వరకు ఈ కేంద్రంలో 830.75 క్వింటాళ్ల కందులను సేకరించారు. వీటి విలువ రూ. నాలుగున్నర కోట్ల పైనే. ఆ తర్వాత మక్తల్ కేంద్రంలోనూ ఎక్కువ స్థాయిలో సేకరణ జరిగింది. దీంతో పాటు దేవరకద్ర, అప్పంపల్లి, గార్లపాడు, కోస్గి, నర్వ కేంద్రాల్లో మూడంకెల మెట్రిక్ టన్నుల సంఖ్యలో కందులను కొనుగోలు చేశారు. మహబూబ్‌నగర్, తీలేర్, గండీడ్, ఊట్కూర్, ముచ్చింతల కేంద్రాల్లో రెండంకెల మెట్రిక్ టన్నుల సంఖ్యలో సేకరణ జరిపారు. వనపర్తి జిల్లాలోని మూడు చోట్ల కూడా సేకరణలో రెండంకెల మెట్రిక్ టన్నులు దాటలేదు. గద్వాల జిల్లాలోని ఆరు కేంద్రాలు, నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాలుగు కేంద్రాల్లో గత నెలాఖరు వరకు కందులు సేకరణ మొదలు కాలేదు.

ఖాతాలో పడని నిధులు : ప్రభుత్వం కందులు కొనుగోలు చేసిన వారంలోగా అందుకు సంబంధించిన నిధులను సంబంధిత రైతుల ఖాతాలో జమ చేస్తామని ప్రకటించింది. ఇప్పటికి సేకరణ మొదలు పెట్టి పక్షం రోజులు దాటింది. కాని ఇంత వరకు ఏ ఒక్కరి ఖాతాలో నిధులు జమ కాలేదు. దీనిపై అమ్మకం దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెట్టుబడికి అప్పులు చేశామని అప్పు ఇచ్చిన వ్యక్తులు ప్రైవేటులో అమ్మి డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తే నష్టపోతామని నచ్చజెప్పి ఇక్కడ విక్రయించామని కాని వారం కాదు కదా రెట్టింపు దినాలు దాటిన డబ్బులు పడకపోవడం ఆందోళన కలిగిస్తోందని వాపోతున్నారు.

● ఉమ్మడి జిల్లాలో మంజూరైన మొత్తం కేంద్రాలు :	32
● కందులు అమ్మిన రైతుల సంఖ్య :	2,669
● సేకరించిన కందులు మెట్రిక్ టన్నుల్లో .. :	3173.85
● వీటన్నింటి విలువ రూ. :	14,91,36,525

నిధుల కొరత లేదు : నాపెడ్‌లో నిధుల కొరత లేదు. ప్రధాన కార్యాలయానికి సేకరించిన కందులకు సంబంధించిన బిల్లులు ఇంకా రాలేదు. బిల్లులు ఈ రోజు అందితే మరుసటి రోజే సంబంధిత రైతుల ఖాతాలో నగదును జమ చేస్తాం. దీనిని గుర్తించి కేంద్రాల నిర్వాహకులు ఎప్పటికప్పుడు బిల్లుల వివరాలను పంపాలి. రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు జమ అవుతాయి

- వినయ్‌కుమార్ డిప్యూటీ మేనేజరు నాపెడ్ , హైదరాబాద్

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

కల్వకుర్తి పట్టణం, న్యూస్‌టుడే : కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామానికి చెందిన హరికృష్ణ(25) అనే యువకుడు ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్థులు, ఎస్ఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హరికృష్ణ గత కొంత కాలంగా తల్లిదండ్రులతో పాటు నాగర్‌కర్నూల్‌లో నివాసముంటూ పంచర్ దుకాణం నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నాడు. మంగళవారం రాత్రి తర్నికల్‌కు ఒక్కడే వచ్చి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం ఇరుగుపొరుగు వారు గమనించి పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ రాఘవేందర్‌రెడ్డి చేరుకుని విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఆత్మహత్యకుగల కారణాలు తెలియరాలేదు.





సీఐతో వాదిస్తున్న మహిళ.. రాస్తారోకోను నిలువరిస్తున్న పోలీసులు

మరుగుదొడ్ల నిర్మాణంపై ఖిల్లాలో రగడ

సీఐ దూషించారని సర్పంచి ఆత్మహత్యాయత్నం ● మూడు గంటలపాటు ఉద్రిక్తత



స్తంభంపైకి ఎక్కిన సర్పంచి సామ్యానాయక్

ఖిల్లాగణపురం, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణంలో నిర్మించతలపెట్టిన మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణ పనుల్లో పోలీసులు, స్థానికులకు మధ్య చెలరేగిన వాగ్వాదం తీవ్ర ఆందోళనకు దారి తీసింది. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాలు.. గతంలో ప్రయాణ ప్రాంగణంలో నిర్మించిన మరుగుదొడ్లు, మూత్రశాలలను ఓ వర్గంవారు కూల్చి వేసి కబ్జా చేశారు. దాదాపు ఆరేళ్లుగా ప్రయాణికులు ఎదుర్కొంటున్న అవస్థలను దృష్టిలో ఉంచుకొని ఇటీవల మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ వాటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేశారు. సర్పంచి సామ్యానాయక్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వార్డుసభ్యులు, గ్రామస్థులతో సమావేశమై తీర్మానం చేశాక అక్కడ పనులు ప్రారంభించడానికి పూనుకున్నారు. దాదాపు వంద మంది స్థానికులు పనులు ప్రారంభించగా.. దీనిపై మైనార్టీ వర్గంవారు ఫిర్యాదు చేయడంతో వెంటనే పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో స్థానికులు వారి మాటలను లెక్కచేయకుండా పనులు కొనసాగించారు. ఏఎస్సై ఖాజామైనొద్దీన్‌తోపాటు సిబ్బందితో స్థానికులు వాగ్వాదం పెట్టుకున్నారు. తహశీల్దార్ హరిలాల్, ఎంపీడీవో రెడ్డయ్య అక్కడికొచ్చి నచ్చజెప్పినా పనులు ఆపేయలేదు. విషయం తెలిసి కొత్తకోట వలయాధికారి సోమ్ నారాయణ్‌సింగ్ ఇక్కడికి చేరుకుని వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. సర్పంచి, ఎంపీపీ, గ్రామపెద్దలతో సమావేశమైన ఆయన స్థలవివాదంతో కోర్టులో కేసు కొనసాగుతున్నందున ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు, గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనంబర్ల ఆధారంగా చేసుకుని ఇక్కడి స్థలాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ఆ తరవాతే పనులు కొనసాగించుకోవాలని, దీనికిగాను వారం రోజుల్లో సమస్యను పరిష్కరించేలా చేస్తామని ఆయన కోరారు. దీంతో గ్రామస్థులకు, సీఐకి మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఆగ్రహించిన స్థానికులు చౌరస్తాలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. కులమతాలకు సంబంధించిన విషయం కాదని, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యగానే చూడాలని, గతంలో నిర్మాణాలను కూల్చిన స్థలంలోనే పనులు చేపడుతున్నామంటూ సీఐకి చెప్పారు. చట్టం పరిధిని దాటి ప్రవర్తిస్తే సహించేది లేదంటూ సీఐ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఐ దూషించారంటూ ఓ సందర్భంలో సర్పంచి సామ్యానాయక్ సమీపంలోని విద్యుత్తు స్తంభం ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశారు. దీంతో స్థానికులు సీఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. తరవాత సీఐ సర్పంచికి క్షమాపణ చెప్పడంతో ఆయన స్తంభంపైనుంచి కిందికి దిగారు. ఆందోళనతో దాదాపు 3 గంటలపాటు ఆందోళన కొనసాగింది. పరిస్థితి అదుపులోకి వచ్చిన వెంటనే పోలీసులు ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. సాయంత్రం ఆర్డీవో చంద్రారెడ్డి మండలకేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని ఆరా తీశారు. వివాదాస్పదమైన స్థలం కావడంతో సర్వే నిర్వహించి అనంతరం చర్యలు తీసుకుంటామని స్థానికులు హామీ ఇచ్చారు.

డీజీపీ పర్యటనపై ఉత్కంఠ



హెలిప్యాడ్‌ను తనిఖీ చేస్తున్న డాగ్, బాంబు స్క్వాడ్ బృందాలు

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి జిల్లా పర్యటనపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది. మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన త్వరలో ఉంటుందని డీజీపీ కార్యాలయం నుంచి సమాచారం ఇచ్చారు. అయితే ఎప్పుడు వస్తారు? ఏ సమయంలో వస్తారు? అనే విషయాలు మాత్రం చెప్పలేదు. రెండు రోజులుగా ఆయన పర్యటనపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే బుధవారం మధ్యాహ్నం ఆయన పర్యటనకు వచ్చే అవకాశం ఉందని అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో సైతం హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేయడంతోపాటు బాంబు నిర్వీర్య బృందాలు తనిఖీలు చేశాయి. మధ్యాహ్నం వరకు పోలీసు అధికారులు ఆయన పర్యటన గురించి ఏమైనా సమాచారం వస్తుందా? అని ఆసక్తిగా ఎదురు చూశారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. కాని ఆయన రావడం లేదని సమాచారం వచ్చింది. ఒకటి, రెండు రోజుల్లో డీజీపీ జిల్లాలో పర్యటించే అవకాశం ఉంది.

విత్తన కంపెనీలో వ్యవసాయ అధికారుల సోదాలు

● డీలర్ల నుంచి తిరిగి వచ్చిన విత్తనాలు స్వాధీనం

● రూ.16.93 లక్షల విలువ చేసే సంచులు జప్తు

ఇటిక్యాల, న్యూస్‌టుడే : ఇటిక్యాల మండలం వేముల శివారులోని విత్తన కంపెనీలో వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం గద్వాలలో పెద్దఎత్తున పత్తి విత్తనాలు పట్టుపడటంతో జిల్లా వ్యవసాయ అధికారి (డీఏవో) గోవింద్‌నాయక్, ఏడీఏ ఖాద్రీ బుధవారం ఇమేజ్ క్రాప్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో తనిఖీ చేశారు. డీలర్ల నుంచి కంపెనీకి తిరిగి పంపిన 2104 (450 గ్రాములు) సంచులు అనుమతి లేకుండా నిల్వ చేసినట్లు గుర్తించి సీజ్ చేసినట్లు డీఏవో తెలిపారు. వీటి విలువ సుమారు రూ.16.93 లక్షలు ఉంటుందని వ్యవసాయ అధికారులు వివరించారు. దీంతో పాటు 1731 కిలోల విత్తన పత్తి, దూది గింజలు, 118 కిలోల ప్రాసెసింగ్ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీలర్ల నుంచి తిరిగివచ్చిన విత్తనాలను కంపెనీ ఆవరణలో భద్రపర్చినందుకు కంపెనీ ప్రతినిధులపై 6 ఏ సెక్షన్ కింద కేసులు నమోదు చేయనున్నట్లు డీఏవో స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు జగదీశ్ ,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



విత్తనాల సంచులను పరిశీలిస్తున్న అధికారులు

కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నం

చికిత్స పొందుతూ మహిళ మృతి

నారాయణపేట (గ్రామీణం) : కుటుంబ కలహాలతో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. హెడ్‌కానిస్టేబుల్ ఆంజనేయులు కథనం మేరకు.. పేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భగవంతు, అంజమ్మ అలియాస్ అనిత (30)తో పదిహేనేళ్ల కిందట పెళ్లి జరిగింది. వీరికి ఇద్దరు సంతానం ఉన్నారు. కొన్నాళ్లపాటు దాంపత్య జీవితం బాగానే కొనసాగింది. అయిదేళ్ల నుంచి భర్త గ్రామానికి చెందిన మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని తరచూ ఇంట్లో గొడవలు జరుగుతుండేవి. అత్తింటివారు అల్లుడితో మాట్లాడి నచ్చజెప్పారు. అయినప్పటికీ అల్లుడి వ్యవహారం అలాగే ఉండటంతో గొడవలు తారస్థాయికి చేరాయి. దీంతో జీవితంపై విరక్తి చెందిన భార్య అనిత మంగళవారంపురుగు మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబికులు పేట ఆస్పత్రికి .. అక్కడి నుంచి జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బాధితురాలు బుధవారం మృతిచెందింది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

What is critical temperature?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\ nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2}\ nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{\pi M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of CO_2 = 30.98°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A. \frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

Z = 1. $\quad Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume, T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\ H_2O_2 \rightarrow 2\ H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O_2}$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

$2x + 7(-2) = -2$

$\therefore x = 6$

b) $Ca\underline{O_2}$

$+2 + 2x = 0$

$\therefore x = -1$

(c) $\underline{O}F_2$

$x + 2(-1) = 0$

$x = +2$

d) $K_2\underline{Mn}O_4$

$2(+1) + x + 4(-2) = 0$

$\therefore x = +6$

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2N_2$

$N_1 = \frac{V_2N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

$= 0.5$ N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: Intensive property: The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of $\Delta G°$?

A: $\Delta G° = -2.303\ RTlog\ K_c$

$= -2.303 \times 8.314 \times 300 \times \log 10$

$= -2.303 \times 8.314 \times 300 \times 1 = -5.744$ K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: Entropy: The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atom pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\ CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\ H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

$= [3 \times (-393) + 81] - [9.7 + 3(-110)]$

$= -778$ K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2(g) + 3\ H_2(g) \rightleftharpoons 2\ NH_3(g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3(s) \rightleftharpoons CaO(s) + CO_2(g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{37.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log $[H^+]$

pH = $-\log[5 \times 10^{-2}] = -[\log 5 + \log 10^{-2}]$

$= -[0.6990 - 2] = 1.3010$

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}(10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

pOH = $-\log[OH^-] = -\log[1.1 \times 10^{-7}] = 6.96$

$\therefore$ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

pOH = $-\log[OH^-] = -\log[10^{-1}] = -(-1) = 1$

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration pH = –log $[H^+]$

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its P^{k_b} is 4.8

A: $pOH = p^{k_b} + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

$\therefore$ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic A*l*Cl_3, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: Acidic: $CuSO_4$ & A*l*Cl_3

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.



ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

జనరల్ స్టడీస్

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

- ✦ భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.
- ✦ 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.
- ✦ సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరపున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

- ✦ సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్టవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.
- ✦ డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.
- ✦ నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

> *అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.*

- ✦ సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.
- ✦ 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

- ✦ అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.
- ✦ ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.
- ✦ వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.
- ✦ ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్‌లాపిన్ అభిప్రాయపడ్డారు.

> *ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.*

- ✦ డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

- ✦ 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.
- ✦ మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్



నినాదాలకే పరిమితం కావొద్దు.. ఆచరించాలి

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో మంత్రి జూపల్లి

కొల్లాపూరు, న్యూస్‌టుడే : నినాదాలకే పరిమితం కాకుండా మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని జీవన గమనంలో ఆచరించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బహిష్కరణకు గురైన జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలే 150 ఏళ్ల కిందటనే చదువుచెప్పి ప్రజలను చైతన్య పరిచారన్నారు. బుధవారం కొల్లాపూర్‌లోని కేఎల్‌ఐ అతిథి గృహం ఆవరణలో తెరాస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో మంత్రి పాల్గొన్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పార్టీనేత పసుపుల నర్సింహా పూలే దంపతుల సేవాభావాన్ని వివరించారు. తర్వాత మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడారు. ప్రతి ఒక్కరు చదువు విలువ తెలుసుకోవాలన్నారు. రాత్రి పొద్దు పోయేవరకు మెలకువగా ఉండి ఉదయం ఆలస్యంగా లేవడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రతి రోజు ఒకగంట సేపు మహనీయుల జీవితాల గురించి చదివి వారిని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఎదగాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కృష్ణయ్య, డీఆర్‌డీవో సుధాకర్, జేవీ రామారావు, మార్కెట్ వైస్ ఛైర్మన్ ఎక్బాల్, ఈజీఎంఎం రాష్ట్ర డైరెక్టర్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో మంత్రి జూపల్లి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ – సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే.. పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే.. పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 క్రాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ. 2:00, రా. 7:00)
- ★ సుఖజీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ. 11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాటినీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడె వీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్గై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఘూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బరానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

ఉదయం: 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

ఉదయం: 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, మధ్యాహ్నం:12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, సాయంత్రం: 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ రాత్రి: 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. రబీ పంటల్లో నీటి యాజమాన్యం- పంటల పెరుగుదల, దిగుబడి, నాణ్యతలపై ప్రభావం చూపుతుందని వ్యవసాయాధికారి రవీందర్ తెలిపారు.

వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీని వల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో



సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జల్లు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.

★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.

★ పొద్దుతిరుగుడు పువ్వులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.

★ నువ్వు పంటకు పూత, కాయ పెరుగుదల, గింజకట్టు దశల్లో తడులు తప్పక ఇవ్వాలి.

★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

★ కుసుమ పంటకు తేమ ఉన్న బలమైన నేలల్లో సకాలంలో వేసిన పంటకు నీరు ఇవ్వాల్సిన అవసరం లేదు. తేలిక నేలలకు, ఆలస్యంగా విత్తిన పంటకు ఒకటి, రెండుసార్లు తడులు ఇవ్వాలి. పూత మొదలైన తరువాత నీరు పెట్టవద్దు.

– న్యూస్‌టుడే, జైనథ్ (ఆదిలాబాద్ వ్యవసాయం)

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాడి పశువులను విధిగా పాకల్లో ఉంచి పోషించడాన్ని ప్రతి రైతు కర్తవ్యంగా భావించాలి. వాతావరణ ప్రభావాల నుండి పశువులను కాపాడే పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్', పశువుల నుండి వెలువడే మూత్రం, పేడ వెళ్లడానికి కాలువలు నిర్మించాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి ప్రస్తుతం మార్కెట్లో లభించే రబ్బర్ మ్యాట్లను పరచడం మంచిది.

తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. నిర్ణీత కాల వ్యవధిలో సున్నం వేయించాలి. పశువుల మలమూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. ఒకే వరుస కానీ, రెండు వరుసలు కానీ పశువులను కట్టి మేపడం, పాలు పిండటం వల్ల పశువులు వాతావరణ తీవ్రతకు గురికావు. వ్యాధుల నివారణ కూడా సులభం అవుతుంది.

షెడ్‌లు కట్టే రైతులను ప్రోత్సహించేలా షెడ్‌లకు బీమా సౌకర్యం కల్పించేందుకు రైతులను ప్రోత్సహించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. దీనిద్వారా పశుగ్రాసాలకు సహజంగా ఎరువు లభిస్తుంది. ఒకటి, రెండు పశువులున్నా పాక నిర్మాణం చేపట్టాలి. అగ్ని ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు కల్పించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

– మధుసూదనరావు, విజయ డెయిరీ, ఆదిలాబాద్

ప్రాంతీయ, రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవాలి

ఈసీసీ కప్ వంటి టోర్నీలు నిర్వహించి యువతకు ప్రోత్సాహం అందించడం అభినందనీయమని ఎస్పీ డా. అనురాధ అన్నారు. బుధవారం ఎండీసీఏ మైదానంలో విజేత జట్లకు ట్రోఫీలు బహూకరించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటాలన్నారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వరంగల్ ప్రాంతీయ, రాష్ట్రస్థాయి టోర్నీల్లోనూ మహబూబ్‌నగర్ జట్టు విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడితేనే గుర్తింపు వస్తుందని పోటీలు ఎప్పుడూ ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. న్యాయనిర్ణేతల నిర్ణయానికి కట్టుబడి నడుచుకోవాలని సూచించారు.

ఈసీసీ కప్ ఛాంపియన్లు

ఆదర్శ, చైతన్య జట్లు

- రన్నర్స్‌గా ఎస్వీడీసీ, ప్రతిభ కళాశాలలు
- ముగిసిన ఈనాడు-ఛాంపియన్ కప్ -2017 టోర్నీ

- 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి విజేత జట్లు ఈ నెల 8 నుంచి వరంగల్‌లో నిర్వహించే ప్రాంతీయ స్థాయి టోర్నీలో పాల్గొనాల్సి ఉంటుందని వివరించారు. వారికి కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఏజీఎం గోపాల్‌రెడ్డి, సుధాకర్ పైపుల ప్రాంతీయ సేల్స్ మేనేజరు లక్ష్మారెడ్డి, ఫాల్కన్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ పాండురంగారెడ్డి, క్రికెట్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ విభాగం తుదిపోరులో తలపడుతున్న ఆదర్శ డిగ్రీ కళాశాల, ఎస్వీడీసీ కళాశాల జట్లు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : నారాయణ విద్యాసంస్థల సహకారంతో నిర్వహించిన స్ప్రైట్ 'ఈసీసీ కప్-2017' జిల్లా ఛాంపియన్లుగా సీనియర్స్ విభాగంలో ఆదర్శ డిగ్రీ కళాశాల (మహబూబ్‌నగర్) జట్టు, జూనియర్స్‌లో చైతన్య జూనియర్ కళాశాల (మహబూబ్‌నగర్) జట్లు అవతరించాయి. సీనియర్స్ విభాగంలో రన్నర్స్‌గా స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల (మహబూబ్‌నగర్), జూనియర్స్‌లో ప్రతిభ జూనియర్ కళాశాల (మహబూబ్‌నగర్) జట్లు నిలిచాయి. మహబూబ్‌నగర్ ఎండీసీఏ మైదానంలో బుధవారం నిర్వహించిన ఫైనల్స్‌లో గెలుపొందిన జట్లకు జిల్లా ఎస్పీ డా. అనురాధ జ్ఞాపికలు బహూకరించారు.

గత పక్షం రోజులుగా ఎండీసీఏ మైదానంలో ఈసీసీ కప్- 2017 జిల్లా స్థాయి టోర్నీ నిర్వహించారు. ఇందులో ఉమ్మడి జిల్లాల నుంచి 73 జట్లు పాల్గొన్నాయి. సీనియర్స్ విభాగంలో 33 జట్లు, జూనియర్స్‌లో 40 జట్లు తలపడ్డాయి. జిల్లా విజేత జట్లు ఈ నెల 8 నుంచి వరంగల్‌లో నిర్వహించే ప్రాంతీయ స్థాయి టోర్నీలో పాల్గొననున్నాయి.

సీనియర్స్ ఛాంపియన్ ఆదర్శ కళాశాల : ఈసీసీ కప్ ఫైనల్‌లో ఆదర్శ డిగ్రీ కళాశాల (మహబూబ్‌నగర్) జట్టు స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల (మహబూబ్‌నగర్)పై 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకొంది. గత ఏడాది ఛాంపియన్ ఎస్వీడీసీపై సునాయాసంగా నెగ్గి టైటిల్ కైవసం చేసుకొంది. మొదట బ్యాటింగ్‌కు దిగిన ఎస్వీడీసీ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 55/5 పరుగులు చేసింది. శ్రీరాం 16, శ్రీకాంత్ 9, హరీశ్ 9 పరుగులు చేశారు. భానుచందర్ 2, రాకేశ్‌యాదవ్ 1 వికెట్ తీశారు. అనంతరం ఆదర్శ జట్టు 8.3 ఓవర్లలో 56/1 పరుగులు చేసి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించి విజేతగా అవతరించింది. రాకేశ్‌యాదవ్ 29, అర్జున్ 22 పరుగులు చేశారు. హరీశ్ 1 వికెట్ తీశాడు. 29 పరుగులు, 1 వికెట్ తీసిన రాకేశ్‌యాదవ్‌కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ దక్కింది.

జూనియర్స్ విజేత చైతన్య : చైతన్య జూనియర్ కళాశాల (మహబూబ్‌నగర్) జట్టు ప్రతిభ జూనియర్ కళాశాల (మహబూబ్‌నగర్)పై కేవలం ఒక పరుగు తేడాతో నెగ్గి రెండోసారి ఈసీసీ కప్ విజేత టైటిల్ నిలబెట్టుకొంది. మొదట బ్యాటింగ్ చేసిన చైతన్య జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 69/9 పరుగులు చేసింది. హర్షవర్ధన్ 20, సాయికుమార్ 9 పరుగులు చేశారు. నితీశ్ 3, ఆదిల్ 2, విన్సెంట్, సునీల్‌రెడ్డి చెరో వికెట్ తీశారు. అనంతరం ప్రతిభ జట్టు ఆఖరి బంతి వరకు పోరాటం చేసినా లక్ష్యానికి ఒక పరుగు చేరువలో బోల్తా కొట్టింది. 10 ఓవర్లలో ప్రతిభ 68/1 పరుగులు చేసింది. సునీల్‌రెడ్డి 39, అహద్ 25 పరుగులు చేశారు. ధ్యాన్‌చంద్ 1 వికెట్ తీశాడు. ఓడిన జట్టు ప్రతిభ నుంచి 39 పరుగులు 1 వికెట్ తీసిన సునీల్‌రెడ్డికి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ వరించింది.



గెలిచిన ఆనందంలో ఆదర్శ డిగ్రీ కళాశాల క్రీడాకారులు



చైతన్య జూనియర్ కళాశాల క్రీడాకారుల విజయోత్సవం



టోర్నీ అంపైర్, పీఈటీల బృందం

- **టోర్నీ విజయానికి వీరు సైతం.. :** ఈసీసీ కప్ టోర్నీ విజయానికి పలువురు తమవంతు సేవలను అందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు అబ్దుల్లా, రాంచందర్‌తోపాటు అంపైర్లు, స్కోరర్లుగా మాజిద్‌అలి, అబ్దుల్‌రహీం, ఫెరోజ్ బాబా, ఫాహద్, రాషద్‌ఖాన్ వ్యవహరించారు. ఎస్వీఎస్ వైద్యకళాశాల, ఆస్పత్రి వారు పక్షం రోజులపాటు మైదానంలో అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచారు.



క్రీడాకారులను ఉత్సాహపరుస్తున్న విద్యార్థినులు..



ఎస్పీ అనురాధ చేతులమీదుగా కప్ అందుకుంటున్న సీనియర్ విభాగం రన్నర్ స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల జట్టు





సీనియర్, జూనియర్ విభాగాల్లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకుంటున్న రాకేశ్‌యాదవ్.. సునీల్‌రెడ్డి.. క్రీడాకారులకు సేవలందించిన ఎస్వీఎస్ వైద్యశాల సిబ్బంది



జూనియర్ విభాగం రన్నర్స్ కప్‌ను అందుకుంటున్న ప్రతిభ జూనియర్ కళాశాల జట్టు, చిత్రంలో నారాయణ విద్యాసంస్థల ఏజీఎం గోపాల్‌రెడ్డి, సుధాకర్ పైపుల ప్రాంతీయ సేల్స్ మేనేజరు లక్ష్మారెడ్డి, ఫాల్కన్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ పాండురంగారెడ్డి, తదితరులు ←

నేటి నుంచి కంటి వైద్య శిబిరాలు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ఈ నెల 4వ తేదీ నుంచి మహబూబ్‌నగర్ రాంరెడ్డి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి పరిపాలన అధికారి విజయ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తేదీన కోస్గి, 5న శాంతినగర్, 8న ఆత్మకూర్, 9న మక్తల్, 17న నాగర్‌కర్నూల్, 18న మద్దూర్, 19న మహబూబ్‌నగర్, 23న గద్వాల, 24న కల్వకుర్తి, 24న ఆత్మకూర్, 25న అయిజ, 29న అచ్చంపేట, 30న పెబ్బేరులలో శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు వీటిని వినియోగించుకోవాలని కోరారు.

బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్తు సిబ్బంది, ఉద్యోగులు జడ్పీ సీఈవోను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం సమర్పించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఈవో డి.కొమరయ్య మాట్లాడుతూ ఉద్యోగులు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి మంచి ఉద్యోగులుగా గుర్తింపు సాధించాలన్నారు. కొత్త సంవత్సరంలో సమయపాలన పాటించి విధులకు సక్రమంగా హాజరై కేటాయించిన బాధ్యతలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పీఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షుడు షబ్బీర్‌అహ్మద్, సూపరింటెండెంట్‌లు శ్రీహరి, బాల్‌రెడ్డి, ఎం.కరుణశ్రీ, కె.కరుణశ్రీ, వేదవతి, ఉద్యోగులు జిలాని, శ్రీనివాస్‌రెడ్డి, ఇక్బాల్, హరీశ్‌రెడ్డి వంశీ, రవిచంద్రారెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



సీఈవోతో జడ్పీ ఉద్యోగులు





నేటి చిత్రం

వరండా చదువుకు పదేళ్లు మొండిగోడలు ఇంకెన్నాళ్లు!

పది సంవత్సరాలకుపైగా ఆ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు వరండా చదువులకే పరిమితమయ్యారు. విద్యాశాఖ అదనపు గదులకు అరకొర నిధులు మంజూరు చేయడంతో పది సంవత్సరాల కిందట భవన నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. ప్రస్తుతం ఆ పాఠశాలలో 45 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కేవలం రెండు గదులు మాత్రమే ఉన్నాయి. ఒకటి, రెండు తరగతుల చిన్నారులను పది సంవత్సరాలుగా ఇలా వరండాలో కూర్చోబెట్టి చదివిస్తున్నారని కోయిల్‌కొండ మండలం పెర్కివీడు గ్రామస్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అదనపు గదులను పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

– ఈనాడు, మహబూబ్‌నగర్

మాదిగ వృత్తిదారులకు రూ.2వేల పింఛన్ ఇవ్వాలి



మాట్లాడుతున్న మల్లెపోగు శ్రీనివాస్

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : డప్పు కొట్టే.. చెప్పు కుట్టే మాదిగ వృత్తిదారులకు రూ.2 వేల ఫించన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెపోగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల వేళ మాదిగలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో నిర్లక్ష్యం చాటుతున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. జిల్లా అధ్యక్షుడు జంబులయ్య మాట్లాడుతూ మాదిగలందరు సంఘటితమై హక్కుల సాధనకు కలిసి సాగాలని పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు జె.వెంకటయ్య, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాలె నరేందర్, జిల్లా అధికార ప్రతినిధి కాలె రమేశ్, ఉపాధ్యక్షుడు పి.యాదయ్య, చిన్నయ్య, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

జేసీగా కృష్ణ ఆదిత్య బాధ్యతల స్వీకరణ



కలెక్టరేట్, న్యూస్‌టుడే : నారాయణపేట ఉప కలెక్టర్ కృష్ణఆదిత్య జిల్లా సంయుక్త కలెక్టర్‌గా బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు బాధ్యతలు చేపట్టారు. జిల్లా సంయుక్త కలెక్టర్ శివకుమార్‌నాయుడు మంగళవారం సాయంత్రం రాష్ట్ర ప్రణాళిక బోర్డు కార్యదర్శిగా బదిలీపై వెళ్లారు. ఈ నేపథ్యంలో కృష్ణ ఆదిత్యకు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆయన జేసీగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు, రెవెన్యూ అధికారులు కృష్ణ ఆదిత్యకు అభినందనలు తెలిపారు.

● నల్గొండకు చెందిన కృష్ణ ఆదిత్య 2014 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందినవారు. ఈయన తల్లిదండ్రులు విశ్రాంత అధ్యాపకులు. శిక్షణ ఐఏఎస్‌గా మెదక్ జిల్లాలో పనిచేశారు. 2016 డిసెంబరు 2న స్వతంత్ర హోదా కలిగిన ఉప కలెక్టర్‌గా నారాయణపేటకు మొదటి పోస్టింగ్ ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అప్పట్నుంచి ఆయన జిల్లాలోని నారాయణపేట ఉప కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

రానున్నవి మంచి రోజులు : తెదేపా

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : రాబోయే రోజులు తెదేపాకు అనుకూలంగా ఉంటాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు ఎం.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం కొత్తగంజి శివాలయం వద్ద తెలుగుయువత జిల్లా నాయకుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నీతి నిజాయితీ గల పాలన కేవలం తెదేపాతోనే సాధ్యమన్నారు. విద్యార్థులను, యువతను ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఉద్యోగాలు లేక యువత ఉద్యోగాల అన్వేషణలో ఉన్నారని, ప్రభుత్వం ఉద్యోగాల పేరిట, డీఎస్సీ పేరుతో కాలయాపన చేస్తూ వారి జీవితాలతో ఆటలాడుకుంటోందన్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎన్పీ వెంకటేశ్ మాట్లాడుతూ స్థానికేతర నాయకులతో పాలన కుంటుపడిందన్నారు. ఈ సందర్భంగా తెలుగు యువత జిల్లా కాలమానిని ఆవిష్కరించారు. నాయకులు దర్పలి హరికృష్ణ, షౌకత్‌అలి, సూర్యనారాయణ, యాదయ్య, రాజేశ్, సంతోష్, బోయశ్రీను, నర్సింహులు, కేశవులు, పవన్, దీపక్, శ్రీకాంత్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎం.చంద్రశేఖర్

విశ్రాంత ఉద్యోగికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం

హైదరాబాద్, న్యూస్‌టుడే : విద్యుత్తుశాఖ విశ్రాంత ఉద్యోగికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం కల్పించారు. ఈ మేరకు లాలాపేటలోని సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వాహకులు సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన దాసరి రాజావరప్రసాద్ విద్యుత్తుశాఖలో లైన్‌మెన్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేశారు. సీఎం కేసీఆర్ పుట్టిన రోజు, నెల, సంవత్సరం (17.02.1954)ను తెలియజేసే విధంగా సంఖ్యలు ఉన్న నోట్లను సేకరించారు. ఇలా రూపాయి నోటు నుంచి రూ.వంద నోటు వరకు సీఎం పుట్టిన తేదీ సమాచారం తెలిపే కరెన్సీని భద్రపరిచినందుకు ఆయన పేరును తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం కల్పిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు డా.చింతపట్ల వెంకటాచారి తెలిపారు. ఈ మేరకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. దీంతో పాటు 19 దేశాలకు చెందిన కరెన్సీ, చరిత్రకు చెందిన పురాతన పుస్తకాలను సైతం భద్రపర్చినట్లు వివరించారు. సంస్థ ఆధ్యాత్మిక విభాగం ఇన్‌ఛార్జి మోహన్‌రావు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న వెంకటాచారి

మేము కోరుకుంటోంది సమానత్వం

మహనీయుల సదస్సులో ప్రజా యుద్ధనౌక గద్దర్



మాట్లాడుతున్న గద్దర్, వేదికపై ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



కార్యక్రమానికి హాజరైన విద్యార్థినులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : సమాజంలో అగ్రవర్ణాలను అణగదొక్కి రాజ్యాధికారం కావాలని కోరుకోవడం లేదని.. సమానత్వం కావాలని మాత్రమే తాము కోరుకుంటున్నామని ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్నారు. బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఐకాస, బీఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, జీవీఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహనీయుల సదస్సులో ఆయన మాట్లాడారు. ఆట పాటలు.. ప్రదర్శనలతో అర్థవంతంగా ప్రసంగం చేశారు. అంబేడ్కర్, పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత తరం ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుతం వారు చూపించిన మార్గంలో విద్యార్థులు వెళ్తున్నారని, రానున్న రోజుల్లో సమానత్వం సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి మహనీయుల చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. అగ్రవర్ణాలకు తాము వ్యతిరేకం కాదని, సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి గౌరవం ఇవ్వడం నేర్చుకోవాలని సూచించారు.

మళ్లీ ఎప్పుడొస్తానో.. : తుపాకి పట్టి అడవిలోకి వెళ్లాను.. ఇంకా శరీరంలో తూటాలు ఉన్నాయి.. 70 సంవత్సరాల వయసు పూర్తి అయింది.. గొంతు బొంగురు పోయింది.. ఆరోగ్యం సహకరించడం లేదు.. మళ్లీ ఎప్పుడోస్తానో అని ప్రసంగం ప్రారంభించిన గద్దర్ చివరకు ఇదే వ్యాఖ్యలతో ప్రసంగం ముగించారు. ఆట పాటలతో హోరెత్తించిన గద్దర్ నోట ఇలాంటి మాటలు రావడంతో ఒక్కసారిగా మైదానంలో నిశ్శబ్దం ఆవహించింది.

● వృత్తులను బట్టి గతంలో ప్రజలు విడిపోతే వారికి కులాలు అంటగట్టారని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వచ్చినా వాటిని పెంచి పోషిస్తున్నాయే తప్ప రూపుమాపేందుకు ప్రయత్నించడం లేదన్నారు. మార్పు కోసం పూలే దంపతులు ప్రయత్నించారని, వారిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో కులం, మతం లేకుండా అందరూ సమానంగా జీవించేందుకు ప్రయత్నించాలని కోరారు. శాతవాహన విశ్వవిద్యాలయ పీజీ కళాశాల ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యను సమాజ మార్పు కోసం ఉపయోగించాలని కోరారు. పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య రాజారత్నం మాట్లాడుతూ.. విద్యార్థులు పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని చదువు సాగించాలని కోరారు. విశ్వవిద్యాలయంలో కల్పిస్తున్న వసతులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని చదువుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీయూ రిజిస్ట్రార్ ఆచార్య పాండురంగారెడ్డి, ఆచార్యులు డా.మనోజ, డా.గిరిజమంగతాయారు, డా.మధుసూదన్‌రెడ్డి, తెరాస రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్‌ఇసాక్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజేశ్వర్, తెరాస నాయకులు బెక్కం జనార్ధన్, బీసీ నాయకులు కొదండపాణి, మాణిక్యం, విద్యార్థి నాయకులు ప్రకాష్, పృథ్వీరాజ్, రాము, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలు చేసుకోవద్దు

విద్యార్థులు ఉద్యోగాలు రాలేదని.. సరిగ్గా మార్కులు రాలేదని ఆత్మహత్య చేసుకోవద్దని గద్దర్ కోరారు. ఉద్యోగం లేకపోయినా.. చదువు లేకపోయినా కూలీ పనులు చేసి శ్రమించి జీవించేందుకు అవకాశం ఉందని అన్నారు. ఉద్యోగం ఒక్కటే మనిషికి ఆధారం కాదని కూలీ పని చేసి కూడ చాలా కుటుంబాలు అనందంగా ఉంటున్నాయని చెప్పారు. చేసే పని మీద గౌరవం, కష్టపడి పని చేసే తత్త్వం ఉంటే రాణించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఆత్మహత్యలతో ఏమీ సాధించలేరని శ్రమిస్తే విజయాలు సాధించేందుకు అవకాశం ఉందని చెప్పారు.

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి : కలెక్టర్

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణాల్లో వేంగం పెంచాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణంపై జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ బుధవారం సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, ఆర్డీవో వి.లక్ష్మీనారాయణతో కలిసి ఆయన రెవెన్యూ, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, రోడ్లు భవనాలశాఖ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన వాటికి సంబంధించి ఈ నెలాఖరు నాటికి లాటరీ తీసే విధంగా చూడాలన్నారు. సమావేశంలో మహబూబ్‌నగర్ అర్బన్ మండల తహశీల్దారు ఎంవీ.ప్రభాకర్‌రావు, పంచాయతీరాజ్ ఎస్ఈ రఘు, హౌసింగ్ పీడీ ఎంవీ.రమణారావు, ఆర్అండ్‌బీ చిన్నపుల్లాదాస్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.



రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణాలపై సమీక్షిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

పనులు వేగంగా పూర్తి చేయాలి

కలెక్టరేట్ : మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వాటి పురోగతితోపాటు సమస్యల సాధనపై జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్‌ను మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ కలిశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన కలెక్టర్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కమ్యూనిటీ భవనాలు, శ్మశానవాటికలకు ప్రహారీలకు నిధులు కేటాయించిందన్నారు. ఈ పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

జడ్చర్ల

11 నుంచి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

జడ్చర్ల పట్టణం : స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా వాలీబాల్ సంఘం సహకారంతో రాజాపూర్ మండలం కల్లేపల్లి పంచాయతీ పలుగుమీదితండాలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానందుడి జయంతిని పురస్కరించుకుని ఈనెల 11, 12 తేదీల్లో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు విద్యాధర్, కన్నా, హన్మంత్తు, శంకర్ తెలిపారు. ఈనెల 5లోగా జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

అగ్నిమాపక కేంద్రానికి స్థలం కావాలని వినతి

జడ్చర్ల గ్రామీణం : జడ్చర్లకు మంజూరయిన అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసేందుకు జాతీయ రహదారి సమీపంలో స్థలం కేటాయించాలని జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసులు మంత్రి లక్ష్మారెడ్డిని కోరారు. బుధవారం అగ్నిమాపక శాఖ అధికారులు మంత్రిని కలిసి చర్చించారు. ఇంతకు ముందు బాదేపల్లి పత్తి మార్కెట్‌లో ఏర్పాటు చేయాలని స్థలాన్ని పరిశీలించారు. కానీ పట్టణానికి 7 కి.మీ. దూరమవుతుందని వద్దన్నారు. జడ్చర్ల వద్ద పరిశ్రమలు, జిన్నింగ్ మిల్లులు ఉన్నందున జడ్చర్ల పైవంతెనకు సమీపంలో స్థలం పరిశీలించాలని కోరారు. అనుకూలమైన స్థలాన్ని చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ప్రపంచం చూపు తెలంగాణ వైపు

రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి



జడ్చర్ల : సావిత్రీబాయి పూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

మిడ్జిల్ : పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేకర్‌రావు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయని మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం అయ్యవారిపల్లి, వెలుగొమ్ముల గ్రామాల్లో జరిగిన తెరాస కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. అభివృద్ధిని ప్రతిపక్షాలు జీర్ణించకోలేక పోతున్నాయని దుయ్యబట్టారు. వెలుగొమ్ముల-కొత్తూరు, అయ్యవారిపల్లి-రెడ్డిగూడ రహదారులను తారురోడ్లుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కల్వకుర్తి ఎత్తిపోతల కాల్వలపై వంతెనల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీపీ దీద, జడ్పీటీసీ సభ్యురాలు హైమావతి, తెరాస మండల అధ్యక్షుడు గిరినాయక్ పాల్గొన్నారు.

తెరాసలో చేరిక : అయ్యవారిపల్లి, వెలుగొమ్ముల గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో తెరాసలో చేరారు. తెదేపా మండల నేత నర్సింహారెడ్డి, పలువురు నాయకులు చేరగా మంత్రి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు.

ఆలయం అభివృద్ధికి కృషిచేస్తా

మిడ్జిల్ : వెలుగొమ్ముల ఆలయ అభివృద్ధికి రూ. 50 లక్షలు మంజూరు చేయిస్తానని వైద్యఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. వెలుగొమ్ముల శ్రీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చిన మంత్రికి అర్చకులు, పాలకమండలి సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్థులు సన్మానం చేశారు. మంత్రి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

పాఠశాలలో సమస్యలపై వినతి : నిధులు కేటాయించి పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలని అయ్యవారిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మంత్రి లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందించారు. పాఠశాలకు ప్రహరీ, అదనపు గదులు, ఉపాధ్యాయ ఖాళీల భర్తీ చేపట్టాలని, వినతి పత్రం అందచేయగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

అభివృద్ధిని చూసే వలసలు

రాజాపూర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే కాంగ్రెస్, తెదేపా, భాజపా నాయకులు, కార్యకర్తలు తెరాసలోకి చేరుతున్నారని మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కుచ్చర్‌కల్‌లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఎస్సీ, ముదిరాజ్ భవనాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అంతకు ముందు కుచ్చర్‌కల్, ఖానాపూర్, గౌతాపూర్ గ్రామాల కాంగ్రెస్, తెదేపా, భాజపా నాయకులు తెరాసలో చేరారు. రాజాపూర్ వద్ద ఉన్న రైల్వేస్టేషన్‌ను తరలించవద్దని మంత్రికి భాజపా, యువజన సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. పీఆర్టీయూ, విశ్వకర్మ సంఘాల కాలమానిని మంత్రి ఆవిష్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ భాగ్యమ్మ, వైస్ ఎంపీపీ లింగునాయక్, డీఈవో సోమిరెడ్డి, సర్పంచి యాదగిరి, ఎంపీటీసీ సభ్యురాలు సుగుణ, నాయకులు వాల్యానాయక్, శ్రీశైలం యాదవ్, రమేష్‌రెడ్డి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల గ్రామీణం : ఆల్వాన్‌పల్లి సమీపంలోని పరుసవేదీశ్వర స్వామి ఆలయం వద్ద మంత్రి రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని పర్యటక కేంద్రంగా అభివద్ధి చేస్తామన్నారు. తెరాస జిల్లా అధ్యక్షుడు బి.శివకుమార్, అంజమ్మ, శంకర్,వెంకటేశ్, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు బాదేపల్లి మార్కెట్‌లో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా మంత్రి ఆమెకు నివాళి అరిపించారు. జాతీయ రహదారిపై ప్రభుత్వ అతిథిగృహం వద్ద మూసివేసిన రోడ్డును తెరిపించాలన్న డిమాండుపై మంత్రి పరిశీలన చేశారు.



రాజాపూర్ : సర్పంచి చంద్రయ్యకు కండువావేసి తెరాసలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

ఆలయ నిర్వహణ పరిశీలన



గంగాపూర్ ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించిన కృష్ణ

బాదేపల్లి, న్యూస్‌టుడే : గంగాపురంలోని ఎల్లమ్మ దేవాలయాన్ని బుధవారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కృష్ణ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ దూపదీప నైవేద్యం పథకానికి గంగాపూరు ఎల్లమ్మ ఆలయం నుంచి దరఖాస్తు రావటంతో పరిశీలించడానికి వచ్చామన్నారు. ఆలయం నిర్వహణ, భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఉత్సవాల నిర్వహణ వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయాన్ని చేరుకుని సంక్రాంతి తర్వాత జరగనున్న జాతర ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

బాదేపల్లి, న్యూస్‌టుడే : మద్యం మత్తులో ఉన్న వ్యక్తి మరో వ్యక్తిపై దాడి చేసిన సంఘటన ఉదండాపూర్‌లో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. ఉదండాపూర్‌కి చెందిన యాదయ్య జడ్చర్లలో మద్యం తాగి మిగతా కొంత తన ఇంటికి తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో అడ్డం వచ్చిన పట్నం శ్రీనును తలపై బీరు సీసాతో మోదడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మీనర్సింహులు తెలిపారు.

దుందుభీ వాగు పరిశీలన

మిడ్జిల్ : కొత్తూర్ శివారులో దుందుభీ వాగు పరిసరాలను ఆర్డీవో లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఇటీవల ఇసుక తీత అనుమతులు వద్దని రైతులు అడ్డుకున్న నేపథ్యంలో బుధవారం స్థానిక అధికారులతో కలిసి ఆయన వాగును సందర్శించారు. స్థానిక రైతులు ఇసుక అనుమతులు ఇస్తే చుట్టూ ఉన్న బోరుబావులు ఎండిపోతాయని తెలిపారు. స్పందించిన ఆర్డీవో పరిసరాలలో ఉన్న బోరుబావులను పరిశీలించి అన్నదాతల కోరిక మేరకు ఇసుకతీత అనుమతులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గనుల శాఖ ఏడీ ప్రవీణ్ రెడ్డి, తహశీల్దార్ పాండునాయక్, వీఆర్వో మల్లేష్ ఉన్నారు.



వాగు పరిసరాలను పరిశీలిస్తున్న ఆర్డీవో లక్ష్మీనారాయణ

వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా వెంకటేశ్ ఎన్నిక



జడ్చర్ల పట్టణం : జడ్చర్లలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో బుధవారం వాసవీ క్లబ్ సమావేశం నిర్వహించారు. క్లబ్ నూతన అధ్యక్షుడిగా కొండూరు వెంకటేశ్‌ను ఎన్నుకున్నారు. పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు, వైద్య శిబిరాలు, సామాజిక సేవ కార్యక్రమాలు చేపడతామని ఆయనన్నారు. రీజినల్ ఛైర్మన్ మెడిశెట్టి రామకృష్ణ, బాధ్యులు మనోహర్, ఆనంద్‌స్వామి, సత్యనారాయణశెట్టి, రాఘవేందర్, కండెకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార మహాగర్జనను జయప్రదం చేయాలి

జడ్చర్ల పట్టణం: సమస్యలు పరిష్కరించుకోవడానికి మత్స్యకారులంతా సంఘటితంగా పోరాటం చేయాలని తెలంగాణ మత్స్యకారుల సంఘం నాయకులు తెలుగు సత్తయ్య పేర్కొన్నారు. బుధవారం జడ్చర్లలో ఈనెల 5న చలో శంషాబాద్‌లో నిర్వహిస్తున్న మత్స్యకార మహాగర్జన గోడపత్రిక విడుదల చేశారు. నాయకులు పిట్టల మురళి, ఇంజినీర్ నర్సింహులు, శివకుమార్, శంకర్, రవి, శ్రీశైలం, ఆంజనేయులు పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ

నవాబ్‌పేట, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని బుధవారం డీఈవో సోమిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల దస్త్రాలు, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, భోజనాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ 10వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయించారని చెప్పారు. 10వ తరగతి ఫలితాల్లో 10 గ్రేడ్ పాయింట్లు సాధించిన కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు రూ. 50వేల నగదు అందజేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను నిర్వహించి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.

అడ్డుకున్న దళిత సంఘాలు : కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేయడానికి వచ్చిన డీఈవో సోమిరెడ్డిని బుధవారం మండల దళిత సంఘాల నాయకులు అడ్డుకున్నారు. ఎంఈవో అనంతప్ప సస్పెన్షన్‌ను వెంటనే తొలగించాలని డిమాండు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాను నివేదిక మాత్రమే అందించానని చెప్పారు. వారి ఉత్తర్వుల మేరకు అనంతప్పపై చర్యలు తీసుకున్నామన్నారు.

తెరాస సర్కారును సాగనంపాలి : మల్లురవి



కాంగ్రెస్ జెండాను ఆవిష్కరిస్తున్న మల్లురవి తదితరులు

మిడ్జిల్ : కుటుంబం చేతిలో నడుస్తున్న తెరాస ప్రభుత్వాన్ని సాగనంపే రోజులు దగ్గర పడ్డాయని పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. బుధవారం అయ్యవారిపల్లి, వెలుగొమ్ముల గ్రామాల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో పథకాల పేరుతో రూ. కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వాలు చేసిన అబివృధి పనులు, సంక్షేమ పథకాలను తమవి చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరగా కండువాలు వేసి స్వాగతించారు. వెలుగొమ్ముల గ్రామ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు సంపత్‌కుమార్, సాయిలు, శివప్రసాద్, నర్సింహులు, బాబా, శ్రీధర్, వెంకటయ్య, గౌస్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

కోడ్గల్(జడ్చర్ల గ్రామీణం), న్యూస్‌టుడే : బస్సు సౌకర్యం కల్పించి తమ సమస్యలు పరిష్కరించాలని కోడ్గల్ గ్రామస్థులు బుధవారం షాద్‌నగర్ డీఎంకు వినతిపత్రం అందచేశారు. కేశంపేట, తొమ్మిదిరేకుల మీదుగా కోడ్గల్, జడ్చర్ల వరకు బస్సులు నడవకపోవడంతో వందల మంది నిత్యం ఆటోల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని వినతిపత్రం వివరించారు. ఇందుకు బస్సును పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్, సుదాకర్‌రెడ్డి విన్నవించారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యమ్మ

బాలానగర్, న్యూస్‌టుడే : మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల్లో ప్రజలు ఆశించిన అభివృద్ధి సాధ్యపడుతుందని బాలానగర్ ఎంపీపీ భాగ్యమ్మ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, తహశీల్దార్లు రమాబాయి, నర్సింగ్‌రావు, అధికారులు పాల్గొన్నారు. ఉమ్మడి బాలానగర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు ఉన్న ప్రాంతాల్లో విద్యా వలంటీర్లను ఏర్పాటు చేశామని ఎంఈవో శ్రీనాథశర్మ తెలిపారు. శిథిల దశలో ఉన్న పాఠశాలలకు కొత్త భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వానికి అంచనాలతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. గౌతాపూర్ పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా మారిన హైటెన్షన్ విద్యుత్తు తీగలను మార్చాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందన రాలేదన్నారు. నియోజకవర్గంలో ఉపాధి హామీ నిధులు రూ. 5 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని పీఆర్ డీఈఈ రషీద్ తెలిపారు. ప్రతిపక్ష ఎంపీటీసీ సభ్యులు చేసిన ప్రతిపాదనలను అధికారులు తీసుకోవడం లేదని పెద్దాయపల్లి ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మయ్య ఆరోపించారు.

ఎంపీటీసీ సభ్యులు ప్రతిపాదనలను కలెక్టర్‌కు ఇవ్వాలని ఈఈ చెప్పడంతో సభలో కొంతసేపు గందరగోళం నెలకొంది. బాలానగర్, రాజాపూర్ మండలాలకు మిషన్ భగీరథ తాగునీటి ట్యాంకులు మంజూరు కాగా 47 నిర్మాణంలో ఉన్నాయని, మిగతా వాటికి ఒప్పందం కావాల్సి ఉందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివప్రసాద్ తెలిపారు. అమ్మపల్లి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం వద్ద ట్యాంకు నిర్మాణం కోసం గుంతలు తీసి నిర్మాణం పనులు చేపట్టకపోవడం ప్రమాదకరంగా మారిందని బాలానగర్ సర్పంచి శాంతినాయక్ అన్నారు. మిషన్ భగీరథ పైపులైన్ల ఏర్పాటుకు గ్రామాల్లో తీసిన గుంతలు, పగుల గొట్టిన సీసీరోడ్లకు తిరిగి మరమ్మతులు చేపట్టాలని తిరుమలగిరి సర్పంచి తిరుపతినాయక్ కోరారు. తిరుమలగిరి పంచాయతీలో రేషన్‌కార్డుల్లో పేర్లు తొలగించడంతో చాలామందికి సరకులు అందడం లేదని చెప్పారు. తహశీల్దారు రమాబాయి మాట్లాడుతూ గ్రామాల్లో నివాసం లేని వారి పేర్లను అధికారులు తొలగించారని, ఉండేవారికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తిర్మలాపూర్ పోస్టుమాస్టర్‌ను సస్పెండ్ చేశారని, తిర్మలాపూర్, దోండ్లపల్లి, ఖానాపూర్ గ్రామాల్లో పింఛన్లు అందడం లేదని సర్పంచి లింగమ్మ తెలిపారు.

జడ్చర్ల | పోలీస్‌స్టేషన్: 233333 | తహశీల్దార్: 9000101449 | ఎంపీడీవో: 9440903110 | విద్యుత్తు ఎ.ఈ.: 9440813473 | రైల్వే స్టేషన్: 232410 | మండల వైద్యాధికారి: 9440074919 | ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ: 9440902610 | అవినీతి నిరోధక శాఖ: 9440446143

జడ్చర్ల

పాత మండలంలోనే కొనసాగించాలి

మరికల్(నవాబ్‌పేట), న్యూస్‌టుడే : పాత మండలంలోనే కొనసాగించాలని విలీన గ్రామాల ప్రజలు చేస్తున్న ఆందోళన 17వ రోజుకు చేరింది. మరికల్‌లో అఖిలపక్ష నాయకులు, గ్రామస్థులు ప్రధాన రోడ్డుపై ఆందోళన నిర్వహించారు. తమ సమస్యను పరిష్కరించే వరకు ఆందోళనను విరమించేది లేదన్నారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పాండురంగయ్య, రామ్మోహన శర్మ, వెంకటయ్య, హర్షద్, నర్సింహులు, సంతు, కృష్ణాచారి, నరేందర్, మోనాజీ, సత్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి సావిత్రీబాయి పూలే



కావేరమ్మపేటలో సావిత్రీబాయి పూలే జయంతిలో సర్పంచి, యువకులు

జడ్చర్ల పట్టణం : జీవితాంతం మహిళాభ్యుదయం, సామాజిక సంస్కరణ కోసమే పనిచేసిన సావిత్రీబాయి పూలే అందరికీ ఆదర్శమూర్తని మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం జడ్చర్లలో ఎమ్మార్సీ భవనం ఆవరణలో పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నేతలు రాంమోహన్‌రావు, సత్యనారాయణ, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు జయప్రద, ఎంపీడీవో మున్ని, ఎంఈవో మంజులాదేవి, నేతలు ప్రతాప్‌రెడ్డి, రాములు, యాదయ్య పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రీబాయి

జడ్చర్ల పట్టణం : సావిత్రీబాయి పూలే చదువుల తల్లని పలువురు నేతలు పేర్కొన్నారు. బుధవారం జడ్చర్లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. టీమాస్ ఫోరం, కేవీపీఎస్, ఎమ్మార్పీఎస్, పలు సంఘాల ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎస్టీయూ, తెలంగాణ ఎమ్మార్పీఎస్, తపస్, యుటీఎఫ్, అంబేడ్కర్ యువజన సంఘం, కావేరమ్మ పేటలో ఫ్రెండ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. సర్పంచి బుక్కా వెంకటేశం, నాయకులు మాలిక్‌షాకీర్, బాలవర్ధన్, అశోక్, నిత్యానందం, రేణుక, లత, నందకిషోర్‌గౌడ్, నర్సింహ, గోపాల్, బాలకృష్ణ, కావలి రమేష్, జగన్, శ్రీను, ఈవో సురేందర్, యువజన సంఘం సభ్యులు శివకుమార్, కురుమూర్తి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మిడ్జిల్ : సావిత్రీబాయి పూలే జయంతిని మండల కేంద్రంతోపాటు వస్పుల, అయ్యవారిపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మిడ్జిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంబేడ్కర్ యువజన సంఘం, టీమాస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి సేవలను వివరించారు. టీమాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాములు, హెచ్ఎంలు అరుణాదేవి, సుధాకర్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు ప్రతాప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలానగర్ : మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే ఆశయాలను సాధించాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు వడ్త్యా దాస్‌రాంనాయక్ పిలుపునిచ్చారు. మండల స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బాలానగర్‌లో జయంతి నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వీరస్వామి, నేతలు చెన్నయ్య, రామచంద్రయ్య తదితరులు ప్రసంగించారు. బాలానగర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించినట్లు స్వేరోస్ అధ్యక్షుడు మహేష్ తెలిపారు. ఉడిత్యాల పాఠశాలలోని సావిత్రీబాయి విగ్రహానికి సర్పంచి నిర్మల, శంకర్‌నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్సీలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించగా ఎంఈవో శ్రీనాథశర్మ పాల్గొన్నారు. మరికల్(నవాబ్‌పేట) : మరికల్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. నవాబ్‌పేట, రుద్రారం, గురుకుంట గ్రామాల్లో నివాళి అర్పించారు.



జడ్చర్ల: చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

రాజాపూర్ : రాజాపూర్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద సావిత్రీబాయికి నివాళులర్పించారు. కుచ్చర్‌కల్ కస్తూర్బా విద్యాలయంలో మంత్రి లక్ష్మారెడ్డి నివాళులర్పించారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



మిడ్జిల్ : నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, యువకులు



రాజాపూర్ : సావిత్రీబాయి జయంతి వేడుకల్లో నాయకులు

ప్రణాళికతో చదివితేనే సత్ఫలితాలు

బాలానగర్ : చక్కటి ప్రణాళికతో అధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాలను ఆకళింపు చేసుకుని చదివితే పరీక్షల్లో సత్ఫలితాలు వస్తాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ అన్నారు. బుధవారం బాలానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన పరిశీలించారు. తరగతి గదులు, కొత్తగా నిర్మించిన అదనపు గదులు, కళాశాల పరిసరాలను పరిశీలించిన అనంతరం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల హాజరు పట్టికలను, ఇతర దస్త్రాలను పరిశీలించారు. అనంతరం కళాశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి, గ్రంథాలయ అధికారి జయప్రకాశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా తిరుమలనాథుడి శకటోత్సవం

బాలానగర్ : పెద్దరేవల్లి శివారులోని తిరుమలనాథుని ఆలయం వద్ద బుధవారం సాయంత్రం శకటోత్సవం నిర్వహించారు. గుట్టకింద అమ్మవారి ఆలయం వద్ద వివిధ గ్రామాల నుంచి తీసుకువచ్చిన ఎద్దుల బండ్లతో గిరి ప్రదక్షిణం చేయించారు. ఉదయం దేవాలయంప్రాంగణంలో సామూహిక వ్రతాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ సాధు వెంకట్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం నిర్వహించిన శకటోత్సవంలో జడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, సర్పంచి మాధవి, గౌతాపూర్ సర్పంచి చంద్రయ్య, రఘుమారెడ్డి, శశికాంత్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

కాకర్లపహాడ్‌లో రక్త నమూనాల సేకరణ

కాకర్లపహాడ్(నవాబ్‌పేట), న్యూస్‌టుడే : డెంగీతో బాలుడు మృతి చెందటంతో మండల వైద్యసిబ్బంది స్పందించారు. బుధవారం కాకర్లపహాడ్ గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రజల రక్తనమూనాలను సేకరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనారోగ్యానికి గురైతే వెంటనే సమాచారం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కమలమ్మ, బాలయ్య, సుదర్శన్, వైద్యాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి, పర్యవేక్షకులు సుధాకర్, శ్రీను, ఏఎన్ఎం నిర్మల ,గ్రామస్థులు పాల్గొన్నారు.

వర్గీకరణపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపాలి

ఎంఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యుడు జంగయ్య

జడ్చర్ల పట్టణం : ఎస్సీ వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యుడు జంగయ్య డిమాండ్ చేశారు. గాంధేయమార్గంలో మౌనదీక్షకు అనుమతి అడిగితే మందకృష్ణ మాదిగను అరెస్టు చేయటం అన్యాయమన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం జడ్చర్లలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మందకృష్ణ మాదిగ చేపట్టిన మౌనదీక్షకు మద్దతుగా నిరసన చేపడుతున్నామన్నారు. 5న భాజపా కార్యాలయాల ముట్టడి చేపట్టాలన్నారు. కేసీఆర్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. వర్గీకరణ సాధించే వరకు ఉద్యమం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వినోద్, నాయకులు భీంరాజు, యాదయ్య, ప్రశాంత్, వెంకటేశ్, శ్రీశైలం, రామస్వామి, సాయిరాం, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జడ్చర్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నేతలు

విద్యాభివృద్ధికి కృషిచేయాలి

నవాబ్‌పేట, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ శ్రీనయ్య సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ కాలమానిని ఆవిష్కరించి మాట్లాడారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలన్నారు. ఎంపీడీవో సాయిలక్ష్మి, పీఆర్టీయూ మండల బాధ్యులు రియాజుద్దీన్, సదాశివుడు, విజయ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నవాబ్‌పేట : కాలమానిని ఆవిష్కరిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

తపస్ కాలమానిని ఆవిష్కరణ

జడ్చర్ల పట్టణం : తపస్ నూతన సంవత్సరం కాలమానిని బుధవారం జడ్చర్లలో మంత్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. నాయీబ్రహ్మణ సేవా సంఘం కాలమానిని ఆవిష్కరణ చేశారు. తపస్ జిల్లా కార్యదర్శి సునిల్‌కుమార్, సంఘ బాధ్యులు బాబునాయుడు, భాస్కర్‌గౌడ్, మన్నెంకొండ, విద్యుల్లత, మధు, కృష్ణకుమార్, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.

బాలానగర్ : బాలానగర్ ఎమ్మార్సీ భవనంలో బుధవారం టీఎస్‌యూటీఎఫ్ కాలమానిని ఎంఈవో శ్రీనాథశర్మ ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలల సంరక్షణ బాధ్యతను ఉపాధ్యాయులు గుర్తించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, చంద్రకాంత్, కోటేశ్వరాచారి, సుజాత, నరహరిగౌడ్, సురేందర్, నసీర్, సాయిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

మెట్టుగడ్డ : సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని టీమాస్ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కవి సమ్మేళనం నిర్వహించారు. డా.భీంపల్లి శ్రీకాంత్, చరణ్, వల్లభాపురం జనార్ధన, పుష్పలత, బాదేపల్లి వెంకటయ్య, ఖాజామైనుద్దీన్, నందిగామ కిశోర్, బోలయాదయ్య పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశ పెట్టాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మహబూబ్‌నగర్ అర్బన్ తహశీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లలో కూడిన వినతిని మహబూబ్‌నగర్ అర్బన్ తహశీల్దారు ఎంవీ.ప్రభాకర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిర్మలయ్య, మండల అధ్యక్షుడు డంగు ఆంజనేయులు, బండారు రాములు, వెంకటేష్, శివరాములు, లక్ష్మయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు



ఎస్పీ కార్యాలయంలో టీవీ తెరలపై సీసీ కెమెరాల దృశ్యాలు

అడుగడుగునా నిఘా

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ (నేరవిభాగం)

జిల్లా కేంద్రం మొత్తం సీసీ కెమెరాల నిఘాలోకి వెళ్లబోతోంది. ఈ మేరకు పోలీసు శాఖ తరపున సీసీ కెమెరాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఇది వరకు కేవలం ప్రధాన రహదారి వెంట మాత్రమే సీసీ కెమెరాలు ఉండేవి. అయితే తాజాగా జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. కొన్నింటిలో ఇప్పటికే పూర్తి కాగా మరికొన్నింటిలో ప్రక్రియ సాగుతోంది. సుమారు వందకుపైగా సీసీ కెమెరాలు ప్రస్తుతం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు అన్ని ప్రధాన కూడళ్లలో కూడా వీటిని ఏర్పాటు చేశారు. ఫలితంగా ఏవైనా ఘటనలు జరిగిన వెంటనే తెలుసుకునే విధంగా ఏర్పాట్లు ఉన్నాయి. వీటిని జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయానికి అనుసంధానం చేస్తున్నారు. ఈ మేరకు ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలను వారు పరిశీలించి ఏవైనా ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించనున్నారు. త్వరలో జిల్లాకు వచ్చే రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి వీటిని ప్రారంభించే అవకాశం ఉంది.

మైనారిటీ కమిషన్ ఛైర్మన్‌కు అభినందనలు

మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే : ఆల్‌మేవా రాష్ట్ర ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న మహ్మద్ ఖమ్రుద్దీన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించడం సంతోషదాయకమని ఆల్‌మేవా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫారుఖ్‌హుస్సేన్ అన్నారు. బుధవారం ఈ మేరకు హైదరాబాద్‌లో ఖమ్రుద్దీన్‌ను కలిసి అభినందించారు. మైనారిటీల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. సంఘం రాష్ట్ర సలహాదారు సాదఖుల్లా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇష్రత్‌అలి, మహ్మద్ అయూబ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

రెండు పడకగదుల ఇళ్ల వద్ద నీటి కొరత తీర్చాలి : కలెక్టర్

స్పందనకు వందనం

కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఆదర్శనగర్‌లోని రెండు పడక గదుల ఇళ్ల వద్ద నెలకొన్న సమస్యలపై ఈ నెల 1న 'గృహ ప్రవేశాలతోనే సరి.. వసతులపై లేదు గురి' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ స్పందించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెండు పడకగదుల ఇళ్ల వద్ద నీటి కొరతను తీర్చేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ జిల్లా పథక సంచాలకుడు ఎంవీ.రమణారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ రఘు, పాల్గొన్నారు.

పదేళ్లయినా హామీని పట్టించుకోని అధికారులు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : అడ్డాకుల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పదేళ్ల క్రితం ఒకే కుటుంబానికి చెందిన అయిదుగురు మృత్యువాత పడిన సమయంలో అధికారులు ఇచ్చిన హామీ నెరవేర్చడం లేదని మహబూబ్‌నగర్ జిల్లా డోకూరు గ్రామానికి చెందిన చిల్క (గజ్జెల) యాదయ్య వాపోయారు. ఆయన కథనం ప్రకారం.. డోకూరుకు చెందిన యాదయ్య కుటుంబం 30 ఏళ్ల క్రితం హైదరాబాదుకు వలస వెళ్లింది. 2007 ఏప్రిల్ 27న స్వగ్రామంలో పెళ్లికి హాజరైన వారు తిరిగి వెళ్తుండగా అడ్డాకుల మండలం బొమ్మిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో లారీ ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న ఆయన కుటుంబసభ్యులు అయిదుగురు మృతి చెందారు. మరో నలుగురు తీవ్రగాయాల పాలయ్యారు. ఆ సమయంలో జిల్లా అధికారులు ఆ కుటుంబానికి మూడెకరాల భూమి, ఇద్దరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికీ అమలు చేయలేదు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులను కలిసినా లాభం లేకపోయింది. ఈ విషయమై కలెక్టరేట్ ఏవో ప్రేమ్‌రాజ్ మాట్లాడుతూ యాదయ్యకు సంబంధించిన దస్త్రాలు పరిశీలిస్తున్నామని, ప్రత్యేక దృష్టి సారించి న్యాయం జరిగేలా చూస్తామన్నారు.



పత్రికలో వచ్చిన కథనాన్ని చూపెడుతూ కన్నీరు పెట్టుకుంటున్న యాదయ్య

చిన్నదర్పల్లి మురికివాడల్లో ఎమ్మెల్యే పర్యటన

చిన్నదర్పల్లి (పాలమూరు పురపాలకం) : పురపాలిక పరిధిలోని 33వ వార్డు చిన్నదర్పల్లిలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ బుధవారం పర్యటించారు. గ్రామంలోని ఎస్సీవాడతో పాటు ఇతర మురికివాడలను పురపాలక ఇంజినీరు సత్యనారాయణ, ఏఈ వెంకన్న, వార్డు కౌన్సిలరు కిష్ట్యానాయక్, సింగిల్‌విండో ఛైర్మన్ యాదయ్య తదితరులతో కలిసి కాలినడకన పరిశీలించారు. చాలా వీధుల్లో మురుగు కాల్వలు సరిగా లేకపోవడంతో నిలిచిన మురుగును చూసి వెంటనే మురుగుకాల్వలు నిర్మించాలని రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం చిన్నదర్పల్లి సమీపంలోని గుర్తి గట్టుపై వెలసిన శ్రీరామగుడిని ఎమ్మెల్యే సందర్శించారు. అక్కడ యజ్ఞంలో పాల్గొని పూజలు జరిపించారు. నాయకులు గడ్డం బుచ్చన్న, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శి చంద్రశేఖర్, మల్లిఖార్జున్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

5న జిల్లా గొర్రెల పెంపకందారుల సమావేశం

కలెక్టరేట్ : జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 5న శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గ్రామీణ పోలీసుస్టేషన్ సమీపంలోని జిల్లా యూనియన్ కార్యాలయంలో నిర్వహిస్తున్న కార్యనిర్వాహణ అధికారి డా.అబ్దుల్‌రషీద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల అధ్యక్షులందరూ ఈ సమావేశానికి విధిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

శిక్షకులను క్రమబద్ధీకరించాలని వినతి



రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి పద్మారావుకు విన్నవిస్తున్న సత్యవాణి తదితరులు

మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే : రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఒప్పంద పద్ధతిన పని చేస్తున్న 36 మంది శిక్షకులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ ఒప్పంద శిక్షకుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు టీవీఎల్ సత్యవాణి నేతృత్వంలో బుధవారం హైదరాబాద్‌లో పలువురిని కలసి విన్నవించారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 చోట్ల శిక్షకులు, డీవైఎస్‌వో పోస్టులు ఖాళీలులున్నాయని ఒప్పంద పద్ధతిన పనిచేస్తున్న తమను క్రమబద్ధీకరించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి టి.పద్మారావుగౌడ్, శాట్స్ వీసీఎండీ దినకర్‌బాబు, శాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, యువజన, పర్యటక కార్యదర్శి బుర్రా వెంకటేశం, శాట్స్ డిప్యూటీ డైరెక్టర్ శోభలను కలసి తమ సమస్యలు వివరించారు.

దళితులపై దాడులకు నిరసన

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : మహారాష్ట్రలో దళితులపై దాడులను నిరసిస్తూ బుధవారం పాలమూరులో ధర్నా చేపట్టారు. తెలంగాణ చౌరస్తాలో దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు నిరసన తెలిపారు. రాయికంటి రాందాస్, మంత్రి నర్సింహయ్య, సింగిరెడ్డి పరమేశ్వర్, ఎం.కుర్మయ్య, బ్యాగరి వెంకటస్వామి, ఎన్.కురుమూర్తి, ఆదివిష్ణు, బాలరాజు, బోయపల్లి నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ చౌరస్తాలో ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులు

కార్మికుల సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి

పాలమూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో అమలవుతున్న పథకాలలో పని చేస్తున్న కార్మికుల జిల్లా సదస్సును నిర్వహించారు. ఇప్టూ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, ఆయా రంగాల జిల్లా నాయకులు వెంకటేష్, అంబదాస్, రాములు, రమేష్, భాగ్యమ్మ, వెంకటమ్మ, కవిత, యాదమ్మ పాల్గొన్నారు.

కర్వెన భూ నిర్వాసితులను ఆదుకోవాలి

కలెక్టరేట్ : కర్వెన ప్రాజెక్టులో భూ నిర్వాసితులైన బట్టుపల్లితండా గిరిజన లంబాడా కుటుంబాలకు ప్రభుత్వపరంగా అందవలసిన ఆర్థిక, ఇతర అన్ని రకాలైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ జిల్లా రెవెన్యూ అధికారి కె.వెంకటేశ్వర్లుకు జిల్లా గిరిజన సేవా సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. జర్పు లక్ష్మణ్‌నాయక్, చక్రధర్‌నాయక్, రవిరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక కష్టాలు తీర్చండి

కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో ఇసుక కష్టాలు తీర్చాలంటూ తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌ను కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో వారు కలెక్టర్, ఎమ్మెల్యేను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. గోనెల రాములు, గోద రాములు, గంజి వెంకన్న, పడమటి రాజు, వర్ద లక్ష్మయ్య, గాలెన్న పాల్గొన్నారు.

5న మక్తల్‌లో మనజిల్లా మన పడిపూజ

మహబూబ్‌నగర్ సాంస్కృతికం : ఈ నెల 5న మక్తల్‌లో మన జిల్లా మన పడి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార పట్టణ ప్రచార కార్యదర్శి సీమ నరేందర్ వెల్లడించారు. కార్యక్రమ నిర్వహణపై బుధవారం సాయంత్రం సంఘ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు సతీశ్, రమేశ్, నరేశ్‌యాదవ్, భూషణ్, గోయల్‌శ్రీను పాల్గొన్నారు.

వనజారెడ్డికి అథ్లెటిక్స్‌లో బంగారు పతకాలు

పాలమూరు, న్యూస్‌టుడే : జిల్లాకు చెందిన వనజారెడ్డి వెటరన్ అథ్లెటిక్స్‌లో రెండు బంగారు పతకాలను, ఒక రజత పతాకాన్ని గెలుచుకున్నారు. మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో గత నెల 29, 30వ తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ఆమె 10 కి.మీ.ల పరుగు పందెంలో, లాంగ్‌జంప్‌లో మొదటి స్థానంలో నిలిచారు. ట్రిపుల్ జంప్‌లో రెండోస్థానంలో నిలిచారు. ఈ మేరకు ఆమెను బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన బీసీ వసతి గృహ క్రీడా పోటీల సందర్భంగా డీఆర్‌వో వెంకటేశ్వర్లు అభినందించారు. ఆమె ప్రస్తుతం జడ్చర్ల డీటీసీలో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. మాస్టర్ అథ్లెటిక్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి టీ.పరశురాం అభినందనలు తెలిపారు.



వనజారెడ్డిని అభినందిస్తున్న డీఆర్వో వెంకటేశ్వర్లు

స్వార్థ ప్రయోజనాలకే కలెక్టరేట్ తరలింపు

అఖిలపక్ష నేతలు

కలెక్టరేట్ : ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా కేవలం కొందరి స్వార్థ ప్రయోజనాలకే కలెక్టరేట్ తరలింపు చర్యలు చేపట్టారని అఖిలపక్ష నాయకులు ఆరోపించారు. జిల్లా కలెక్టరేట్ సముదాయంలోనే 2008 నవంబరు 9న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సమీకృత భవన నిర్మాణానికి వేసిన శిలాఫలకం వద్ద వారు మాట్లాడారు. ఆనాడు లేని వాస్తు ఇప్పుడు అడ్డొచ్చిందా అని ప్రశ్నించారు. కొత్త కలెక్టరేట్ నిర్మాణ స్థలంపై కోర్టులో స్టే ఉన్నా పనులు చేపట్టడం దారుణమన్నారు. నిజ నిర్ధారణ కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర నివేదికలతో రాష్ట్ర హైకోర్టును సంప్రదిస్తామని తెలిపారు. తెదేపా మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎన్‌పీ.వెంకటేష్, తెదేపా పట్టణ అధ్యక్షుడు షౌకత్‌అలీ, పురపాలికలో కాంగ్రెస్ పక్ష నాయకుడు కట్టా రవికిషన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అనంతరెడ్డి, గణేష్‌రావు, రఘురాంరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

కాలమానిని, దైనందినిల ఆవిష్కరణ

కలెక్టరేట్ : నూతన సంవత్సరం సందర్భంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు రూపొందించిన 2018-కాలమాని, దైనందిని, గోడ, టేబుల్ క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆవిష్కరించారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో ఆయన సబ్ కలెక్టర్, ఇన్‌ఛార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ కృష్ణఆదిత్యతో కలిసి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, జిల్లా వ్యవసాయ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థతో పాటు పలు ఉద్యోగ సంఘాల కాలమానిని, దైనందినిలను కలెక్టర్ ఆవిష్కరించారు. టీజీవో రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం.రామకృష్ణాగౌడ్, జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బక్కశ్రీనివాస్, కోశాధికారి టైటస్‌పాల్, జిల్లా నాయకులు మురళీకృష్ణ, ఫర్కుందాతస్నీమ్, రాంపాల్, యశ్వంత్, హైమావతి, నాగమల్లిక, రేణుక, ప్రవీణ్, రాష్ట్ర, జిల్లా నాయకులు, పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ టౌన్

అవినీతి నిరోధక శాఖ : 9440446204; జడ్పీ కార్యాలయం: 242858; వాటర్ సప్లై: 9849906807; ప్రభుత్వాసుపత్రి నెం: 241111; రైల్వే ఎంక్వయిరీ నెం: 223777;
విద్యుత్ ఎంక్వయిరీ నెం: 241666, 243555, 243666; అంబులెన్స్ నెం: 108, 242354; మ.నగర్ ఎమ్మార్వో ఆఫీస్ నెం: 9849904197; ఆర్టీసీ ఎంక్వయిరీ నెం: 243888; మున్సిపల్ కార్యాలయం: 242346;
పోలీస్ స్టేషన్ 1 టౌన్: 276333; 2 టౌన్: 223333; రూరల్: 271033; పోలీస్ కంట్రోల్ రూం: 100, మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091కలెక్టర్ కార్యాలయం: 245377; అగ్రికల్చరల్ ఆఫీస్ నెం: 242203; ఫైర్ స్టేషన్ : 101;

మహబూబ్‌నగర్



బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, తదితరులు



పీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నివాళి



ధర్మాపూర్ పాఠశాలలో..



ఎంబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

సావిత్రీబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

భారతదేశంలో తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఆకాంక్షించారు. బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని భగత్ సింగ్ చౌరస్తాలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పురపాలక ఛైర్‌పర్సన్ రాధ తదితరులు పాల్గొన్నారు. సావిత్రీబాయి పూలే జయంతిని జిల్లా కేంద్రంలో, మహబూబ్‌నగర్, గండీడ్, హన్వాడ మండలాల్లో నిర్వహించారు. విద్యా సంస్థలు, వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు. సావిత్రీబాయి పూలే మహిళల చదువుకోసం చేసిన కృషిని అందరూ కొనియాడారు.

– న్యూస్‌టుడే బృందం



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న టీ-మాస్ సభ్యులు



ఎదిర పాఠశాలలో..



గండీడ్ : కొంరెడ్డిపల్లిలో నివాళి అర్పిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

విద్యార్థుల సంఖ్యను పెంచాలి : డీఈవో

వీరన్నపేట : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో సోమిరెడ్డి కోరారు. బుధవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం కాలమానిని ఆవిష్కరించారు. ఏఎంవో హేమచంద్రుడు, సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంతిరామ్ నాయక్, ఖలీల్‌అహ్మద్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణయ్య, అబ్దుల్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

వెన్నాచేడ్ (గండీడ్) : గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పంచాయతీ కార్యదర్శి సంతోషి, సర్పంచి గోపాల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెన్నాచేడ్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ పన్నులను సకాలంలో చెల్లిస్తే గ్రామాభివృద్ధికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామాల్లో పన్నులను సకాలంలో చెల్లించాలని కోరారు. సర్పంచి మంజుల, లక్ష్మణ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

నగదు బదిలీతో పేదలకు నష్టం

పాలమూరు : రాష్ట్రంలో నగదు బదిలీ విధానాన్ని ఉపసంహరించి, రేషన్ దుకాణాల ద్వారానే సరకులను పంపిణీ చేయాలని, లేకపోతే పేద ప్రజలకు తీరని నష్టం వాటిల్లుతుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోహన్, హన్మంతు, పాండు, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కాశికాపుడే వర్గీయుల అభ్యున్నతికి కృషి

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : కాశికాపుడే వర్గీయుల అభ్యున్నతికి తనవంతు కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. పట్టణంలో కాశికాపుడే సామూహిక భవన నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు మంజూరు కావటం పట్ల కాశికాపుడే సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముత్యాల ప్రకాశ్ నేతృత్వంలో ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. సంఘం నాయకులు బి.కైలాస్, వేణుగోపాల్, భాస్కర్, ప్రకాశ్, నందు, శ్రీహరి తదితరులున్నారు.

తెలుగు సాహిత్యాన్ని రక్షించాలి/ సుజన రంజని పత్రిక ప్రధాన సంపాదకుడు మృత్యుంజయుడు

మహబూబ్‌నగర్ సాంస్కృతికం, న్యూస్‌టుడే : తెలుగుభాష సాహిత్యాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సుజన రంజని పత్రిక ప్రధాన సంపాదకులు తాటిపాముల మృత్యుంజయుడు ఆకాంక్షించారు. బుధవారం సాయంత్రం పిల్లలమర్రిదారిలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రత్యేక తెలుగు సాహిత్య సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని నిరంతరం అధ్యయనం చేయాలని కోరారు. ప్రముఖ కవి డా.పొద్దుటూరి ఎల్లారెడ్డి, డా.భీంపల్లి శ్రీకాంత్, చిన్నంపల్లి బాల్‌రెడ్డి, డా.సురేఖారెడ్డి, డా.నలవోలు నర్సింహ్మారెడ్డి, కళాశాల ప్రధానాచార్యులు జె.సత్యనారాయణరెడ్డి, రావూరి వనజ, హేమలత, లక్ష్మీదేవి అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



వాసవి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతి వెలిగిస్తున్న మృత్యుంజయుడు

మాతృభాషలో మాట్లాడండి

వీరన్నపేట (మహబూబ్‌నగర్) : ప్రతి ఒక్కరూ మాతృభాష తెలుగులో మాట్లాడేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అమెరికాలో సృజన రంజని తెలుగు పత్రిక ప్రధాన సంపాదకులు మృత్యుంజయుడు కోరారు. బుధవారం వాసవి డిగ్రీ కళాశాలలో సాహిత్య సదస్సు నిర్వహించారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రస్తుత తరంపై ఉందని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసయ్య, విశిష్ట అతిథి డా.పొద్దుటూరి ఎల్లారెడ్డి, జాతీయ సాహిత్య పరిషత్తు అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ రజనికాంత్, ప్రిన్సిపల్ కొండస్వామి, అధ్యాపకులు సక్కుబాయి, శ్యామల, హిమబిందు, శమంత తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

మెట్టుగడ్డ, న్యూస్‌టుడే : తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు అరుణ్‌సాగర్ స్మారక 2017 ఉత్తమ జర్నలిస్టు అవార్డును మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన నరేందర్‌చారి అందుకున్నారు. ఆయనను బుధవారం పట్టణ ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. సంఘం అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎంబీసీ సంఘం ఆధ్వర్యంలో నరేందర్‌చారిని సంఘం కార్యాలయంలో సన్మానించారు. ఎంబీసీ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తల్లోజు శేఖరాచారి, కిన్నెర శేఖర్, పురుషోత్తం, విజయభాస్కర్ ఆకాంక్షించారు.

దేవ్‌సింగ్‌నాయక్‌కు ఘనంగా వీడ్కోలు

పాలమూరు పురపాలకం : కమిషనర్ దేవ్‌సింగ్‌నాయక్‌ను పురపాలికలోని ఆయా విభాగాల ఉద్యోగులు, సిబ్బంది బుధవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కౌన్సిల్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఇంఛార్జి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాంచందర్ హాజరు కాగా ఛైర్‌పర్సన్ రాధ, వైస్‌ఛైర్మన్ రాములుతోపాటు ఏ ఒక్క కౌన్సిలర్ హాజరు కాలేదు. సహాయ కమిషనర్ వెంకన్న, మేనేజర్ రమేశ్, ఏఓ శిరీష, ఎంఈ సత్యనారాయణ, టీపీఓ ప్రభాకర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మొయియొద్దీన్ ఆధ్వర్యంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కొందరు ఉద్యోగులు బహుమతులు సైతం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవ్‌సింగ్‌నాయక్ నాలుగు దశాబ్దాలుగా వేలం వేయని దుకాణాలను వేలం వేయించి పురపాలక ఆదాయం పెంచారన్నారు. దేవ్‌సింగ్‌నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో ఉద్యోగుల సహకారం మరువలేనిదని, కొత్త కమిషనర్‌కు సైతం అభివృద్ధి పనుల్లో ఉద్యోగులు సహకరించాలని కోరారు.

నారాయణపేట

సీసీ రహదారి పనుల ప్రారంభం

నారాయణపేట, న్యూస్‌టుడే : పేటలోని 16వ వార్డులో రూ. 2 లక్షల ప్రణాళికేతర నిధులతో చేపట్టే సీసీ రహదారి పనులను బుధవారం పుర కమిషనర్ సురేష్ ప్రారంభించారు. సీసీ రహదారి నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని ఈ సందర్భంగా గుత్తేదారును కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో పుర ఇంజినీర్ మహేష్, కౌన్సిలర్ అమీరోద్దీన్ పాల్గొన్నారు.

టీమాస్ సమావేశాన్ని జయప్రదం చేయండి

నారాయణపేట గ్రామీణం, న్యూస్‌టుడే : డివిజన్ కేంద్రమైన నారాయణపేటలో 5న స్థానిక పోలేపల్లి ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల సామాజిక వేదిక మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బల్‌రాం కోరారు.







పేట : కేజీబీవీలో ఉపన్యాసం ఇస్తున్న విద్యార్థిని.. ధన్వాడ : కస్తూర్బా విద్యాలయంలో చిత్రపటం వద్ద నివాళి... దామరగిద్ద : మాట్లాడుతున్న రఘుపాల్

సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శం

మనికొండ(కోయిలకొండ), న్యూస్‌టుడే : మహిళల అభ్యున్నతికి ఉద్యమించిన సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అడుగుజాడల్లో మహిళలు నడవాలని ప్రధానోపాధ్యాయుడు రహెమాన్ అన్నారు. మండలంలోని మనికొండ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో కుల వ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, కళావతి, పుష్పలత, చూడమణి, శారద, రాదమ్మ, నిరంజన్, విద్యార్థులు పాల్గొన్నారు.

దామరగిద్ద : దామరగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు సాయన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జీహెచ్ఎం మల్లికార్జున్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘుపాల్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో టీమాస్ రాష్ట్ర కార్యదర్శి సాగర్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● దామరగిద్ద ప్రభుత్వ కళాశాలలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సాయికుమార్, నరేస్ వసంత తదితరులు పాల్గొన్నారు. మొగులమడ్క, గడిమున్‌కన్‌పల్లిలో సావిత్రీబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు.

నారాయణపేట పట్టణం : సావిత్రీబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపల్ దేవసేన అన్నారు. బుధవారం గురుకుల ఆవరణలో జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో కృష్ణవేణి, పుష్ప, విద్యార్థినులు పాల్గొన్నారు.

చిన్నజట్రం(నారాయణపేట గ్రామీణం) : మండలంలోని చిన్నజట్రంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి బింధురాణి, సీఆర్పీ రవికుమార్, ఉపాధ్యాయులు రఘు, నర్సింహా, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ధన్వాడ : సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జోగిని వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘటన జిల్లా కన్వీనర్ హాజమ్మ ప్రత్యేక అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రత్యేకాధికారిణి గంగమ్మ, కార్యక్రమ నిర్వాహకులు చంద్రయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

● సావిత్రీబాయి పూలే జయంతిని గోటూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. విద్యా కమిటీ మాజీ ఛైర్మన్ నారాయణరెడ్డి, రాంకిషన్‌గౌడ్, మాల మహానాడు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు శ్రీనివాసులు, టీఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు బాల్‌రాజ్, రాజేష్‌కుమార్, సాయిలు, రామాంజనేయులు, కతలయ్య పాల్గొన్నారు.

తీరిన నీటి సమస్య

అభంగాపూర్(నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే : మండలంలోని అభంగాపూర్‌లో బుధవారం తాగునీటి బోరు మరమ్మతు పనులు చేపట్టారు. నీటిఎద్దడి నివారణకు గాను గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో బోరువేసి పైపులైన్ ద్వారా గ్రామంలో నీటి సరఫరా చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల కిందట మరమ్మతుకు గురవడంతో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో సర్పంచి గోవిందమ్మ బోరు మరమ్మతుకు బుధవారం చర్యలు చేపట్టారు.

చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి

నారాయణపేట, న్యూస్‌టుడే : రాష్ట్ర పురపాలికశాఖ మంత్రి కేటీఆర్‌ను స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ నారాయణపేట పట్టణ ప్రధాన రహదారి విస్తరణకు మంజూరైన నిధులు, బాధితులకు నష్టపరిహారం చెల్లింపు విషయమై ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. పేట పురపాలికకు మంజూరు చేసిన నిధులు, పనుల పురోగతి గురించి మంత్రి ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే రాష్ట్ర రోడ్డు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిశారు. నియోజకవర్గంలో ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో రోడ్ల నిర్మాణాలకు మంజూరైన నిధులు, పనుల ప్రగతిపై మంత్రితో ఎమ్మెల్యే చర్చించారు. వీరితో పాటు ఎమ్మెల్యే మంత్రి హరీశ్‌రావును కలిసి యార్డులోని గోదాం, రైతుబజార్ ప్రారంభానికి రావాలని ఆహ్వానించారు. పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి నారాయణపేటలో చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల ప్రభుత్వ పరం చేసే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి రంజీవ్‌ఆచార్యను కలిసి కళాశాల ప్రభుత్వ పరం గురించి చర్చించారు. ఎమ్మెల్యే వెంట తెరాస నేత గందెచంద్రకాంత్ ఉన్నారు.

ముగిసిన స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశీలన

నారాయణపేట, న్యూస్‌టుడే : పేట పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో భాగంగా దిల్లీ నుంచి వచ్చిన స్వచ్ఛభారత్ మిషన్ నాణ్యత విభాగం అధికారి ప్రశాంత్ బృందం రెండోరోజు బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఓడీఎఫ్‌ను పరిశీలించారు. రెండు రోజులుగా పట్టణంలో పరిశీలన జరిపిన అధికారి ప్రశాంత్ స్వచ్ఛసర్వేక్షణ్‌లో స్థానిక పురపాలిక వివిధ అంశాల వారిగా పొందిన మార్కుల వివరాలను కేంద్ర బృందానికి అందజేయనున్నారు. కార్యక్రమంలో పుర కమిషనర్ సురేష్, ఇంజినీర్ మహేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

మరికల్ : ప్రభుత్వ బడులు బలోపేతం కావాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కీలకమని ఎంఈవో మధుసూదన్‌రెడ్డి అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు బుధవారం శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించేందుకు వంట ఏజెన్సీ నిర్వాహకులు కృషి చేయాలన్నారు. మెనూ ప్రకారం వంటలు వండాలని, కుళ్లిపోయిన గుడ్లు పెట్టకుండా ఎప్పటికప్పుడు తెచ్చి ఇవ్వాలన్నారు. సమావేశంలో జీహెచ్ఎంలు అబ్దుల్ రబ్, కృష్ణయ్య, హెచ్ఎం అపర్ణ, ఉపాధ్యాయులు బాలలింగయ్య, ఆర్పీ సదన్‌రావు పాల్గొన్నారు.

ప్రతి పల్లెకు సిమెంట్ రహదారులు

మరికల్, న్యూస్‌టుడే : తెరాస హయాంలోనే ప్రతి పల్లెకు సిమెంట్ రోడ్లు మంజూరు అయ్యాయని ధన్వాడ ఎంపీపీ శశికళ, సర్పంచి లక్ష్మి అన్నారు. స్థానిక కురవ వీధిలో 14వ ఆర్థిక సంఘం నిధులతో 110 మీటర్లకు గాను రూ. 4.50 లక్షలు వ్యయంతో చేస్తున్న పనులను బుధవారం ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. పలు వార్డుల్లో సిమెంట్ రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సౌభాగ్యలక్ష్మి, వీరణ్ణ, ఉపసర్పంచి రవికుమార్, తెరాస మండలాధ్యక్షుడు వెంకట్రామారెడ్డి, అరుణ, బుచ్చప్ప, రామస్వామి పాల్గొన్నారు.

బేకరీ గోదాం మూసివేత

నారాయణపేట, న్యూస్‌టుడే : పేటలోని పలు హోటళ్లు, బేకరీలను బుధవారం పుర కమిషనర్ సురేష్ ఆకస్మికంగా పరిశీలించారు. యాద్గీర్‌రోడ్ మార్గంలో ఓ బేకరి గోదాం అపరిశుభ్ర వాతావరణంలో కొనసాగిస్తుండటాన్ని చూసి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బేకరిల్లో చేసే కేకులు, మిఠాయిలను ఎంతో మంది కొనుగోలు చేసి తింటారని, తినే పదార్థాలను అపరిశుభ్రత వాతావరణంలో తయారు చేసే వాటికి ఫంగస్ సోకే ప్రమాదం ఉందని కమిషనర్ బేకరీ యజమానిని హెచ్చరించారు. కనీసం పక్షం రోజులకైనా బేకరి గోదాంను శుభ్రం చేయించాలని యజమానులకు కమిషనర్ సూచించారు. అపరిశుభ్రతతో నిర్వహిస్తున్న ఆ బేకరి గోదాంకు పురపాలిక కార్యాలయం నుంచి ఎలాంటి ట్రేడ్ లైసెన్సు కూడా లేకపోవడంతో కమిషనర్ సురేష్ బేకరి గోదాంను సిబ్బంది చేత మూయించారు. గోదాంను అలా మూశారో లేదో, వెంటనే పుర కమిషనర్‌కు ఫోన్‌లో అధికారపార్టీకి చెందిన ఓ నేత దబాయింపు వచ్చింది. దీంతో కమిషనర్ అన్ని తప్పుల్లో దొరికినా గోదాం నిర్వాహకులకు కనీసం జరిమానా కూడా విధించకుండా మూసిన గోదాంను అరగంట వ్యవధిలో తెరవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నేత్రపర్వంగా అయ్యప్పస్వామి మహాపూజ

నారాయణపేట, న్యూస్‌టుడే : పేట పురవీధులు బుధవారం అయ్యప్పస్వామి నామస్మరణతో మార్మోగాయి. బుధవారం తెల్లవారు జాము నుంచి సాయంత్రం వరకు పట్టణంలో అయ్యప్పస్వామి భక్తిగీతాలే వినిపించాయి. అయ్యప్పస్వామి 26వ మహాపూజ వేడుకను బుధవారం శబరి పీఠం సన్నిదానం ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించారు. ఉదయం స్థానిక బారంబావి శివాలయం నుంచి కలశం, పూర్ణం, పుష్కలం ఊరేగింపు ప్రారంభమైంది. ఈ సంవత్సరం కలశాన్ని సీనియర్ గురుస్వామి బాలాజీ, పూర్ణంను పోషల్ నర్సిములు, పుష్కలం సతీష్ చేపట్టారు. బారంబావి శివాలయం నుంచి కలశ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బసవేశ్వర ఆలయంలో సీనియర్ గురుస్వాములు అప్పి, గట్టువిజయ్, కాకర్ల భీమయ్య, కిషోర్‌గౌడ్ నేతృత్వంలో మధ్యాహ్నం ప్రారంభమైన మహాపూజలో గణపతి, కుమారస్వామితో కూడిన అయ్యప్పస్వామి చిత్రపటాలకు పసుపు, కుంకుమ, చందనంతో పాటు పంచామృతాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో భాజపానేత నాగురావునామాజీ, మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ సుధాకర్, తెరాస జిల్లా నాయకులు సరాఫ్‌నాగరాజ్, సీనియర్ గురుస్వాములు జంగిటి వెంకటేష్, బాబు, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, జంగిటి చంద్రశేఖర్, బట్టితిప్పణ్ణ, ఉమాపతి, పోషల్ సంతోష్, ఊట్కూర్, దామరగిద్ద మండలాలకు చెందిన స్వాములు పాల్గొన్నారు.



కలశంతో ఊరేగింపుగా వస్తున్న స్వాములు

చట్టాలపై అవగాహన అవసరం



హాజమ్మకు సన్మానం చేస్తున్న దృశ్యం

ధన్వాడ, న్యూస్‌టుడే : చట్టాలపై ప్రతి పౌరుడు అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ అదనపు న్యాయవాది సతీష్‌గౌడ్ కోరారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సంచార న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. తాలుకా న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో సతీష్‌గౌడ్ మాట్లాడుతూ.. ర్యాగింగ్ చేసిన, ప్రోత్సహించిన నేరమన్నారు. జిల్లా జోగిని వ్యవస్థ వ్యతిరేక పోరాట సంఘటన కన్వీనర్ హాజమ్మ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, చదువు, క్రీడలపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో రాణిస్తారన్నారు. లీగల్ సెల్ అధికారిణి వరలక్ష్మి, న్యాయవాదులు భీంరెడ్డి, నర్సింలు, కళాశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులకు విలువైన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ధన్వాడ గ్రామం తరపున న్యాయవాదులు, హాజమ్మను సత్కరించారు.

నారాయణపేట టౌన్

అవినీతి నిరోధక శాఖ : 9440446143; వాటర్ సప్లై: 282430 గ్యాస్ ఏజెన్సీ : 282462 ఎమ్మార్వో ఆఫీస్ : 282534 పోలీస్ స్టేషన్ రూరల్: 271633; టౌన్: 272333 మహిళలు వేధింపుల ఫిర్యాదు: 1091 అగ్రికల్చరల్ ఆఫీస్ : 282349

ఫైర్ స్టేషన్ : 101 విద్యుత్ ఎంక్వయిరీ : 282548 ప్రభుత్వాసుపత్రి : 282354 అంబులెన్స్ నెం: 108, 283664 ఆర్టీసీ ఎంక్వయిరీ: 08506-282331 పోలీస్ కంట్రోల్ రూం: 100 ఎంపీడీఓ ఆఫీస్ నెం: 282531

నారాయణపేట

ముగిసిన మైసమ్మ జాతర

దామరగిద్ద : మండల కేంద్రంలో మైసమ్మ జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఆలయ కమిటీ అధ్యక్షుడు బాబు, కార్యదర్శి వెంకటప్ప, ఉపాధ్యక్షుడు హన్మంతు ఆధ్వర్యంలో జాతర ఉత్సవాల ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం రెట్టపట్ల క్రీడను స్థానిక సర్పంచి రవీందర్‌నాథ్ ప్రారంభించారు. విజేతలైన యువకులకు బహుమతి ప్రదానం చేశారు. ఆలయ కమిటీ సలహాదారులు బి.నర్సప్ప, ఇంజినీరు గజలప్ప, పూజారి మాణిక్యప్ప ఆనంద్ పాల్గొన్నారు.

చిన్నారులు.. చిచ్చర పిడుగులు

- పోటీల్లో రాణిస్తున్న విద్యార్థినులు
- ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు


జేసీ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న విద్యార్థిని (పాత)

స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాలికలు వివిధ పోటీల్లో జిల్లా స్థాయిలో రాణిస్తూ ఉన్నతాధికారుల మెప్పు పొందుతున్నారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో మరికల్ విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. పోటీలు ఏవైనా పాల్గొని సత్తాచాటుతూ అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు.

– న్యూస్‌టుడే, మరికల్



● **భయం పోయింది.. :** పాఠశాలలో ఉపన్యాస పోటీలు నిర్వహించడంతో మాట్లాడటం వల్ల భయం పోయింది. ఎక్కడికి వెళ్లిన ధైర్యంగా మాట్లాడగలను. వినియోగదారుల దినోత్సవం రోజున ఉపన్యాస పోటీల్లో ఆంగ్లంలో మాట్లాడినందుకు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి వచ్చింది. . ఎక్కడ పోటీలు జరిగినా ఉపన్యాస పోటీల్లో పాల్గొంటాను.

- కె.సుస్మిత, 8వ తరగతి, మరికల్



● **ధైర్యం వచ్చింది :** ఎదుటి వారితో మాట్లాడాలంటే భయం ఉండేది. బడిలో నిర్వహిస్తున్న ఉపన్యాస పోటీల్లో ప్రతిసారి పాల్గొని మాట్లాడుతుంటా. ఇలా మాట్లాడటంతో ధైర్యం వచ్చింది. ఎవరితో మాట్లాడినా భయం లేకుండా మాట్లాడుతా. దీంతో పాటు వ్యాసరచన పోటీల్లో రాణించాలంటే పుస్తకాలు బాగా చదవాలి. ఉపాధ్యాయుడు బాలలింగయ్య పుస్తకాలు బాగా చదివిస్తారు. దీంతో పోటీల్లో పాల్గొనేందుకు ఆత్మవిశ్వాసం పెరిగింది. ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయిలో బహుమతులు అందుకున్నా .

- ఎం.రాజేశ్వరి, 9వ తరగతి, మరికల్



● **దిన పత్రికలు చదవడం :** నేను రోజు దినపత్రికలు చదువుతా. దీంతో జనరల్ నాలెడ్జి పెరుగుతుంది. అలాగే అనేక రకాల పుస్తకాలు చదివే అలవాటు ఉంది. ఈ క్రమంలో బడిలో నిర్వహించే వ్యాసరచన పోటీల్లో సులువుగా రాసి బహుమతులు సాధిస్తా.. ఏదేని విషయం తెలియకపోతే ఉపాధ్యాయులను అడిగి పూర్తి సమాచారం తెలుసుకునేదాన్ని. జాతీయ వినియోగదారుల దినోత్సవం రోజున జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి సాధించా.

- సుప్రజ, పదో తరగతి, మరికల్



● **అవగాహన పెంచుకున్నా :** పుస్తకాలు చదవడం ..చదివి దానిలోని అంశాలను గ్రహించి అవగాహన చేసుకుంటా. చిన్నచిన్న పోటీల్లో పాల్గొనడంతో నాకు సాధ్యమైంది. ఉపాధ్యాయుడు బాలలింగయ్య ప్రోత్సాహం చాలా అందించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో మానాన్న సమక్షంలో ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఇటీవల బహుమతి అందుకున్నా.

- పి.భవాని, పదో తరగతి, మరికల్

ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయండి

కోయిలకొండ, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని గురువారం నిర్వహించే కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి పాల్గొంటారని తెరాస మండల అధ్యక్షుడు రవి తెలిపారు. పర్యటనలో విశ్వబ్రాహ్మణుల క్యాలెండర్ ఆవిష్కరణ, బహిరంగ సభ కార్యక్రమాల్లో పాల్గొంటారని రవి సూచించారు. మండలంలోని తెరాస సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని అధ్యక్షుడు పేర్కొన్నారు.

సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించాలి

తిర్మలంపల్లి(కోయిలకొండ), న్యూస్‌టుడే : గ్రామంలోని ప్రతి ఇంట్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడం ద్వారానే అపరిశుభ్ర పరిసరాలు తొలగిపోయి సంపూర్ణ పారిశుద్ధ్యం సాధ్యమవుతుందని ఎంపీడీవో నవాజీరెడ్డి అన్నారు. మండలంలోని తిర్మలంపల్లిలో సర్పంచి వినోద అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామంలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించడం లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. వాటితోపాటు ఇంకుడు గుంతలు, డంపింగ్ యార్డుల్లో చెత్త వేయడం వంటి వాటని సక్రమంగా నిర్వహించి పరిశుభ్రత పాటించాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీవో నర్సయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మద్దతు ధరతో లబ్ధి పొందండి

దామరగిద్ద, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో బుధవారం 44 మంది రైతులతో 843 బస్తాలు కందులు కొనుగోలు చేసినట్లు హాకా మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి చెప్పారు. రైతులు తేమ శాతం 12 ఉండేలా నాణ్యమైన కందులు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర రూ.5450 పొందాలన్నారు. ప్రైవేటులో విక్రయించకుండా కేంద్రంలో విక్రయించాలన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

దామరగిద్ద, న్యూస్‌టుడే : ఎంతమంది పార్టీ వీడిన కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి డోకా లేదని దామరగిద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కొంత మంది తెరాసలో చేరినంత మాత్రన కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు.

నేడు కొండాపూర్‌కు గోరటి వెంకన్న రాక

ధన్వాడ, న్యూస్‌టుడే : మండలంలోని కొండాపూర్ గ్రామానికి ప్రముఖ వాగ్గేయకారుడు, కాళోజీ పురస్కార గ్రహీత గోరటి వెంకన్న వస్తున్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి సన్మాన సభలో పాల్గొనేందుకు వెంకన్న హాజరవుతున్నట్లు జీహెచ్‌ఎం లక్ష్మి తెలిపారు. డీఈవో సోమిరెడ్డి, విశ్రాంత డీఈవో విజయకుమార్, టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నర్సిరెడ్డి తదితరులు హాజరువున్నట్లు ఆమె వెల్లడించారు

ఉన్నత స్థాయికి ఎదగాలి

మరికల్, న్యూస్‌టుడే : ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు లక్ష్యం పెట్టుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ శశికళ కోరారు. కొత్తగా ఏర్పాటు చేసిన కస్తూర్బా విద్యాలయంలోని 80 మంది విద్యార్థినులకు బుధవారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. సమావేశంలో సర్పంచి లక్ష్మి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు వెంకట్రామారెడ్డి, ప్రత్యేకాధికారి మాదవి, ఎల్.బుచ్చప్ప, రామస్వామి, జగదీష్, తిరుపతయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

హామీల అమలులో తెరాస విఫలం

దామరగిద్ద, న్యూస్‌టుడే : తెరాస ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని టీమాస్ రాష్ట్ర నాయకులు సాగర్ అన్నారు. దామరగిద్దలో టీమాస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జనవరి 2 నుంచి 10 వరకు సర్వే నిర్వహించటం పూర్తి చేస్తామని, ఈనెల 22న కలెక్టరేట్ ముట్టడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో గోపాల్, గజలప్ప, రఘుపాల్, నరేందర్, వెంకటప్ప పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనుల శంకుస్థాపన

దామరగిద్ద, న్యూస్‌టుడే : ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి గురువారం దామరగిద్ద మండలంలోని ఉడ్మలగిద్దలో మిషన్ భగీరథ ట్యాంక్ భూమిపూజ శంకుస్థాపన ఉంటుందని తెరాస మండల అధ్యక్షుడు కాన్‌కుర్తి బీంరెడ్డి, ప్రధాన కార్యదర్శి శరణప్ప తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఉదయం 11గంటలకు ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో పాల్గొంటారన్నారు. ఈ సభలో మత్స్యసహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, దామరగిద్ద మాజీ సర్పంచి పి.ఈదప్ప తన అనుచరగణంతో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

త్రీఆర్స్‌పై పరిశీలన

ధన్వాడ, న్యూస్‌టుడే : మండలంలోని కొండాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో త్రీఆర్స్ పథకం అమలు జరుగుతున్న తీరును ఎంఈవో సంగీత పరిశీలించారు. ముందు దస్త్రాలను తనిఖీ చేసిన ఆమె తదుపరి తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల ప్రతిభా పాటవాలను వివిధ ప్రశ్నల ద్వారా రాబట్టారు. మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును పరిశీలించారు. క్రమం తప్పకుండా గుడ్లు ఇవ్వాలని ఆహారంలో కాయగూరలు, ఆకుకూరలకు స్థానం కల్పించాలని సూచించారు. ఆమె వెంట సీఆర్పీ వెంకట్రాములు తదితరులు ఉన్నారు

ఇంటింటికీ ఇంకుడుగుంత

ధన్వాడ : ధన్వాడలో బుధవారం నిర్వహించిన గ్రామ పంచాయతీ సభ తీరు. ఒక రోజు ముందే టామ్ టామ్ వేయించినా జనం కన్న ప్రభుత్వ సిబ్బందే ఎక్కువగా కనిపించారు. సర్పంచి ఇందిర, కార్యదర్శి భారతి, అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు కమల, కార్యకర్తలు, ఆసుపత్రి పర్యవేక్షకులు అశోక్‌రాజు, సిబ్బంది, వాటర్‌షెడ్, విద్యుత్ సిబ్బంది హాజరయ్యారు. వార్డు సభ్యుల విషయానికొస్తే ముగ్గురు వచ్చారు. గ్రామస్థులు నలుగురు హాజరయ్యారు. వీరితోనే సభ అయిందనిపించి ఇంటింటికి ఇంకుడు గుంత, మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కోరారు.

గడువులోపు పనులు పూర్తిచేయాలి


ఆస్పత్రి నమూనాను పరిశీలిస్తున్న ఈఈ

కోయిలకొండ, న్యూస్‌టుడే : ఆస్పత్రి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పూర్తి స్థాయిలో పాటించాలని నాణ్యత నియంత్రణ ఈఈ రాజేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రూ.5 కోట్లతో చేపట్టిన ఆస్పత్రి నిర్మాణ పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు రెండు అంతస్తుల భవనం పనులు జరుగుతున్నాయని తెలిపారు. మరోసారి పనులను పరిశీలిస్తానని నాణ్యత లేకుంటే చర్యలు తప్పవని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు పనులను పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డీఈ రాంచందర్, ఏఈ శేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు

మరికల్, న్యూస్‌టుడే : పసిడి తెలంగాణ మాసపత్రిక, నారాయణపేటలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం ప్రతిభా పరీక్షలు చేపట్టారు. దీనికి స్థానికంగా ఉన్న బాలుర, బాలికల, గురుకుల, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు 90 మంది పాల్గొని పరీక్షలు రాశారు. ఫలితాలు త్వరలో వెల్లడికానున్నాయి. అధ్యాపకులు మొగులప్ప, స్థానిక ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఉన్నారు.


మరికల్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి


బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి

కోయిలకొండ, న్యూస్‌టుడే : సమాజంలో బాలికలపై జరుగుతున్న దాడులను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొంటూ ముందుకు సాగాలని ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలోని బాలికలకు సమాజంలో జరుగుతున్న దాడులు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మహిళా సంరక్షణ కోసం అనేక చట్టాలు అమలులో ఉన్నా దాడులు జరుగుతున్నాయన్నారు. లైంగిక వేధింపులు, దాడులకు పాల్పడే వారిపై చర్యలు తీసుకొంటామన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు, వెంబడిస్తున్నట్లు అనుమానం కలిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. కొంత మంది ఆకతాయిలు ద్విచక్రవాహనాలపై రైడింగ్‌లు చేస్తూ బాలికలను టీజింగ్ చేస్తున్నారని వారిపై కేసులు నమోదు చేస్తామని చట్టాలను వివరించారు. సీఐగా పదోన్నతి పొందిన ఎస్ఐని అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసింహారెడ్డి, దామరగిద్ద ప్రిన్సిపల్ మహ్మద్ అలి, కళాశాల అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.